


# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక
PEN POWER TELUGU DAILY
ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 11 సంచిక : 333 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : విశాఖపట్నం గురువారం 7 ఆగస్టు 2025 వెల : 5/-రూ॥
VOLUME :11 ISSUE :333 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : VISAKHAPATNAM THU 7 AUGUST 2025 PRICE : 5/- RS
Simultaneously Published form Visakhapatnam, Kakinada, Circulated by Srikakulam,Vizianagaram, Eluru,Vijayawada,Guntur, Prakasam,Nelloru,Chittur,YSR Kadapa, Kurnool, Anantapur

## భారత్ పై మరో 25 శాతం సుంకం విధించిన ట్రంప్

- భారత దిగుమతులపై 25% అదనపు సుంకం విధిస్తూ ట్రంప్ ఉత్తర్వు
- రష్యా నుంచి చమురు కొనుగోలు చేయడమే కారణమని స్పష్టం చేసిన అమెరికా
- రష్యాపై ఆంక్షలను బలపరిచేందుకే ఈ చర్యలని తెలిపిన వైట్ హౌస్
- 21 రోజుల తర్వాత అమల్లోకి రానున్న కొత్త టారిఫ్‌లు
- ఇప్పటికే రవాణాలో ఉన్న సరుకులకు సెప్టెంబర్ 17 వరకు మినహాయింపు
- ఇతర దేశాలపైనా నిఘా పెట్టాలని అధికారులకు ట్రంప్ ఆదేశం

వివరాలు 2లో..




## రూ.260 కోట్ల మెగా సైబర్ స్కామ్.. ఈడీ దర్యాప్తులో బయటపడ్డ క్రిప్టో హవాలా దందా!



పెన్ పవర్ డెస్క్:ప్రపంచ వ్యాప్తంగా క్రిప్టో కరెన్సీలను అక్రమార్కులు తమ కార్యకలాపాలకు అడ్డాగా మార్చుకుంటున్నారనే ఆందో ళనలు చాలా కాలం నుంచి వినిపి స్తూనే ఉన్నాయి. అయితే తాజాగా మెగా గ్లోబల్ సైబర్ ఫ్రాడ్ కేసును చేధించే పనిలో ఈడీ నిమగ్నమైంది. ఇందులో

వివరాలు 2లో..

## 20 లక్షల ఉద్యోగాల కల్పనకు అందరం కష్టపడి పనిచేస్తున్నాం

- 'సోలార్, విండ్ ఎనర్జీ టాలెంట్ హబ్ గా ఆంధ్రప్రదేశ్' అనే అంశంపై సదస్సు
- విజయవాడ నోవాటెల్ హెూటల్ లో కార్యక్రమం
- ముఖ్య అతిథిగా మంత్రి నారా లోకేశ్



పెన్ పవర్ డెస్క్:మారుతున్న కాలానికి అనుగుణంగా యువత తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకోవడం ద్వారా భవిష్యత్ లో అద్భుతమైన ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. విజయవాడ నోవాటెల్ హెూటల్ లో 'సోలార్, విండ్ ఎనర్జీ టాలెంట్ హబ్ గా ఆంధ్రప్రదేశ్' అనే అంశంపై ఏపీ స్కిల్ డెవలప్ మెంట్ కార్పోరేషన్, స్వనీతి ఇనీషియేటివ్ సంయుక్తంగా నిర్వహించిన గ్రీన్ ఎనర్జీ కాన్ఫరెన్స్ కు మంత్రి నారా లోకేశ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ కాన్ఫరెన్స్ కేవలం దేశ గ్రీన్ ఎనర్జీ భవిష్యత్ ను శక్తివంతం చేయడం, సౌర,

వివరాలు 2లో..



## ఏపీలో ప్రస్తుతం అభివృద్ధి బాగుంది

### ఏపీలో అభివృద్ధిపై సినీ నటుడు సుమన్ ఆసక్తికర వ్యాఖ్యలు

- తెలుగు రాష్ట్రాలు బాగుండాలంటే ప్రభుత్వాలకు అందరూ మద్దతివ్వాలని సూచన
- తమిళనాడులో పోటీ చేయాలని తనను అడిగారని వ్యాఖ్య

పెన్ పవర్ డెస్క్:ఏపీ అభివృద్ధిపై సినీ నటుడు సుమన్ ఆసక్తికర వ్యా ఖ్యలు చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో అభివృద్ధి బా గుందని ఆయన ప్రశంసించారు. తెలుగు రాష్ట్రాల్లో ఎన్నికలకు చాలా సమయం ఉందని... ఎన్నికల గురించి ఇప్పుడే ఆలోచించాల్సిన అవసరం లేదని చెప్పారు. రెండు తెలుగు రాష్ట్రాలు బాగుండాలంటే ప్రభుత్వాలకు అందరూ మద్దతివ్వాలని సూచిం చారు. కొన్ని రాష్ట్రాల్లో వచ్చే ఏడాది ఎన్నికలు ఉన్నాయని... ఆ ఎన్నికల గురించి తర్వాత ఆలోచిస్తానని చెప్పారు. తాను తమిళనాడులోనే

వివరాలు 2లో..

# 'స్త్రీ శక్తి' పథకానికి ఆమోదం..

## రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం

### ఏపీ క్యాబినెట్ నిర్ణయాలు...

- ఐటీ, గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్ల (జీసీసీ) ఆకర్షణకు 'లిఫ్ట్' పాలసీకి గ్రీన్ సిగ్నల్
- కొత్త బార్ పాలసీ 2025-28కి ఆమోదం.. లాటరీ పద్ధతిలో బార్ల కేటాయింపు
- మద్యం దుకాణాల వద్ద పర్మిట్ రూమ్‌లకు అనుమతి.. బహిరంగ మద్యపానం నివారణే లక్ష్యం
- చేనేత, నాయీ బ్రాహ్మణులకు ఉచిత విద్యుత్ పరిమితి పెంపు.. పలు సంక్షేమ పథకాలకు ఆమోదం
- ప్రైవేట్ భాగస్వామ్యంతో ఏపీటీడీసీ హెూటళ్ల అభివృద్ధి.. 33 ఏళ్లపాటు లీజుకు ఇచ్చేందుకు నిర్ణయం



పెన్ పవర్ డెస్క్:ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన బుధవారం జరిగిన ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గ సమావేశం, రాష్ట్ర భవిష్యత్ దిశను నిర్దేశించే పలు కీలక నిర్ణయాలకు వేదికైంది. ఎన్నికల హామీల అమలుతో పాటు, పారిశ్రామిక, ఐటీ రంగాల అభివృద్ధి, బలహీన వర్గాల సంక్షేమం లక్ష్యంగా మంత్రివర్గం అనేక ప్రతిపాదనలకు ఆమోదముద్ర వేసింది. వీటిలో మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించే 'స్త్రీ శక్తి' పథకం, ఐటీ కంపెనీలను ఆకర్షించేందుకు ఉద్దేశించిన 'లిఫ్ట్' పాలసీ అత్యంత ముఖ్యమైనవిగా నిలిచాయి. ఈ వివరాలను మంత్రి కొలుసు పార్థసారథి మీడియాకు వివరించారు.

**మహిళల కోసం 'స్త్రీ శక్తి'.. ఇక బస్సు ప్రయాణం ఉచితం**

రాష్ట్రంలోని మహిళలకు ప్రభుత్వం శుభవార్త అందించింది. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు 'స్త్రీ శక్తి' పథకానికి కేబినెట్ ఆమోదం తెలిపింది. ఈ పథకం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా మహిళలు ఏపీఎస్ఆర్టీసీకి చెందిన పల్లెవెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్, ఎక్స్‌ప్రెస్ సర్వీసుల్లో ఉచితంగా ప్రయాణించవచ్చు. రాష్ట్రంలోని మొత్తం 11,449 బస్సుల్లో 8,456 బస్సుల్లో ఈ పథకం అమలు కానుంది. దీనివల్ల ఏటా సుమారు 1.42 కోట్ల మంది మహిళలు లబ్ధి పొందుతారని, ప్రభుత్వంపై ఏటా రూ.1,942 కోట్ల ఆర్థిక భారం పడుతుందని అంచనా వేశారు. ఈ నిర్ణయంతో ప్రతి కుటుంబానికి నెలకు రూ.800 నుంచి రూ.1000 వరకు ఆదా అవుతుందని ప్రభుత్వం భావిస్తోంది.

**ఐటీ రంగానికి 'లిఫ్ట్'.. బడా కంపెనీలే లక్ష్యం**

రాష్ట్ర విభజన తర్వాత ఐటీ రంగంలో హైదరాబాద్‌ను కోల్పోవడంతో ఏర్పడిన లోటును భర్తీ చేసేందుకు ప్రభుత్వం నడుం బిగించింది. ఐటీ, ఐటీ ఆధారిత సేవలు (ఐటీఈఎస్), గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్ల (జీసీసీ)ను రాష్ట్రానికి ఆకర్షించే లక్ష్యంతో

వివరాలు 2లో..

## లిక్కర్ స్కాం సొమ్ముతో హీరోయిన్లతో కలిసి ఫ్లైట్లలో తిరిగారు

- వైసీపీ నేతలు మద్యం సొమ్ముతో రాజభోగాలు అనుభవించారన్న ఆనం
- వెంకటేశ్ నాయుడు హీరోయిన్లతో కలిసి ఫ్లైట్లలో తిరిగారని వెల్లడి
- లిక్కర్ స్కామ్‌కు విజయసాయిరెడ్డే అసలు సూత్రధారి అని స్పష్టీకరణ
- స్కామ్‌తో సంబంధమున్న నేతలతో బంధుత్వం లేదని జగన్ చెప్పగలరా? అని సవాల్



పెన్ పవర్ డెస్క్:గత వైసీపీ ప్రభుత్వ హయాంలో భారీ లిక్కర్ స్కామ్ జరిగిందని, ఆ కుంభకోణం ద్వారా వచ్చిన డబ్బుతో ఆ పార్టీ నేతలు విలాస వంతమైన జీవితం గడిపారని టీడీపీ అధికార ప్రతినిధి ఆనం వెంకటరమణారెడ్డి తీవ్ర ఆరోపణలు చేశారు. గొట్టిపాటి వెంకటేశ్ నాయుడు అనే వ్యక్తి

వివరాలు 2లో..

## రష్యా తరఫున చైనా, పాక్ కిరాయి సైనికులు పోరాడుతున్నారు

- పాకిస్థాన్, చైనాలపై జెలెన్‌స్కీ సంచలన ఆరోపణలు
- వోవ్‌చాన్స్క్ ప్రాంతంలో పర్యటించినప్పుడు ఈ విషయం తెలిసిందన్న ఉక్రెయిన్ అధ్యక్షుడు
- తజికిస్థాన్, ఉజ్బెకిస్థాన్, ఆఫ్రికా దేశాల వారూ ఉన్నారని వెల్లడి
- కిరాయి సైనికులకు తగిన విధంగా బదులిస్తామని జెలెన్‌స్కీ హెచ్చరిక



పెన్ పవర్ డెస్క్: ఉక్రెయిన్‌పై యుద్ధంలో రష్యా తరఫున చైనా, పాకిస్థాన్‌తో పాటు మరికొన్ని దేశాలకు చెందిన కిరాయి సైనికులు పోరాడుతున్నారని ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలోదిమిర్ జెలెన్‌స్కీ సంచలన ఆరోపణలు చేశారు. రష్యా పక్షాన పోరాడుతున్న ఈ విదేశీ కిరాయి మూకలకు తగిన విధంగా బదులిస్తామని ఆయన తీవ్రంగా హెచ్చరించారు.జెలెన్‌స్కీ కీలకమైన వోవ్‌చాన్స్క్ యుద్ధ క్షేత్రంలో పర్యటించి, అక్కడి సైనికులతో సమావేశమయ్యారు.

వివరాలు 2లో..

## అమిత్ షా పరువునష్టం కేసు.. రాహుల్ గాంధీకి బెయిల్ మంజూరు

- అమిత్ షాపై పరువునష్టం కేసులో రాహుల్ గాంధీకి ఊరట
- ఝార్ఖండ్‌లోని చాయ్‌బాసా కోర్టుకు హాజరైన కాంగ్రెస్ నేత
- కోర్టుకు హాజరవడంతో వెంటనే బెయిల్ మంజూరు చేసిన న్యాయస్థానం
- 2018లో రాహుల్ చేసిన వ్యాఖ్యలపై దాఖలైన కేసు
- రాహుల్ రాక సందర్భంగా చాయ్‌బాసాలో కట్టుదిట్టమైన భద్రత

వివరాలు 2లో..



## లిక్కర్ స్కామ్ నిందితుడు కసిరెడ్డికి అస్వస్థత... జైలు నుంచి ఆసుపత్రికి తరలింపు

- ఏపీ లిక్కర్ స్కామ్ లో ఏ1 నిందితుడు రాజ్ కసిరెడ్డి
- విజయవాడ జైల్లో ఉన్న కసిరెడ్డి
- కిడ్నీ స్టోన్స్ సమస్యతో బాధపడుతున్న వైనం

పెన్ పవర్ డెస్క్:ఏపీలో లిక్కర్ స్కామ్ రాజకీయ ప్రకంపనలు రేపుతున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే ఈ కేసులో పలువురు అరెస్టయ్యారు. వీరిలో వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డి,

వివరాలు 2లో..



## ప్రభుత్వ పథకాలపై సీఎం బొమ్మలు, పార్టీ గుర్తులు ఉండొచ్చు...

### మద్రాస్ హైకోర్టు తీర్పును కొట్టివేసిన సుప్రీంకోర్టు

- ప్రభుత్వ పథకాలకు నేతల పేర్లు, ఫోటోల వాడకంపై సుప్రీంకోర్టు కీలక తీర్పు
- మద్రాస్ హైకోర్టు ఇచ్చిన వ్యతిరేక ఉత్తర్వులను కొట్టివేసిన సర్వోన్నత న్యాయస్థానం
- ఇది దేశవ్యాప్తంగా ఉన్న విధానమేనని స్పష్టం చేసిన కోర్టు
- రాజకీయ పోరాటాలు ప్రజల్లోనే జరగాలి, కోర్టుల్లో కాదని హితవు
- పిటిషన్ వేసిన ఏఐఏడీఎంకే ఎంపీకి రూ.10 లక్షల జరిమానా
- డీఎంకే ప్రభుత్వానికి అనుకూలంగా తీర్పు.. భారీ ఊరట



పెన్ పవర్ డెస్క్:రాజకీయ యుద్ధాలు కోర్టుల్లో కాదు, ప్రజల మధ్యే జరగాలని సుప్రీంకోర్టు సం చలన వ్యాఖ్యలు చేసింది. ప్రభుత్వ సంక్షేమ

వివరాలు 2లో..

## నేను ప్రచారం చేసింది బెట్టింగ్ యాప్ కు కాదు!



పెన్ పవర్ డెస్క్:అక్రమ బెట్టింగ్ యాప్‌ల ప్రచారానికి సంబంధించిన కేసులో ప్రముఖ టాలీవుడ్ నటుడు విజయ్ దేవరకొండ బుధవారం ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) ఎదుట విచారణకు హాజరయ్యారు. హైదరాబాద్‌లోని ఈడీ ప్రాంతీయ కార్యాలయంలో అధికారులు ఆయన్ను సుమారు నాలుగున్నర గంటల పాటు సుదీర్ఘంగా ప్రశ్నించారు. విచారణ అనంతరం బయటకు వచ్చిన విజయ్ దేవరకొండ మీడియాతో మాట్లాడుతూ, తాను ప్రచారం చేసింది గేమింగ్ యాప్ కోసమేనని, బెట్టింగ్ యాప్ కోసం కాదని స్పష్టం చేశారు. ఈడీ అధికారులు అడిగిన అన్ని ప్రశ్నలకు తాను సమాధానాలు ఇచ్చానని విజయ్ తెలిపారు. "గేమింగ్ యాప్‌లు, బెట్టింగ్ యాప్‌ల మధ్య చాలా తేడా ఉంది. ప్రభుత్వం గుర్తించి, లైసెన్స్ ఇచ్చిన చట్టబద్ధమైన గేమింగ్ యాప్‌ను మాత్రమే నేను ప్రమోట్ చేశాను. ఈ విషయంపై అధికారులు అడిగిన అన్ని వివరాలు, కంపెనీ, ఆర్థిక లావాదేవీల సమాచారం అందించాను.

వివరాలు 2లో..

- అక్రమ బెట్టింగ్ యాప్స్ కేసులో ఈడీ విచారణకు హాజరైన విజయ్ దేవరకొండ
- దాదాపు నాలుగున్నర గంటల పాటు ప్రశ్నించిన అధికారులు
- తాను ప్రభుత్వ అనుమతి ఉన్నవాటినే ప్రచారం చేశానని వెల్లడి
- ఇదే కేసులో ఇప్పటికే నటుడు ప్రకాశ్ రాజ్ విచారణ పూర్తి
- త్వరలో రానా, మంచు లక్ష్మి కూడా విచారణకు హాజరుకానున్న వైనం

# రూ.260 కోట్ల మెగా సైబర్ స్కామ్.. ఈడీ దర్యాప్తులో బయటపడ్డ క్రిప్టో హవాలా దందా!

- మొదటి పేజీ తరువాయి
భాగంగా దాదాపు 11 ప్రాంతాల్లో సోదాలు నిర్వహించారు అధికారులు. ఢిల్లీ, నోయిడా, గురుగ్రాము, డెహ్రాడూన్ ప్రాంతాల్లో రూ.260 కోట్ల స్కామ్ కి సంబంధించిన రైడ్స్ చేపట్టింది. నేరగాళ్లు ప్రజల నుంచి డబ్బు కాజేయటానికి పోలీసు అధికారులమని, ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ల మంటూ బెదిరింపులకు పాల్పడి వారి నుంచి డబ్బు కాజేసినట్లు సీబీఐ, ఢిల్లీ పోలీసులు కేసులు నమోదు చేశారు. దీనిపై రంగంలోకి దిగిన ఈడీ నిందితులు ఈ డబ్బును అక్రమంగా విదేశాలకు హవాలా రూపంలో క్రిప్టో కరెన్సీ రూపంలో తరలించటం ద్వారా మనీలాండరింగ్ జరిగినట్లు ప్రాథమికంగా గుర్తించింది. కొన్ని కేసుల్లో నేరగాళ్లు తాము మైక్రోసాఫ్ట్, అమెజాన్ టెక్ ప్రతినిధులమని సహాయం చేసేందుకు కాల్ చేసినట్లు నమ్మబలికి వారి నుంచి డబ్బు కాజేసినట్లు పోలీసులకు తెలిసింది. సైబర్ నేరగాళ్లు తాము చేపట్టిన నేరాల నుంచి వచ్చిన డబ్బును క్రిప్టోలుగా మార్చి అనేక వాలెట్లలోకి పంపినట్లు గుర్తించారు అధికారులు. బిట్ కాయిన్ల రూపంలో వాటిని స్టోర్ చేసి ఆ తర్వాత వాటిని క్రిప్టో కరెన్సీల్లో టెథర్ అనే స్టేబుల్ కాయిన్ గా మార్చారు. అక్కడి నుంచి హవాలా మార్గంలో యూఏఈలోని ఆపరేటర్ల ద్వారా క్యాష్ గా మార్చుకున్నట్లు దర్యాప్తులో తేలింది.

## ఎడిటర్ వ్యూ

## యాపిల్ తింటున్నారా.. అందులో కోట్ల బ్యాక్టీరియా ఉంటుంది..!

రోజుకొక యాపిల్ తింటే ఆరోగ్యానికి మంచిది. డాక్టర్ దగ్గరికి వెళ్లాల్సిన అవసరం ఉండదని పరిశోధకులు చెప్తుంటారు. అందుకు కారణం ఫైబర్, విటమిన్స్ యాపిల్‌లో పుష్కలంగా లభించడం. కానీ, అదే పరిశోధకులు యాపిల్ గురించి షాకింగ్ విషయమొకటి వెల్లడించారు. ఒక యాపిల్ పండులో 100 మిలియన్ల(పది కోట్ల)కు పైగా బ్యాక్టీరియాలు ఉంటాయని నిర్ధారించారు. అయితే ఇవి శరీరానికి మంచి చేస్తాయా? చెడు చేస్తాయా? అనేది అవి పండించే పద్ధతిపై ఆధారపడి ఉంటుందని చెప్తున్నారు.
సాధారణంగా యాపిల్స్‌లో ఆరోగ్యానికి మేలు చేసే బ్యాక్టీరియాలు కూడా ఉంటాయి. అయితే ఆ మధ్య కొన్ని యాపిల్ రకాలపై జరిగిన పరిశోధనల్లో డేంజరస్ ఫంగీ జాతుల్ని గుర్తించారు. దీంతో ఆస్ట్రియాకు చెందిన గార్జ్ యూనివర్సిటీ ఆఫ్ టెక్నాలజీ పరిశోధకులు యాపిల్‌పై పరిశోధనల్ని ముమ్మరం చేశారు. ఈ రీసెర్చిలో తేలింది ఏంటంటే.. పావు కేజీ బరువు ఉన్న ఒక యాపిల్‌లో సుమారు 10 కోట్ల బ్యాక్టీరియాలు బయటపడ్డాయి. తొక్క, విత్తనాలు, గుజ్జు.. ఇలా ప్రతీదాంట్లోనూ బ్యాక్టీరియాల జాడ ఉంది. అయితే ఆర్గానిక్ పద్ధతుల్లో పండించిన పండ్లకు, సాధారణ పద్ధతుల్లో పండించిన పండ్లకు బ్యాక్టీరియా కౌంట్ విషయంలో పెద్ద తేడాలేవి లేవట. కానీ, సేంద్రీయ పద్ధతుల్లో పండించిన పండ్లలో హానికలిగించే బ్యాక్టీరియా తక్కువగా ఉండటం ఊరట ఇచ్చే విషయమని చెప్తున్నారు.

**ఫ్రెండ్లీ బ్యాక్టీరియాలు!**

సాధారణ యాపిల్ పండ్లలో ఫ్రాంటియర్స్ అనే జర్నల్ కథనం ప్రకారం'ఎశ్చరేషియా%-% షిజెల్లా' అనే హానికర బ్యాక్టీరియా ఉంటుంది. కానీ, సేంద్రియ పద్ధతుల్లో పండించిన పండ్లలో వాటి జాడే కనిపించలేదని రీసెర్చర్లు తెలిపారు. సేంద్రియ యాపిల్స్‌లో 'మిథైలోబ్యాక్టీరియమ్', 'లాక్టోబాసిల్లై' లాంటి ఫ్రెండ్లీ బ్యాక్టీరియాలు అధికంగా కనిపించాయని ఈ పరిశోధనకు నేతృత్వం వహించిన ప్రొఫెసర్ గార్బియెల్ బర్గ్ చెబుతోంది. అయితే యాపిల్స్‌లో మాత్రమే కాదని, దాదాపు అన్ని పండ్లు, కూరగాయల్లో బ్యాక్టీరియా, వైరస్, ఫంగీ జాతులు ఉంటాయని ఆమె అంటోంది. ఉడకబెట్టినప్పుడు, వండినప్పుడు అవి నశిస్తాయని, వాటితోపాటు ఒక్కోసారి మేలు చేసేవి కూడా అంతమవుతుంటాయని అందామె.

## 'స్త్రీ శక్తి' పథకానికి ఆమోదం..

- మొదటి పేజీ తరువాయి
'ల్యాండ్ ఇన్సెంటివ్ ఫర్ టెక్నికల్ టెక్ హబ్స్' (లిఫ్ట్) పాలసీకి మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఈ పాలసీ కింద ఫార్చ్యూన్ 500, ఫోర్బ్స్ గ్లోబల్ 2000 వంటి జాబితాలలో స్థానం పొందిన బడా కంపెనీలకు పరిశ్రమల స్థాపన కోసం తక్కువ ధరకు భూములను కేటాయిస్తారు. విశాఖ, అమరావతి, తిరుపతి వంటి నగరాల్లో ఐటీకి అనువైన వాతావరణం కల్పించనున్నారు. అయితే, భూమి పొందిన కంపెనీలు కఠిన నిబంధనలు పాటించాల్సి ఉంటుంది. ఐటీ కంపెనీ అయితే కనీసం 3,000 ఉద్యోగాలు, జీసీసీ అయితే 2,000 ఉద్యోగాలు కల్పించాలి. ప్రతి ఎకరాకు కనీసం 500 మందికి ఉపాధి అవకాశాలు ఇవ్వాలనే షరతు విధించారు.

**కొత్త బార్ పాలసీ.. లాటరీతో కేటాయింపులు**

ఆగస్టు 31తో ముగియనున్న ప్రస్తుత బార్ పాలసీ స్థానంలో 2025-28 సంవత్సరాలకు నూతన బార్ పాలసీని కేబినెట్ ఆమోదించింది. కార్టెల్ వ్యవస్థను నిరోధించేందుకు, పారదర్శకత పెంచేందుకు ఈసారి బార్లను లాటరీ పద్ధతిలో కేటాయించాలని నిర్ణయించారు. రాష్ట్రవ్యాప్తంగా 840 బార్లకు లైసెన్సులు జారీ చేయనున్నారు. గీత కార్మికుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని, వారికి లైసెన్స్ ఫీజులో 50% రాయితీతో 10% రిజర్వేషన్ కల్పించారు. జనాభా ఆధారంగా మూడు కేటగిరీలుగా లైసెన్స్ ఫీజును నిర్ణయించారు. వ్యాపార సమయాన్ని ఉదయం 10 గంటల నుంచి రాత్రి 11 గంటల వరకు పొడిగించారు.

**మద్యం దుకాణాల వద్ద పర్మిట్ రూమ్‌లు**

బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడాన్ని నివారించి, శాంతిభద్రతల సమస్యలను అరికట్టే లక్ష్యంతో ప్రభుత్వం మద్యం దుకాణాల వద్ద పర్మిట్ రూమ్‌లకు అనుమతి ఇచ్చింది. రూ.5 లక్షల లైసెన్స్ ఫీజుతో, 1000 చదరపు అడుగులకు మించకుండా ఈ పర్మిట్ రూమ్‌లను ఏర్పాటు చేసుకోవచ్చు. అయితే, ఈ రూమ్‌లలో వంటగదికి అనుమతి లేదని స్పష్టం చేశారు.

## అమిత్ షా పరువునష్టం కేసు.. రాహుల్ గాంధీకి బెయిల్ మంజూరు

- మొదటి పేజీ తరువాయి
కేంద్ర హోంమంత్రి అమిత్ షాపై అనుచిత వ్యాఖ్యలు చేశారన్న ఆరోపణలతో దాఖలైన పరువునష్టం కేసులో కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీకి ఊరట లభించింది. ఈ కేసుకు సంబంధించి బుధవారం ఝార?ండ్‌లోని చాయ్‌బాసా ఎంపీ-ఎమ్మెల్యే కోర్టుకు ఆయన హాజరయ్యారు. రాహుల్ గాంధీ హాజరు అనంతరం న్యాయస్థానం ఆయనకు బెయిల్ మంజూరు చేసింది. 2018లో చాయ్‌బాసాలో జరిగిన ఓ బహిరంగ సభలో అప్పటి బీజేపీ జాతీయ అధ్యక్షుడు అమిత్ షా ప్రతిష్ఠకు భంగం కలిగించేలా రాహుల్ గాంధీ వ్యాఖ్యలు చేశారని ఆరోపిస్తూ ప్రతాప్ కుమార్ అనే వ్యక్తి ఈ కేసు దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టిన ప్రత్యేక న్యాయస్థానం, రాహుల్ గాంధీ వ్యక్తిగతంగా హాజరు కావాలని గతంలో ఆదేశాలు జారీ చేసింది. వాస్తవానికి జూన్ 26న హాజరు కావాల్సి ఉండగా, ఇతర కార్యక్రమాల కారణంగా తేదీని మార్చాలని రాహుల్ తరఫు న్యాయవాది ఝార?ండ్ హైకోర్టులో పిటిషన్ వేశారు. దాంతో ఆగస్టు 6న హాజరుకావాలని హైకోర్టు స్పష్టం చేసింది. కోర్టు ఆదేశాల మేరకు రాహుల్ గాంధీ ఈరోజు విచారణకు హాజరయ్యారు. కాగా, ఝార?ండ్ మాజీ సీఎం శిబు సోరెన్ అంత్యక్రియల్లో పాల్గొనేందుకు రాహుల్ గాంధీ ఇప్పటికే రాష్ట్రానికి వచ్చారు. అంత్యక్రియల అనంతరం ఆయన రాంచీ నుంచి హెలికాప్టర్‌లో చాయ్‌బాసాకు చేరుకున్నారు. రాహుల్ రాక నేపథ్యంలో అధికారులు టాటా కాలేజ్ గ్రౌండ్‌లో ప్రత్యేక హెలిప్యాడ్ ఏర్పాటు చేసి, కోర్టు పరిసరాల్లో భారీ భద్రతా ఏర్పాట్లు చేశారు. బెయిల్ మంజూరు కావడంతో ఈ కేసులో తదుపరి విచారణ కొనసాగనుంది.

## రష్యా తరఫున చైనా, పాక్ కిరాయి సైనికులు పోరాడుతున్నారు

- మొదటి పేజీ తరువాయి
ఈ పర్యటన అనంతరం జెలెన్‌స్కీ సోషల్ మీడియా వేదికగా ఈ వివరాలు వెల్లడించారు. "వోవ్‌చాన్స్క ప్రాంతంలో దేశాన్ని రక్షిస్తున్న మన సైనికులను కలిశాను. యుద్ధ క్షేత్రంలోని పరిస్థితులు, రక్షణ వ్యూహాలపై కమాండర్లతో చర్చించాను. ఈ సందర్భంగా, రష్యా పక్షాన చైనా, పాకిస్థాన్, తజికిస్థాన్, ఉజ్బెకిస్థాన్‌తో పాటు కొన్ని ఆఫ్రికా దేశాలకు చెందిన కిరాయి సైనికులు యుద్ధంలో పాల్గొంటున్నట్లు మా సైనికులు నివేదించారు. దీనిపై మేము తప్పకుండా స్పందిస్తాం" అని ఆయన పేర్కొన్నారు. దేశం కోసం పోరాడుతున్న సైనికులకు జెలెన్‌స్కీ కృతజ్ఞతలు తెలిపి, వారికి ప్రభుత్వ అవార్డులను ప్రదానం చేశారు.
ఇదిలా ఉండగా, ఉక్రెయిన్ యుద్ధభూమిలో పోరు తీవ్రంగా కొనసాగుతోంది. ఆగస్టు 5న ఒక్కరోజే రష్యా, ఉక్రెయిన్ దళాల మధ్య 143 సార్లు భీకర ఘర్షణలు జరిగినట్లు ఉక్రెయిన్ సాయుధ దళాల జనరల్ తెలిపారు. ముఖ్యంగా పోక్రోవ్స్క సెక్టార్‌లో అత్యంత తీవ్రమైన దాడులు జరిగినట్లు ఆగస్టు 6న ఉదయం విడుదల చేసిన నివేదికలో పేర్కొంది.

గత 24 గంటల్లో రష్యా దళాలు రెండు క్షిపణి దాడులు, 107 వైమానిక దాడులు చేశాయని, ఉక్రెయిన్ సైనిక స్థావరాలు, జనావాసాలపై 147 గైడెడ్ బాంబులను ప్రయోగించాయని ఆ నివేదిక వివరించింది. రష్యా దాడులకు ప్రతిగా, తమ వైమానిక, క్షిపణి దళాలు రష్యాకు చెందిన 14 లక్ష్యాలను ధ్వంసం చేశాయని ఉక్రెయిన్ సైన్యం తెలిపింది. వీటిలో శత్రువుల కమాండ్ పోస్టులు, సైనిక స్థావరాలు, ఆయుధాగారాలు ఉన్నట్లు స్పష్టం చేసింది.

## 20 లక్షల ఉద్యోగాల కల్పనకు అందరం కష్టపడి పనిచేస్తున్నాం

- మొదటి పేజీ తరువాయి
పవన శక్తికి నైపుణ్య హబ్ గా ఏపీని తీర్చిదిద్దడమే కాదు.. ప్రపంచ గ్రీన్ ఎనర్జీ భవిష్యత్ ను శక్తివంతం చేసే దిశగా ఈ కాన్ఫరెన్స్ ను నిర్వహించడం జరుగుతోంది. తద్వారా మన యువతకు ప్రపంచవ్యాప్తంగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయి అని వెల్లడించారు.

**దేశంలో ఏ పార్టీకి ఈ రికార్డు లేదు!**

దేశంలో ఏ పార్టీ సాధించని విధంగా కూటమి ప్రభుత్వం 94 శాతం స్ట్రైక్ రేట్ తో 164 సీట్లను కైవసం చేసుకోవడం జరిగింది. కూటమి ప్రభుత్వంలో ఐదేళ్లలో యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చాం. ఇందుకోసం అందరం కష్టపడి పనిచేస్తున్నాం. ఒకే రాష్ట్రం-ఒకే రాజధాని, అభివృద్ధి వికేంద్రీకరణ మా నినాదం. క్లస్టర్ విధానంలో పెట్టుబడులను ఆకర్షిస్తాం. ఇందుకు కావాల్సిన ఎకో సిస్టమ్ ను అభివృద్ధి చేస్తాం. అనంతలో ఆటోమొబైల్, కర్నూలు రెన్యువబుల్ ఎనర్జీ, కడప, చిత్తూరును ఎలక్ట్రానిక్స్ మ్యానుఫ్యాక్చరింగ్ హబ్ గా, నెల్లూరులో ఎయిర్ కండిషనర్స్ వంటి స్పెషలైజ్డ్ మ్యానుఫ్యాక్చరింగ్, ప్రకాశం జిల్లాను సీబీజీ హబ్ గా, గుంటూరు, కృష్ణాను క్యాంటమ్ వ్యాలీ హబ్ గా, తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలను ఆక్వా హబ్ గా, ఉత్తరాంధ్రను ఫార్మా, డేటా సెంటర్, ఐటీ హబ్ గా, మెడికల్ డివైస్ మాన్యుఫ్యాక్చరింగ్ హబ్ గా తయారు చేస్తాం. ప్రతి వంద కిలోమీటర్లకు ఓ క్లస్టర్ ఏర్పాటుచేసి ఆయా రంగాల్లో టాప్ 20 కంపెనీలను తీసుకువచ్చేందుకు కృషిచేస్తున్నాం. దీంతో పాటు నైపుణ్యం పెంపు, నవీన ఆవిష్కరణలకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుంది.

**సెప్టెంబర్ 1వ తేదీన నైపుణ్యం పోర్టల్ ను ప్రారంభిస్తాం**

రెన్యువబుల్ ఎనర్జీ రంగంలో రాష్ట్రానికి అనేక పరిశ్రమలు వస్తున్నాయి. ప్రైవేటు సెక్టార్ తో నైపుణ్యం గల యువతను అనుసంధానించాల్సిన అవసరం ఉంది. సెప్టెంబర్ 1న నైపుణ్యం పోర్టల్ ను ప్రారంభించడం జరుగుతోంది. స్కిల్ డెవలప్ మెంట్ కార్పోరేషన్, సీడాప్ ద్వారా యువతకు నైపుణ్య శిక్షణ అందిస్తాం. ప్రపంచ అవసరాలకు అనుగుణంగా అందరూ కలిసి పనిచేయాల్సిన అవసరం ఉంది. పునరుత్పాదక ఇంధన రంగంలో ప్రపంచవ్యాప్తంగా అనేక అవకాశాలు ఉన్నాయి. ఇందుకోసం రాష్ట్రం చొరవ తీసుకుని యువతకు అవసరమైన నైపుణ్య శిక్షణ అందిస్తాం. అవకాశాలను అందిపుచ్చుకునేలా యువతను సిద్ధం చేయాల్సిన అవసరం ఉంది. నా ఛాలెంజ్ ను స్వీకరించి సుజ్లాన్ సంస్థ ఇప్పటికే 2 నైపుణ్య శిక్షణా కేంద్రాలను నిర్మించింది. అవి ఇప్పటికే పనిచేస్తున్నాయి.

**గ్రీన్ ఎనర్జీ రంగం ద్వారా యువతకు విస్తృత అవకాశాలు**

గ్రీన్ ఎనర్జీ రంగం ద్వారా మహిళలకు వారి గ్రామాల్లో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయి. యువగళం పాదయాత్ర సమయంలో అనంత జిల్లాలోని కియా యాన్సిలరీ యూనిట్స్ లో మహిళలు పనిచేయడం చూశాను. ఓ మహిళ నా వద్దకు వచ్చి నాతో పాటు నడిచారు. ఏం చేస్తున్నారని ఆ మహిళను ప్రశ్నించగా.. తాను కియా యాన్సిలరీ యూనిట్స్ లో పనిచేస్తున్నానని, గతంలో సాధారణ గృహిణిగా ఉన్న తాను ఇప్పుడు నెలకు రూ.40 వేలు సంపాదిస్తూ కుటుంబానికి అండగా నిలిచానని గర్వంగా చెప్పారు. ఇప్పుడు కుటుంబంలో తనకు ఎంతో గౌరవం దక్కుతోందని చెప్పారు. ఒక్క కియా పరిశ్రమ వల్ల అనంతపురం జిల్లాలో వచ్చిన మార్పు ఇది.
గ్రీన్ ఎనర్జీ రంగంలో కూడా విస్తృత అవకాశాలు ఉన్నాయి. అందుకే విండ్, సోలార్, రెన్యువబుల్, పంప్డ్ స్టోరేజీ, సీబీజీ ప్రాజెక్టులపై ప్రధానంగా దృష్టిసారించాం. 20 లక్షల ఉద్యోగాల కల్పనపై గౌరవ సీఎం చంద్రబాబు గారు చాలా పట్టుదలతో ఉన్నారు. దీనిని చాలా ప్రాముఖ్యతగా తీసుకున్నాం. ఇందుకోసం ప్రైవేటు సెక్టార్ తో కలిసి పనిచేస్తాం. ఓంక్యాప్ ద్వారా యువతకు విదేశాల్లో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాం... అని మంత్రి నారా లోకేశ్ చెప్పారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఏపీఎస్ఎస్ డిసి ఛైర్మెన్ బూరుగుపల్లి శేషారావు, ఎన్ఆర్ఈడీసీఏపీ వైస్ ఛైర్మెన్ కమలాకర్ బాబు, స్వనీతి ఇనీషియేటివ్ సీఈఓ రీత్వికా భట్టాచార్య పాల్గొన్నారు.

## లిక్కర్ స్కామ్ నిందితుడు కసిరెడ్డికి అస్వస్థత... జైలు నుంచి ఆసుపత్రికి తరలింపు

- మొదటి పేజీ తరువాయి
వైసీపీ మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కరరెడ్డి తదితరులు కూడా ఉన్నారు. అరెస్టయిన వారందరూ ప్రస్తుతం రిమాండ్ లో ఉన్నారు. ఈ కేసులో ప్రధాన నిందితుడైన రాజ్ కసిరెడ్డి (ఏ1) విజయవాడ జైల్లో ఉన్నారు. ఆయన ఈరోజు అస్వస్థతకు గురయ్యారు. దీంతో ఆయనను చికిత్స నిమిత్తం జైలు నుంచి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆయన కిడ్నీలో స్టోన్స్ సమస్యతో బాధపడుతున్నట్టు వైద్యులు తెలిపారు.

## నేను ప్రచారం చేసింది బెట్టింగ్ యాప్ కు కాదు!

- మొదటి పేజీ తరువాయి
నా వివరణతో వారు సంతృప్తి చెందారు" అని ఆయన అన్నారు. తాను ప్రచారం చేసిన %ూ%23 యాప్ కొన్నిచోట్ల ఎందుకు పనిచేయడం లేదని ప్రశ్నించగా, "చట్టబద్ధమైన యాప్‌లకు జియో-లొకేషన్ లాక్ ఉంటుంది. తెలంగాణలో దాన్ని తెరవాలని ప్రయత్నిస్తే, ఈ ప్రాంతంలో అనుమతి లేదని సందేశం వస్తుంది. ఏ రాష్ట్రాల్లో అనుమతి ఉందో అక్కడే ఆ యాప్ పనిచేస్తుంది" అని విజయ్ వివరించారు. ఏది తప్పు, ఏది ఒప్పు అనేది ప్రభుత్వాలు, కోర్టులు నిర్ణయిస్తాయని ఆయన పేర్కొన్నారు. ఈ కేసులో ఈడీ విచారణ ఎదుర్కొన్న రెండో నటుడు విజయ్ దేవరకొండ. గత నెల 30న నటుడు ప్రకాశ్ రాజ్‌ను అధికారులు ఐదు గంటల పాటు విచారించారు. అయితే, తాను ఒక గేమింగ్ యాప్ కోసం ప్రకటన చేసినప్పటికీ, మనస్సాక్షి అంగీకరించకపోవడంతో ఎలాంటి పారితోషికం తీసుకోలేదని ప్రకాశ్ రాజ్ అధికారులకు తెలిపినట్లు సమాచారం.
ఈ కేసులో భాగంగా ఈడీ మొత్తం 29 మంది సినీ ప్రముఖులు, ఇన్ఫ్లుయెన్సర్లపై కేసు నమోదు చేసింది. వీరిలో రానా దగ్గుబాటి, మంచు లక్ష్మికి కూడా నోటీసులు జారీ చేసింది. రానా ఆగస్టు 11న, మంచు లక్ష్మి ఆగస్టు 13న విచారణకు హాజరుకావాల్సి ఉంది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లలో నమోదైన పలు ఎఫ్ఐఆర్‌ల ఆధారంగా మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద ఈడీ ఈ దర్యాప్తు చేపట్టింది.

## ప్రభుత్వ పథకాలపై సీఎం బొమ్మలు, పార్టీ గుర్తులు ఉండొచ్చు...

- మొదటి పేజీ తరువాయి
పథకాలకు జీవించి ఉన్న రాజకీయ నాయకులు, మాజీ ముఖ్యమంత్రులు లేదా పార్టీల సైద్ధాంతిక నాయకుల పేర్లు, ఫోటోలు, చిహ్నాలు వాడరాదంటూ మద్రాస్ హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను సర్వోన్నత న్యాయస్థానం బుధవారం కొట్టివేసింది. ఈ తీర్పుతో తమిళనాడులోని డీఎంకే ప్రభుత్వానికి భారీ ఊరట లభించింది. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) బి.ఆర్. గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం ఈ కేసును విచారించింది. తమిళనాడు ప్రభుత్వం దాఖలు చేసిన స్పెషల్ లీవ్ పిటిషన్‌ను అనుమతించింది. మద్రాస్ హైకోర్టులో ఈ వ్యాజ్యాన్ని దాఖలు చేసిన ఏఐఏడీఎంకే ఎంపీ సి.వి. షణ్ముగంపై తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. ఆయన పిటిషన్‌ను కొట్టివేయడమే కాకుండా, రూ. 10 లక్షల జరిమానా విధించింది. రాజకీయ నాయకుల పేర్లతో పథకాలు ప్రవేశపెట్టడం దేశవ్యాప్తంగా సర్వసాధారణంగా జరుగుతున్న విషయమని ధర్మాసనం అభిప్రాయపడింది. "అన్ని రాజకీయ పార్టీల నాయకుల పేర్లతో పథకాలు అమలులో ఉన్నప్పుడు, పిటిషనర్ కేవలం ఒకే పార్టీని, ఒకే నాయకుడిని లక్ష్యంగా చేసుకోవడం వెనుక ఉద్దేశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ప్రజాధనం దుర్వినియోగంపై నిజంగా ఆందోళన ఉంటే, అన్ని పథకాలపైనా పిటిషన్ వేయాల్సింది" అని కోర్టు పేర్కొంది. షణ్ముగం దాఖలు చేసిన ప్రజా ప్రయోజన వ్యాజ్యం (పిల్) చట్ట ప్రకారం చెల్లదని, ఇది న్యాయ ప్రక్రియను దుర్వినియోగం చేయడమేనని ధర్మాసనం స్పష్టం చేసింది.
ముఖ్యమంత్రి స్టాలిన్ పేరుతో ఉన్న 'ఉంగళుదన్ స్టాలిన్' (మీ స్టాలిన్) పథకాన్ని సవాల్ చేస్తూ ఏఐఏడీఎంకే ఎంపీ షణ్ముగం మొదట కేంద్ర న్నికల సంఘానికి ఫిర్యాదు చేశారు. ఆ తర్వాత కేవలం మూడు రోజులకే మద్రాస్ హైకోర్టులో పిల్ దాఖలు చేశారు. దీనిపై విచారణ జరిపిన మద్రాస్ హైకోర్టు, జూలై 31న ప్రభుత్వ పథకాలకు రాజకీయ నాయకుల పేర్లు, ఫోటోలు వాడరాదని మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ఉత్తర్వులను డీఎంకే ప్రభుత్వం సుప్రీంకోర్టులో సవాల్ చేయగా, తాజాగా అనుకూల తీర్పు వెలువడింది.

## లిక్కర్ స్కాం సొమ్ముతో హీరోయిన్లతో కలిసి ఫ్లైట్లలో తిరిగారు

- మొదటి పేజీ తరువాయి
స్కామ్ సొమ్ముతో హీరోయిన్లతో కలిసి ప్రత్యేక విమానాల్లో జల్సాలు చేశారని ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, వైసీపీ నేతలపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఈ సందర్భంగా ఆనం మాట్లాడుతూ, లిక్కర్ స్కామ్‌లో కీలక పాత్ర పోషించిన వ్యక్తులంతా మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి బంధువులు, సన్నిహితులేనని ఆరోపించారు. "రాజకాశిరెడ్డి ఎవరో తెలియదని, ఆయన వైఎస్ సుజాతారెడ్డికి అల్లుడు కాదని జగన్ చెప్పగలరా? రాజకాశిరెడ్డి, ముప్పిడి అవినాష్ రెడ్డి బంధువులు కాదా? చంద్రగిరికి చెందిన చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, మిథున్ రెడ్డి వంటి వారితో తమకు ఎలాంటి సంబంధం లేదని జగన్‌మోహన్‌రెడ్డి ప్రకటించే ధైర్యం ఉందా?" అని ఆనం సవాల్ విసిరారు. వైసీపీ నేతలను ఈ విషయంపై ప్రశ్నిస్తే, తమకు ఏమీ తెలియదని, స్కామే జరగలేదని చెప్పడం వారి ద్వంద్వ వైఖరికి నిదర్శనమని విమర్శించారు.
ఈ మొత్తం లిక్కర్ స్కామ్‌కు సూత్రధారి, కింగ్‌పిన్ వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డేనని ఆనం వెంకటరమణారెడ్డి ఆరోపించారు. జగన్‌మోహన్‌రెడ్డికి అత్యంత సన్నిహితుడైన విజయసాయిరెడ్డే ఈ వ్యవహారాన్ని ముందుండి నడిపించారని అన్నారు. "ఆ పొట్టోడిని నమ్మొద్దని, నమ్మితే సంకనాకిపోతారని నేను ముందే చెప్పాను" అంటూ తన పాత వ్యాఖ్యలను గుర్తుచేశారు. ఇటీవల విజయసాయిరెడ్డి మాట్లాడుతూ, "లిక్కర్ స్కామ్ జరిగింది కానీ, తనకు సంబంధం లేదు" అని చెప్పడాన్ని ఆనం ప్రస్తావించారు. పార్టీలో కీలక నేతగా, వైజాగ్ ఇన్‌ఛార్జ్‌గా పనిచేసిన వ్యక్తి అలా చెప్పడాన్ని ఎలా అర్థం చేసుకోవాలని ప్రశ్నించారు. విజయసాయిరెడ్డి స్కామ్ జరిగిందని ఒప్పుకున్నారంటే, వైసీపీ ప్రభుత్వంలోని ప్రతి నాయకుడికీ అందులో భాగం ఉన్నట్లేనని ఆయన స్పష్టం చేశారు. తమ ప్రభుత్వంలో తప్పు చేస్తే దండించడానికి చంద్రబాబు నాయుడు అనే హెడ్ మాస్టర్ బెత్తం పట్టుకుని ఉంటారని, అందుకే తాము తప్పులు చేయలేమని ఆనం అన్నారు. కానీ, వైసీపీ నేతలు మాత్రం ప్రజల సొమ్ముతో రాజభోగాలు అనుభవించారని మండిపడ్డారు. ప్రజలు ఎన్నికల్లో తిరస్కరించినా వైసీపీ నేతలు ఇంకా అబద్ధాలు చెబుతున్నారని, మాట్లాడే ముందు ఒక్కసారి మనస్సాక్షిని ప్రశ్నించుకోవాలని హితవు పలికారు. గత ప్రభుత్వంలో ముఖ్యమంత్రిగా ఉన్నందున ఈ ఆరోపణలన్నింటికీ జగన్‌మోహన్‌రెడ్డి సమాధానం చెప్పాల్సిన బాధ్యత ఉందని ఆనం వెంకటరమణారెడ్డి డిమాండ్ చేశారు.

## ఏపీలో ప్రస్తుతం అభివృద్ధి బాగుంది

- మొదటి పేజీ తరువాయి
పుట్టి పెరిగానని... అందుకు తనను అక్కడ పోటీ చేయమని అడిగారని... అయితే, తర్వాత చెబుతానని తాను వారికి చెప్పానని తెలిపారు. సుమన్ ఈరోజు గుంటూరులో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ పైవ్యాఖ్యలు చేశారు.

## భారత్ పై మరో 25 శాతం సుంకం విధించిన ట్రంప్

- మొదటి పేజీ తరువాయి
రష్యా నుంచి చమురు కొనుగోలును కొనసాగిస్తున్న భారత్‌పై అమెరికా కఠిన వైఖరి అవలంబించింది. భారతదేశం నుంచి వచ్చే దిగుమతులపై అదనంగా 25 శాతం టారిఫ్ (సుంకం) విధిస్తూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బుధవారం ఒక కార్యనిర్వాహక ఉత్తర్వుపై (ఎగ్జిక్యూటివ్ ఆర్డర్) సంతకం చేశారు. గత వారం ప్రకటించిన 25 శాతం సుంకానికి ఇది అదనం కావడం గమనార్హం. ఉక్రెయిన్‌పై సైనిక చర్య నేపథ్యంలో రష్యాపై విధించిన ఆంక్షలను మరింత బలోపేతం చేసేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు వైట్ హౌస్ ఒక ప్రకటనలో వెల్లడించింది. భారతదేశం ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా రష్యా నుంచి చమురును దిగుమతి చేసుకోవడం తమ జాతీయ భద్రతకు, విదేశాంగ విధానానికి ముప్పుగా పరిగణిస్తున్నట్లు అమెరికా పేర్కొంది. "అందువల్ల, వర్తించే చట్టాలకు అనుగుణంగా, యునైటెడ్ స్టేట్స్ కస్టమ్స్ భూభాగంలోకి దిగుమతి అయ్యే భారతీయ వస్తువులపై 25 శాతం అదనపు సుంకం విధించబడుతుంది" అని ఉత్తర్వులో స్పష్టం చేశారు. ఈ కొత్త సుంకాలు ఉత్తర్వుపై సంతకం చేసిన 21 రోజుల తర్వాత అమెరికాలోకి ప్రవేశించే అన్ని అర్హత కలిగిన భారతీయ వస్తువులపై అమల్లోకి వస్తాయి. అయితే, ఈ గడువుకు ముందే రవాణాలో ఉండి, సెప్టెంబర్ 17వ తేదీలోపు కస్టమ్స్ క్లియరెన్స్ పొందే సరుకులకు ఈ నిబంధనల నుంచి మినహాయింపు కల్పించారు. ఇప్పటికే ఉన్న సుంకాలను యథాతథంగా కొనసాగిస్తూ, ఈ కొత్త టారిఫ్‌లను అదనంగా విధించనున్నారు. ఈ ఉత్తర్వులకు లోబడి ఉన్న వస్తువులు కఠినమైన కస్టమ్స్ నిబంధనలను పాటించాల్సి ఉంటుంది. వాటిని అమెరికాలోని విదేశీ వాణిజ్య జోన్లలో 'ప్రివిలేజ్డ్ ఫారిన్ స్టేటస్' కింద మాత్రమే అనుమతిస్తారు. మారుతున్న పరిస్థితులు, ప్రభావిత దేశాల ప్రతిచర్యలు లేదా రష్యా, భారత్ విధానాలలో గణనీయమైన మార్పుల ఆధారంగా ఈ ఉత్తర్వును సవరించే అధికారాన్ని ట్రంప్ తన వద్దే ఉంచుకున్నారు. ఇదే సమయంలో, రష్యాతో ఇతర దేశాల చమురు వాణిజ్యాన్ని నిశితంగా గమనించాలని, అవసరమైతే ఇలాంటి చర్యలనే సిఫారసు చేయాలని వాణిజ్యం, విదేశాంగ, ట్రెజరీ వంటి కీలక విభాగాలను ట్రంప్ ఆదేశించారు.



పెన్ పవర్
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం। మన్యం। విజయనగరం। విశాఖపట్నం ।అనకాపల్లి। అల్లూరి జిల్లా

# దివ్యాంగులు, వృద్దులకు వారి ఇంటివద్దనే సరుకులు డీలర్లు అందించాలి

- ప్రజలకు అందిస్తున్న సేవలు నిర్ణీత సమయంలోగా అందజేయాలి
- ఆగస్టు 15 నుంచి కొత్త పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీకి అధికారుల సిద్ధం కావాలి
- రెవెన్యూ శాఖ సమీక్షలో జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, అనకాపల్లి, ఆగస్ట్ 06 :** ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సేవలు, సర్వీసు లు నిర్ణీత గడువులోగా అందించాలని జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ రెవిన్యూ అధికారులను ఆదేశించారు. సోమవారం పిజిఆర్ఎస్ కు వచ్చే అర్జీలను మంగళవారం తప్పక క్షేత్రస్థాయి పరి శీలన చేసి దరఖాస్తులను పెండింగ్ లేకుండా చూడాలని ఆదేశించారు. బుధవారం ఉదయం కలెక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో పి.జీ.ఆర్.ఎస్ అర్జీలు, అందరికీ ఇండ్లు, భూము ల క్రమబద్ధీకరణ, భూ సర్వే , కోర్టు కేసులు, అన్నదాత సుఖీభవ, రేషన్ పంపిణీ, మ్యుటేష న్లు, ఎపి సేవా సర్వీసులు, నీటితీరువా వసూ ళ్లు,ఇంటి స్థల దరఖాస్తుల పరిశీలన, తదితర అంశాలపై జాయింట్ కలెక్టర్ ఎం జాహ్నవి తో కలిసి రెవిన్యూ అధికారులతో జిల్లా కలెక్టరు సమీక్షా సమావేశం నిర్వహించారు.సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టరు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి.జి.ఆర్.ఎస్.) కార్యక్రమంలో ప్రజలు అందజేసిన అర్జీలను నిర్ణీత సమయంలోగా పరిష్కరించాలని, అర్జీలు పెండింగు లేకుండా చర్యలు తీసుకోవాలని, తీసుకున్న చర్యలు యొక్క ఎండార్సుమెంటు కాపీని అర్జీదారునికి అందించాలని తెలిపారు. సోమవారం పీజిఆర్ఎస్ కు అందే అర్జీలకు మంగళవారం నాడు క్షేత్ర పరిశీలన చేసి దరఖా స్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఆదేశించారు. అర్జీల పరిష్కారం, శాఖాపరంగా అందిస్తున్న సేవలకు సంబంధించి ప్రజాభిప్రా యం అనుకూలంగా ఉండేటట్లు పనిచేయాలని తెలిపారు. ప్రభుత్వ ఇంటి స్థలం కోసం వచ్చే ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి అర్హత లకు అనుగుణంగా అర్హులైన ప్రతి లబ్ధిదారుల ను యొక్క వివరాలు ఆన్లైన్లో ఎప్పటికప్పుడు అప్లోడ్ చేసి దరఖాస్తు దరఖాస్తులు పెండింగ్ కాకుండా చూడాలని అన్నారు. ఇప్పటివరకు అందిన దరఖాస్తులను ఈ వారం రోజుల్లోగా పరిశీలించాలని ఆదేశించారు. వివాదం లేని ఆక్రమిత ప్రభుత్వ భూములలో ఇంటి నిర్మాణం చేసి క్రమబద్ధీకరణతో కొరకు దరఖాస్తు చేసిన లబ్ధిదారులకు వివరాలను పరిశీలించి వెంటనే క్లోజ్ చేయాలని ఆదేశించారు. అన్నదాత సుఖీ భవ కోసం ఇంకా ఏమైనా దరఖాస్తులు పెండింగ్ గా ఉంటే దానికి గల కారణం పరిశీలించి ఆధార్ సీడింగ్ వంటి కార్యక్రమాలను పూర్తి చేసి రైతు లకు డబ్బులు పడేవిధంగా సహాయం అందిం చాలని అధికారులను ఆదేశించారు. రేషను షాపుల ద్వారా సరుకుల పంపిణీ కార్యక్రమం సక్రమంగా అమలు జరిగేలా పర్యవేక్షణ చేయా లని తెలిపారు. దివ్యాంగులు, వృద్దులకు వారి ఇంటివద్దనే సరుకులు డీలర్లు అందించాలని, వారికి పంపిణీ శతశాతం పూర్తిచేయాలన్నారు. నీటి తీరువా వసూళ్లు ఆగస్టు నాటికి పూర్తిచే యాలని అన్నారు. ఎ.పి.సేవా సర్వీసులు, మ్యుటేషన్లు, సర్వే తదితర అంశాలకు సంబంధించిన పెండింగు పనులను వెంటనే పూర్తిచేయాలని, నిర్ణీత కాలంలో సర్వీసులను ప్రజలకు అందించాలని తెలిపారు. భూ సర్వే పూర్తయిన గ్రామాల్లో కొత్త పట్టాదార్ పాస్ పుస్తకాలను ఆగస్టు 15 నుంచి పంపిణీకి అధికారులు అన్ని ఏర్పాట్లు చేయాలని అన్నారు. అదేవిధంగా ఆగస్టు 25 నుంచి కొత్త స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీకి చర్యలు చేపట్టాలని ఆదేశించారు.జాయింట్ కలెక్టర్ ఎం జాహ్నవి మాట్లాడుతూ పిజిఆర్ఎస్ కు వచ్చే ప్రతి దరఖాస్తును అధికారులు పరిశీలించాలని, బియాండ్ ఎస్ఎల్ఏ పరిధిలో లేకుండా చూ డాలని అన్నారు. ప్రభుత్వ ఇంటి స్థలం కోసం వచ్చే దరఖాస్తులు పరిశీలించి అర్హులను గుర్తిం చాలని అదేవిధంగా, అనర్హులు ఉన్నట్లయితే దానికి గల కారణాలను క్షుణ్ణంగా ఆన్లైన్లో నమోదు చేయాలని తెలిపారు. భూ సర్వే విభాగం అధికారులు లక్ష్యానికి అనుకూలం అనుకూలంగా పేర్కొన్న అన్ని గ్రామాల్లో గ్రామ బౌండరీ ఫిక్సేషన్ పనులు ప్రారంభించాలని పేర్కొన్నారు. తదుపరి సమావేశం నాటికి అన్ని రకాల రెవెన్యూ సేవలను లక్ష్యాలకు అనుగు ణంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి వై. సత్యనారాయణరావు, ఆర్.డి.ఒ షేక్ ఆయిషా,. జిల్లా సప్లయి అధికారి కె.ఎల్.ఎన్.మూర్తి, జిల్లా సర్వే అదికారి, ఎడ్డీసీలు, తహశీల్దార్లు, ఉప తహశీల్లార్లు, సర్వేయర్లు హాజరయ్యారు.



# జీవీఎంసీలో 10 మంది స్థాయి సంఘం సభ్యుల ఎన్నిక.

ఎన్నికల ఫలితాలను వెల్లడించిన జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్.





**విశాఖ దక్షిణం పెన్ పవర్ ఆగస్టు 6 :** మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ స్థాయి సంఘం సభ్యుల ఎన్నికలలో 10 మంది సభ్యులు ఎన్నికైనట్లు బుధవారం జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. బుధవారం జీవీఎంసీ ప్రధాన కార్యాలయం సమావేశ మందిరంలో జీవీఎంసీ స్థాయి సంఘం ఎన్నికలు ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు జీవీఎంసీ అదనపు కమిషనర్లు డి.వి.రమణమూర్తి, ఎస్.ఎస్. వర్మ పర్యవేక్షణలో నిర్వహించడం జరిగిందని ,తదుపరి ఓట్ల లెక్కింపు జరిపి ఫలితాలను ప్రకటించడమైనదని కమిషనర్ తెలిపారు. ఈ స్థాయి సంఘం ఎన్నికల్లో 20 మంది సభ్యులు పోటీలో పాల్గొనగా ,92 మంది కార్పొరేటర్లు తమ ఓటు హక్కును వినియోగిం చుకున్నారని తెలిపారు . ఈ పోటీలలో 10 మంది స్థాయి సంఘం సభ్యులుగా ఎన్నికైనట్లు కమిషనర్ తెలిపారు. నీలిమ కొణతాల 58 ఓట్లు, గంకల కవిత 57 ఓట్లు, దాడి వెంకట రామేశ్వరరావు 57 ఓట్లు, మొల్లి హేమలత 57 ఓట్లు, సేనాపతి వసంత 54 ఓట్లు, గేదెల (బంటుబిల్లి) లావణ్య 53 ఓట్లు, మాదంశెట్టి చినతల్లి 52 ఓట్లు, రాపర్తి త్రివేణి వరప్రసాద రావు 52 ఓట్లు , మొల్లి ముత్యాలు 51 ఓట్లు, సాడి పద్మావతి (పద్మా రెడ్డి)లకు 50 ఓట్లు పోలైనట్లు కమిషనర్ తెలిపారు . ఎన్నికలు ఫలితాలను వెల్లడించి ఎన్నికల్లో గెలుపొందిన వారికి కమిషనర్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎన్నికైన సభ్యులకు ఎన్నికల్లో గెలుపొందినట్లుగా ధ్రువీకరణ పత్రాలను జీవీఎంసీ కార్యదర్శి బి.వి.రమణ అందించి శుభాకాంక్షలు తెలిపారు.

# గైనకాలజిస్ట్, గుండె సంబంధిత వైద్య నిపుణులను నియమించాలి

ముంచంగిపుట్టు కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో వైద్య నిపుణులు లేక ఇబ్బంది పడుతున్న రోగులు.

డిసిహెచ్ఎస్ నీలవేణికు వినతి పత్రం సమర్పించిన సిపిఎం నేతలు

**ముంచంగిపుట్టు, పెన్ పవర్, ఆగస్టు 06.** మండల కేంద్రంలో గల సామాజిక ఆరోగ్య కేంద్రంలో గైనకాలజిస్ట్ తో పాటు గుండె సంబంధిత వైద్య నిపుణులను తక్షణమే నియామించాలని అల్లూరి జిల్లా డిసిహెచ్ఎస్ డాక్టర్ నీలవేణికు సిపిఎం మండల కార్యదర్శి కొర్రా త్రినాధ్, గిరిజన సంఘం మండల అద్యక్షుడు ఎంఎం శ్రీను వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు బుధవారం మాట్లాడుతూ.. మండల కేంద్రంలో గల సామాజిక ఆరోగ్య కేంద్రంలో పర్యటనకు వచ్చిన డిసిహెచ్ఎస్ నీలవేణి దృష్టికి తీసుకెళ్లామన్నారు. ఆసుపత్రిలో వచ్చే రోగులు ఎదుర్కొంటున్న సమస్య పరిష్కారం చేయాలని, ప్రతి రోజు ప్రసూతికి గర్భిణీలు ఆసుపత్రి లో వస్తున్నారని గైనికాలజిస్ట్ లేకపోవడంతో గర్భిణులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారు అన్నారు. అలాగే గుండె సంబంధిత రోగులు వస్తున్నారని గుండె వైద్య నిపుణులు లేకపోవడంతో రోగులు జిల్లా కేంద్రాల్లో ఉన్న ఆసుపత్రుల్లో వెళ్లాల్సిన తప్పని పరిస్థితులు ఏర్పడుతుందన్నారు. తక్షణమే గైనికాలజిస్టు, గుండె సంబంధిత వైద్య నిపుణుల అధికారులను నియమించాలన్నారు. అలాగే సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఖాళీగా ఉన్న ల్యాబ్ టెక్నిషియన్, పార్మసీస్టు స్టాఫ్ నర్సు పోస్టులు భర్తీ



చేయాలని విజ్ఞప్తి చేశామని వారు అన్నారు. వినతి పత్రాన్ని స్వీకరించిన డిసిహెచ్ఎస్ వైద్యధికారిణి నీలవేణి వైద్య సిబ్బంది పోస్టుల విషయం పై మాట్లాడుతూ ఖాళీగా ఉన్న వైద్య అధికారులు సిబ్బంది పోస్టులు భర్తీకై జిల్లా వైద్యాది అధికారుల దృష్టిలో తీసుకొని వెళ్లి సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తామని ఆమె హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిహెచ్సీ సూపరిండెంట్ గీతాంజలి వైద్య అధికారులు సురేశ్ ధరణి తో పాటు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# జాతీయ నులి పురుగుల నిర్మూలన దినం



- అధికారులకు దిశానిర్దేశం
- వైద్యుల సమక్షంలోనే ఆల్బెండజోల్ మాత్రలు వేయాలి
- చిన్నారుల ఆరోగ్యంపై దుష్పరిణామాలు చూపే నులిపురుగుల నివారణకు చర్యలు
- 12న జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని పక్కాగా నిర్వహించాలి
- అధికారులకు ఆదేశాలు జారీ చేసిన జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్టణం, ఆగస్టు 06 :** ఆగస్ట్ 12వ తేదీన జరిగే నులిపురుగుల(డీ వార్మింగ్ డే) నివారణ దినోత్సవంగా చిన్న పిల్లలకు అందించే ఆల్బెండోజల్ మాత్రలను వైద్యుల సమక్షంలోనే వేయాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆదేశించారు. అనుకోని రీతిలో రియాక్షన్స్ వచ్చిన క్రమంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆగస్టు 12వ తేదీన జాతీయ నులి పురుగుల నిర్మూల న దినం సందర్భంగా విశాఖపట్నం జిల్లాలో కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిం చాలని చెప్పారు. ఈ మేరకు బుధవారం సాయంత్రం కలెక్టరేట్ మీటింగు హాలులో జరిగిన కన్వర్జెన్స్ కమిటీ సమావేశంలో వివిధ అంశాలపై వైద్యులకు, ఇతర విభాగాల అధికారులకు దిశానిర్దేశం చేశారు. చిన్నారుల ఆరోగ్యంపై దుష్పరిణామాలు చూపే నులిపురుగుల నివారణకు చర్యలు తీసుకోవాలని సూచించా రు. అన్ని శాఖల అధికారులు సమన్వయం చేసుకొని కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని కలెక్టర్ నిర్దేశించారు. అంగన్వా డీ, ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల్లో చదివే 1-19 ఏళ్ల వయసు గల బాల, బాలికలకు, కళాశాలల్లో చదివే విద్యార్థులకు విధిగా ఆల్బెం డజోల్ మాత్రలు ఉచితంగా అందించాల ని చెప్పారు. పాఠశాలలు, కళాశాలల్లో కవర్ కాని పిల్లలను గుర్తించి ఆగస్టు 20వ తేదీన ప్రత్యేకం గా మాత్రలు పంపిణీ చేయాలని సూచించారు. 1-2 సంవత్సరాల పిల్లలకు అర మాత్రను నీటిలో కరిగించి వేయాలని, 2-3 సంవత్సరాల వయసు గల పిల్లలకు పూర్తి మాత్రను నీటిలో కరిగించి వేయాలని చెప్పారు. 3-19 సంవత్సరా ల వారు చప్పరించి వేసుకునేటట్లు చూడాలని పేర్కొన్నారు. మాత్రలను ఖాళీ కడుపుతో వేయ రాదని, మాత్రలను ఇంటికి ఎట్టి పరిస్థితుల్లోనూ ఇవ్వరాదని కలెక్టర్ స్పష్టం చేశారు. మధ్యాహ్నం భోజనం అయిన గంట తర్వాత వేయాలని, వైద్యుల సమక్షంలో ప్రక్రియ జరిగేలా చూసుకో వాలన్నారు. మెడికల్ కిట్లను, అంబులెన్స్ లను అందుబాటులో ఉంచుకోవాలని చెప్పారు. ఆల్బండజోల్ మాత్రల ద్వారా కలిగే ప్రయోజ నాలను తల్లిదండ్రులకు వివరించాలని, 12వ తేదీన అందుబాటులో లేని వారికి 20వ తేదీన ప్రత్యేకంగా అందించాలని ఆదేశించారు. అనం తరం సంబంధిత గోడ పత్రికను అధికారులతో కలిసి ఆవిష్కరించారు.

ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధి కారి డా. పి. జగదీశ్వర రావు, జిల్లా ఆర్.బి.ఎస్. కె. సమన్వయ కర్త డా.ఎన్.వి.సమత, ఎన్టీఆర్ వైద్య సేవా జిల్లా సమన్వయ కర్త డా.కె.అప్పా రావు, జిల్లా గణాంక అధికారి బి.వి.విజయల క్ష్మి, కేజీహెచ్ ఆర్ఎంవో, ఇతర విభాగాల జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# భూమి స్వాధీనంలో ఉన్న రైతులు ఆనందించేలా యాజమాన్య హక్కు పట్టాలు అందిస్తున్నామని భీమిలి ఎమ్మెల్యే గంటా





**భిమిలి పెన్ పవర్ ఆగస్టు 6 :** రాష్టానికే ఆదర్శంగా నిలిచేలా రామవరం, జీఎస్ అగ్రహారం గ్రామాల ల్యాండ్ పూలింగ్ చేశామని, భూమి స్వాధీనంలో ఉన్న రైతులు ఆనందించేలా యాజమాన్య హక్కు పట్టాలు అందిస్తున్నామని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. ఆనందపురం మండ లం రామవరం, జీఎస్ అగ్రహారంలలో లబ్ధిదా రులకు ఎల్.పి.ఓ.సి.లను అందజేసే కార్యక్ర మానికి బుధవారం ఆయన శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మాట్లా డుతూ ప్రభుత్వ ఇళ్ల పట్టాల అవసరాలకు మండలంలో 2 వేల నుంచి 3 వేల ఎకరాలు సేకరించాల్సి ఉందన్నారు. భూమి అనేది భావోద్వేగంతో ముడిపడిన అంశమని, ఎంఐజీ హౌసింగ్ కోసం రామవరం, జీఎస్ అగ్రహారం రైతులందరూ ఏకతాటిపైకి వచ్చి ల్యాండ్ పూలింగ్ కోసం మొత్తం 230 ఎకరాల భూము లివ్వడమనేది ప్రశంసనీయమన్నారు. వి.ఎం. ఆర్.డి.ఎ. లే అవుట్ వల్ల చుట్టు పక్కల భూముల ధరలు బాగా పెరుగుతాయని తెలిపారు. వైసీపీ హయంలో తంగుడిబిల్లిలో 700 ఎకరాల్లో తాగునీరు.. రోడ్లు.. కరెంట్.. హాస్పటల్.. డ్రైనేజ్.. వంటి కనీస మౌలిక వసతులు కల్పించకుండా, సెంటు భూముల్లో పిచ్చుక గూళ్ల లాంటి ఇళ్లు నిర్మించారని విమర్శించారు. విశాఖలో టీసీఎస్, కాగ్నిజెంట్, సత్వ వంటి అనేక ఐటీ పరిశ్రమలు రానున్నా యని, తర్లువాడలో 200 ఎకరాల్లో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు కానుందని వివరించారు. ఒక వైపు బీచ్, మరో వైపు నేషనల్ హైవే ఉన్నం దున భీమిలి పరిసరాలు శరవేగంతో అభివృద్ధి చెందుతున్నాయని చెప్పారు. ఎంవీపీ కాలనీ, సాగర్ నగర్ వంటి రెసిడెన్షియల్ శాటిలైట్ టౌన్ షిప్ లు మరిన్ని ఏర్పాటు చేయాల్సిన ఆవశ్య కత ఉందన్నారు. నియోజకవర్గం పరిధిలోని 7 ఇనాం గ్రామాల్లో రైతులు ఎదుర్కొంటున్న సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించాల్సిన అవసరముందని పేర్కొన్నారు.జిల్లా కలెక్టర్ హరేందిర ప్రసాద్ మాట్లాడుతూ ఆక్రమణలో ఉన్న వారికి కూడా పరిహారం ఇచ్చేలా ప్రభు త్వానికి లేఖ రాశామన్నారు. కార్యక్రమంలో వి.ఎం.ఆర్.డి.ఎ. కమిషనర్ విశ్వనాథన్, జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, ఆర్డీఓ కె. సంగీత్ మాధుర్, కాలుష్య నియంత్రణ మండలి సభ్యుడు పంచకర్ల నాగ సందీప్, రామవరం సర్పంచ్ ఎర్ర రాజు, కూటమి నాయకులు సుభాష్ చంద్రబోస్, కె. రామస్వామి నాయుడు, తాత్రాజు అప్పారావు, బి.ఆర్.బి. నాయుడు, శ్రీకాంత్ రాజు, గంట్రెడ్డి సోమినాయుడు, పాం డ్రంగి అప్పలరాజు, శాఖారి శ్రీనివాస్, బలిరెడ్డి మల్లికార్జునరావు, కసిరెడ్డి దామోద రరావు, కాళ్ల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

### టీడీపీలో చేరిన పాలవలస ఎంపీటీసీ శ్యామల

భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు సమక్షంలో పలువురు వైసీపీ నాయకులు టీడీపీలో చేరారు. పాలవలస ఎంపీటీసీ రౌతు శ్యామల, ఉప సర్పంచ్ చందక ఎల్లారావు, వార్డు సభ్యురాలు నిమ్మల లక్ష్మీ, రౌతు వెంకట్రావు, కంచుబోయిన తమ్మినాయుడు, రౌతు పెద వెంకట్రావు, పేడా శంకర్రావు, మామిడి ఉదయ్ శంకర్, రౌతు రమణ, మదపాడ శ్రీను, ఈగల అప్పలనాయుడు, ముద్దాడ సన్యాసిరా వు, కరకాన సత్తిబాబు, అలమండ రమణ తదితరులు టీడీపీ జెండా కప్పుకున్నారు.

## కేఎస్ఆర్ సంస్థ ద్వారా యువతకు ఉపాధి కల్పించాలి - మాజీ ఎంపి జీవీఎల్ సూచన



**గాజువాక పెన్ పవర్, ఆగస్టు 06:**పాత గాజువాక కేఎస్ఆర్ ఎంటర్ ప్రైజెస్ సంస్థ కార్యాలయాన్ని బిజేపి మాజీ ఎంపి జీవీఎల్ నరసింహారావు సందర్శించారు. సంస్థ ప్రొప్రైటర్ కరణంరెడ్డి నరసింగరావుకి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కేఎస్ఆర్ ఎంటర్ ప్రైజెస్ ఏర్పాటు చేయడం శుభపరిణామం అని అన్నారు. నరసింగరావు మాట్లాడుతూ జీవీఎల్ వంటి గొప్ప జాతీయ స్థాయి నాయకులు తమ విలువైన సమయాన్ని కేటాయించి ఆశీర్వదించినందుకు ధన్యవాదాలు తెలిపారు. సుయీ ధాగా లైఫ్ స్టైల్ రడీ మేడ్ గార్మెంట్స్ డైరెక్ట్ సెల్లింగ్ ద్వారా కొన్ని వేల మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని అన్నారు. ఆంధ్ర రాష్ట్రానికి డీలర్షిప్ తీసుకున్నామని తెలిపారు.కార్యక్రమంలో నాయకులు గూటూరు శంకరరావు,బొత్స దిలీప్,రంగనాయకులు,ఫణిశర్మ,నాగబాబు,కృష్ణారెడ్డి,మనోహర్ ,శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కార్యకర్తల ఆక్రందన ఇప్పటికైనను చెవినబెట్టండి

- కురుపాం కాంగ్రెస్ పార్టీ కో.ఆర్డినేటర్
- అడ్డాకుల చిన్నారావు డిమాండ్



**గుమ్మలక్ష్మీపురం ఆగస్టు 06.పెన్ పవర్.**రాష్ట్రం లో గల అంగన్వాడి కార్యకర్తలు తమకు ప్రభుత్వం అందజేసిన మొబైల్ లను మొబైల్ యాప్లను నిరసిస్తూ చేపట్టిన ఉద్యమానికి కాంగ్రెస్ పార్టీ అండగా నిలుస్తోందని కురుపాం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కో ఆర్డినేటర్ అడ్డాకుల చిన్నారావు ప్రకటించారు.ఈ మేరకు బుధవారం గుమ్మలక్ష్మీపురం మండల కేంద్రం లో విలేకరులతో ఆయన మాట్లాడుతూ.కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు అలవిగాని హామీలను మాపై గుప్పించి,తీరా అధికారం చేపట్టాక మమ్మల్ని శ్రమ దోపిడీకి గురి చేస్తోందని అంగన్వాడీ కార్యకర్తలు ఆవేదన వ్యక్తపరుస్తున్నారని వివరించారు.కాగా,సమయపాలన లేని బాధ్యతల నిర్వహణ,మొబైల్ యాప్లతో తప్పని తిప్పలు,వెరసి మితిమీరిన ఒత్తిడితో శారీరక,మానసిక ఆందోళన చెందక తప్పడం లేదంటూ వాపోతున్నట్లు ఆయన పేర్కొన్నారు.ప్రస్తుతం బహిరంగ మార్కెట్లో నిత్యవసర సరుకుల ధరలు ఆకాశానికి అంటుతున్నందున రూ.11వేల నెలసరి వేతనంతో పిల్లాపాపలతో మా కుటుంబాలను నెట్టుకు రావడం భారంగా ఉందని.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అందజేసే సంక్షేమ పథకాలు తమకునూ వర్తింప జేయక వేలకొద్ది మూలవేతనం(జీతం)అందుకుంటున్న(రెగ్యులర్)ఉద్యోగులుగా పరిగణిస్తూ,సంక్షేమానికి సైతం నోచుకోని బ్రతుకులను వీరు వెళ్ళదీస్తున్నట్లు విపులీకరించారు.అంగన్వాడీ కార్యకర్తల ఆక్రంధన ఇప్పటికైనను గుర్తెరిగి,కూటమి ప్రభుత్వం ఇచ్చిన ఎన్నికల హామీ మేరకు కార్యరూపం దాల్చేలా సత్వర చర్యలకు ఉపక్రమిస్తూ.ఆదుకోవాలని చిన్నారావు డిమాండ్ చేశారు.

## ఆర్థిక మోసాలపై అవగాహన...!

- మర్రిపాలెం ప్రభుత్వ మహిళ కళాశాలలో ప్రిన్సిపాల్ ఆధ్వర్యంలో...



**కొయ్యూరు, పెన్ పవర్ ఆగస్టు 6:** మండలంలోని మర్రిపాలెంప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల , నాలెడ్జ్ గ్రోత్ ఫౌండేషన్, గురుగ్రమ్, హర్యానా సంయుక్త అధ్వర్యంలో ఈ నెల 8 న ఫైనాన్షియల్ లిటరసీ అనే అంశం పై జాతీయ స్థాయి వెబినర్ నిర్వహించబడుతుంది. అని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.సుధ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ వెబినార్ లో నాలెడ్జ్ గ్రోత్ ఫౌండేషన్ ఆర్గనైజర్ కనిక గుప్త, ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు బి. శేఖర్ (కామర్స్ అధ్యాపకులు), డి.శ్రీనివాసరావు (ఎకనామిక్స్ అధ్యాపకులు), ఎన్. సంతోష్ భమి రెడ్డి, రీసెర్చ్ స్కాలర్ ఆంధ్రయూనివర్సిటీ, సెబీ వారు నిర్వహించే భవిష్యత్తు ఆర్థికాభివృద్ధి,ఆర్థిక మోసాలపై అవగాహన,ఆర్థిక ప్రణాళికపై ఆచరణాత్మక జ్ఞానం,పెట్టుబడిదారులకు అలాగే పారిశ్రామికవేత్తలకు చేయాల్సినవి చేయకూడనివి,పన్ను సంబంధిత పెట్టుబడి వ్యూహాలు,పదవీ విరమణకు సురక్షిత ప్రణాళిక, విషయాలపై అవగాహన కల్పించడం కోసం నాలెడ్జ్ గ్రోత్ ఫౌండేషన్ వారు పాల్గొంటున్నారు అని కళాశాల ప్రిన్సిపాల్ ఈ సందర్భంగా తెలియజేశారు.

# మహిళా విద్యకు అత్యున్నత సంస్థగా విశాఖ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల





- అటానమస్ తన స్వర్ణోత్సవాలను ఘనంగా
- ఉత్సవాలకు నాంది పలుకుతూ,స్వర్ణోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ

**విశాఖ దక్షిణం పెన్ పవర్, ఆగస్టు 6 :**విశాఖపట్నం నడిబొడ్డున మహిళా విద్యకు అత్యున్నత సంస్థగా పేరొందిన విశాఖ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల (అటానమస్) తన స్వర్ణోత్సవాలను ఘనంగా జరుపుకుంటోంది. ఈ ఉత్సవాలకు నాంది పలుకుతూ, స్వర్ణోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం, మరియు కొత్త పరిశ్రమ-సంబంధిత విద్యా కార్యక్రమాల ప్రారంభోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి విశాఖపట్నం దక్షిణ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ వంశీ కృష్ణ శ్రీనివాస్ గారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.1975లో కేవలం మూడు కోర్సులతో, కొద్దిపాటి విద్యార్థినులతో ప్రారంభమైన ఈ కళాశాల, గత 50 ఏళు ్లగా ఎంతోమంది మహిళలకు ఉన్నత విద్యను అందిస్తూ వస్తోంది. నేడు, ఇది 25 విభిన్న కోర్సులను అందిస్తూ, 2,000 మందికి పైగా విద్యార్థినుల విద్యా అవసరాలను తీరుస్తోంది. విద్యారంగంలో కళాశాల యొక్క అద్భుతమైన కృషికి గుర్తింపుగా, ఇటీవల %చీూూజ% నుండి %ూ%ం గ్రేడ్ లభించడమే కాకుండా, అటానమస్ హెూదా కూడా పొందింది. ఇది నిరంతర నాణ్యమైన విద్యకు నిదర్శనం.

'గతాన్ని గౌరవించుకుంటూ, వర్తమానాన్ని వేడుక చేసుకుంటూ, భవిష్యత్తు మహిళా విద్యకు వెలుగులు నింపేందుకు' నిర్వహించిన ఈ పోస్టర్ ఆవిష్కరణ వేడుకకు విద్యార్థులు, అధ్యాపకులు, ఇతర సిబ్బంది పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్. మంజుల గారు తన స్వాగత ఉపన్యాసంలో, గత ఐదు దశాబ్దాలుగా కళాశాల సాధించిన ప్రగతిని, ఎందరో మహిళలను శక్తిమంతులుగా తీర్చిదిద్దడంలో దాని పాత్రను వివరించారు.

ముఖ్య అతిథి శ్రీ వంశీ కృష్ణ శ్రీనివాస్ గారు తమ స్ఫూర్తిదాయక ప్రసంగంలో, బలమైన సమాజాన్ని, అభివృద్ధి చెందిన దేశాన్ని నిర్మించడంలో మహిళా విద్య కీలక పాత్ర పోషిస్తుందని నొక్కి చెప్పారు. విద్యకు తమ ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యతను పునరుద్ఘాటిస్తూ, కళాశాల అభివృద్ధికి తన పూర్తి సహాయ సహకారాలను అందిస్తానని హామీ ఇచ్చారు.అనంతరం వంశీ కృష్ణ శ్రీనివాస్ స్వర్ణోత్సవాల పోస్టర్ను ఆవిష్కరించి, ఉత్సవాలకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా, కళాశాల రెండు కొత్త అప్రెంటీస్షిప్-ఎనేబుల్డ్ డిగ్రీ ప్రోగ్రామ్లను ప్రారంభించింది: బి. కమ్ - బ్యాంకింగ్ %ు% ఫైనాన్స్ సర్వీసెస్ మరియు ఇన్సూరెన్స్) మరియు బిబిఏ లాజిస్టిక్స్. ఈ కోర్సులు విద్యార్థినులకు పరిశ్రమకు అవసర మైన నైపుణ్యాలను అందించి, వారు ఉద్యోగాని కి సిద్ధంగా ఉండేలా రూపొందించబడ్డాయి. అలాగే, 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించిన అడ్మిషన్ బ్రోచర్ను కూడా విడుదల చేసి, యువ మహిళలను ఈ విద్యా ప్రయాణంలో భాగం కావాల్సిందిగా ఆహ్వా నించారు.పెరుగుతున్న విద్యార్థినుల సంఖ్యకు అనుగుణంగా కొత్త తరగతి గదుల నిర్మాణానికి కళాశాల సిబ్బంది చేసిన విజ్ఞప్తికి వంశీ కృష్ణ శ్రీనివాస్ వెంటనే స్పందించి, కళాశాల ప్రాంగ ణంలోని నిర్మాణ స్థలాన్ని సందర్శించారు. అనంతరం, కళాశాల మౌలిక సదుపాయాల కల్పనకు తమ నిబద్ధతను చాటుతూ, ప్రాజె క్టుకు సంబంధించిన వివరణాత్మక అంచనాను సిద్ధం చేయాలని ఒక సివిల్ ఇంజనీర్ను సూచ నలు ఇచ్చారు

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి వంశీ కృష్ణ శ్రీనివాస్, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్. మంజుల , విశాఖ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి కె. విజయ, రూపా, కార్పొరేట ర్ శ సాదిక్, శివ ప్రసాద్ రెడ్డి, అధ్యాపకులు డా. టి.ఎం. నివేదిత, బి. సంతోషి అనుష, డా. ఆర్. కిరణ్మయి, డి. అరుణ పద్మ, డా. పి.ఎల్. శరణ్య, ఇతర అధ్యాపకులు, సిబ్బంది, మరి యు విద్యార్థినులు హాజరయ్యా రు.చివరగా, ముఖ్య అతిథి వంశీ కృష్ణ శ్రీనివాస్కి ప్రిన్సిపాల్ మరియు సిబ్బంది జ్ఞాపికను అందించి, వారి ప్రోత్సాహానికి కృతజ్ఞతలు తెలిపారు.

# ఎన్ హెచ్ 516ఈ ఆర్వోఎఫ్ఆర్ భూ నిర్వాసితులకు న్యాయం చేస్తాం.



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, ఆగస్టు 6:** జాతీయ రహదారి 516ఇ రోడ్డు నిర్మాణంలో పెదవలస నుండి చాపరాతిపాలెం వరకు రహదారి భూ సేకరణలో ఆర్వోఎఫ్ఆర్ భూములు కోల్పోతున్న రైతులకు న్యాయం చేస్తామని మండల తహశీల్దార్ హెచ్.అన్నాజీ రావు తెలియజేశారు.పాడేరు సబ్ కలెక్టర్ ఆదేశాల మేరకు మంగళవారం పెదవలసలో భూములు కోల్పోయే రైతులతో ఆయన సమావేశమయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ రహదారి నిర్మాణంలో భూ సేకరణలో ఆర్వోఎఫ్ఆర్ భూములు కోల్పోయే రైతులు ఆందోళన చెందే అవసరం లేదని చెప్పారు. బాధితుల అభిప్రాయాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. రైతులు కోరే విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ లకే బాలమజ్జి, మండల సర్వేయర్ శ్రీను, వీఆర్ఓ సత్యమణి పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాలలో ఐదు, తొమ్మిది మిగిలిన సీట్ల భర్తీ కి ఆహ్వానం

- కొయ్యూరు గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ నర్సింగరావు వెల్లడి



**కొయ్యూరు, పెన్ పవర్ ఆగస్టు 6 :** మండలంలోనికొయ్యూరు గిరిజన సంక్షేమ బాలుర గురుకుల పాఠశాలలో మిగిలిన సీట్ల కు దరఖాస్తు చేసుకోవచ్చని ప్రిన్సిపాల్ నరసింగరావు వైస్ ప్రిన్సిపాల్ మోహన్ కోరారు. బుధవారం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఐదవ తరగతిలో 27 సీట్లు, తొమ్మిదవ తరగతిలో ఆరు సీట్లు ఖాళీగా ఉన్నాయని వారు తెలిపారు. ఆసక్తి కలిగిన వారు పది రోజుల్లో దరఖాస్తు చేసుకోవచ్చని వారు తెలిపారు మరిన్ని వివరాలకు పాఠశాలను సంప్రదించాలని ఈ సందర్భంగా వారు తెలియజేశారు.

## కరాటే పోటీల్లో "గోల్డ్" ,"సిల్వర్" మెడల్స్ సాధించిన గిరిజన విద్యార్థి

- అభినందించిన హెచ్ఎం ఎస్. సంధ్య తోటి ఉపాధ్యాయులు






**కొయ్యూరు, పెన్ పవర్ ఆగస్టు 6:**మండలంలో పి.మాకవరం గిరిజన సంక్షేమ శాఖ బాలికల ఆశ్రమ పాఠశాలకు చెందిన కొర్ర గాయత్రి కరాటే పోటీల్లో గోల్డ్ , సిల్వర్ మెడల్స్ సాధించడం అభినందనీయమని పాఠశాల హెచ్ఎం ఎస్ సంధ్య, పేర్కొన్నారు. బుధవారం పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కరాటే పోటీల్లో గెలుపొందిన 5వ తరగతి విద్యార్థి కొర్ర గాయత్రి కి సర్టిఫికెట్లు అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా హెచ్ఎం సంధ్య మాట్లాడుతూ... కొయ్యూరు మండలం గరిమండ గ్రామానికి చెందిన కొర్ర గాయత్రి ఇటీవల విశాఖపట్నం యారాడ బీచ్ లో జరిగిన కరాటి పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి కాటా ఈవెంట్ (ఏ )లో గోల్డ్ మెడల్, కాటఈవెంట్ కమిటీ( బీ)లో సిల్వర్ మెడల్ సాధించినట్లు తెలిపారు. అతి చిన్న వయసులోనే కరాటి పోటీల్లో గోల్డ్ మేడల్ సిల్వర్ మెడల్ సాధించి. గిరిజన ప్రాంతానికి కొయ్యూరు మండలానికి ముఖ్యంగా ఈ మాకవరం బాలికల ఆశ్రమ పాఠశాలకు మంచి గుర్తింపు తీసుకొచ్చారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల పిఈటి పద్మ, హిందీ ఉపాధ్యాయురాలు పి శ్రీదేవి, లక్ష్మీదేవి, సుజాత, శ్యామల వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు పాఠశాల సిబ్బంది గాయత్రిని అభినందనలతో ముంచెత్తారు

# దేశీయ విత్తనాలతో రాఖీలు తయారు చేద్దాం





- ఒక్కసారి వాడి వదిలేసే ప్లాస్టిక్ వద్దే వద్దు
- పర్యావరణహితంగా జీవించుదాం
- వృక్షాబంధన్ కార్యక్రమం చేద్దాం.
- జెవి రత్నం, వ్యవస్థాపక కార్యదర్శి, గ్రీన్ క్లైమేట్ టీమ్ ఎన్జీవో

**భిమిలి,పెన్ పవర్, ఆగస్టు 6** :దేశీయ విత్తనాలతో రాఖీలు తయారు చేయడం చాలా తేలిక పని, పర్యావరణానికి మేలు చే స్తుందని గ్రీన్ క్లైమేట్ టీమ్ ఎన్జీవో వ్యవస్థాపక కార్యదర్శి జెవి రత్నం పేర్కొన్నారు. బుధవారం ఉదయం విశాఖ ఆటోమేటివ్ దగ్గర ఉన్న అక్షరా పబ్లిక్ స్కూల్లో, మిధిలాపూర్ లోని గ్లోబల్ స్కూ ల్లో, మారికవలస వద్ద ఉన్న ఇంటిల్లి విద్యాసం స్థలలో ఆంధ్రప్రదేశ్ కాలుష్యంత్రణ మండలి నేతృత్వంలో, గ్రీన్ క్లైమేట్ టీమ్ ఎన్జీవో ఆధ్వ ర్యంలో దేశీయ విత్తనాలతో రాఖీలు తయారు చేయించారు. ఆయా కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మనం ఇంట్లో వినియోగించే మెంతులు, ధనియాలు, జీలకర్ర, ఆవాలు, పప్పులు, పెసలు, మినుములు, మినప గుళ్ళు, మనకు అందుబాటులో లభించే పక్షులు గూళ్ళు పెట్టుకునే చెట్ల విత్తనాలు, ఔషధ గుణాలు కలిగిన మొక్కల విత్తనాలు, పండ్ల జాతి చెట్ల విత్తనాలు వినియోగించి రాఖీలు తయారు చేయవచ్చు అని వివరించారు. మనకు కావలసిన, పక్షులు, వన్యప్రాణులు, చెట్లు, దేవుళ్ళ ఆకృతల ఇమేజెస్ మనకు అనువైన సైజులో తీసుకుని జిగురుతో విత్తనా లను దలసరి పేపర్ మీద అంటించడం ద్వారా రాఖీ తయారు చేయవచ్చని అన్నారు. పెద్ద పెద్ద రాఖీలను తయారు చేసి వందల ఏళ్ల నాటి మహావృక్షాలకు కట్టడం ద్వారా వృక్షాబంధన్ కార్యక్రమం నిర్వహించి మహా వృక్షాలను అడవులను సమస్త జీవరాసిని కాపాడుకోవా లని ప్రజానికానికి అవగాహన కల్పించడం అవసరం అన్నారు. ఒకసారి వాడి వదిలేసే ప్లాస్టిక్ తో తయారుచేసిన రాఖీలు వినియోగిం చవద్దని కోరారు.అక్షర విద్యా సంస్థలో నిర్వహిం చిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సునీత, గ్రూప్ విచార సంస్థలు నిర్వహించిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ లలిత, మారికవలస లోని ఇంటెల్లి విద్యాసంస్థలు నిర్వహించిన కార్యక్రమంలో అనిత పలువురు ఉపాధ్యాయులు, పాల్గొని రాఖీలు తయారు చేశారు. యాక్షన్ ఎయిడ్ కర్ణాటక సంస్థ ఫెసిలిటేటర్ ఐ కృష్ణ కుమారి, గ్రీన్ క్లైమేట్ టీం ఎన్జీవో కోఆర్డినేటర్ జె రాజేశ్వరి ఇతరులు పాల్గొన్నారు.

## బియ్యం తూకాల్లో తేడాలోస్తే సహించేది లేదు.

- జీకే వీధి మండల తహశీల్దార్ అన్నాజీరావు.





**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, ఆగస్టు 6**:ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పేదలకు అందిస్తున్న బియ్యం పంపిణీ సక్రమంగా చేయాలని మండల తహశీల్దార్ హెచ్.అన్నాజీరావు అన్నారు. మంగళవారం దారకొండ,సీలేరు డి.ఆర్ డిపోలను ఆయన తనిఖీ చేశారు.నెలారంబం నుండి లబ్ధిదారులకు పంపిణీ చేసే రేషన్ బియ్యం తూకల్లో తేడాలు రాకుండా చూసుకోవాలన్నారు.60 సంవత్సరాలు దాటిన వయోవృద్ధులకు ఇంటి వద్దకే బియ్యం పంపిణీ చేయాలని ఆదేశించారు.రేషన్ కార్డుదారులకు ఈ కేవైసీ త్వరత గతిన పూర్తి చేయాలని ఆదేశించారు.అనంతరం దుప్పులవాడ గ్రామ సచివాలయాన్ని సందర్శించి పలు రికార్డులను పరిశీలించారు.పీ పోర్ సర్వే, పెండింగ్ మ్యుటేషన్లు పూర్తి చేయాలని ఆదేశించారు. సచివాలయ సిబ్బంది సమయపాలన పాటించి నిబద్ధదతో పౌర సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ లకే బాలమజ్జి, మండల సర్వేయర్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## వంచుల గ్రామంలో వితంతువులకు పింఛన్ పంపిణీ





**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, ఆగస్ట్ 6:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం వంచుల గ్రామ పంచాయతీలో బుధవారం వితంతువుల పింఛన్ల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. స్థానిక సర్పంచ్ వనపల కాసులమ్మ ఆధ్వర్యంలో టీడీపీ మండల అధ్యక్షులు పొత్తూరు కొండలరావు ఇతర కూటమినేతల సమక్షంలో నిర్వహించబడిన ఈ కార్యక్రమంలో, వితంతువులకు ఒక్కొక్కరికి రూ.4000 చొప్పున పింఛనులు అందజేయడమైంది.ఈ సందర్భంగా మాట్లాడిన కొండలరావు, "గత ప్రభుత్వాలలో కనిపించని విధంగా, భర్త మరణించిన వెంటనే భార్యకు పింఛను మంజూరు చేయడం కూటమి ప్రభుత్వం తీసుకున్న శుభపరినామకర నిర్ణయం" అని పేర్కొన్నారు. ఈ విధానం వల్ల వితంతువులకు ఆర్థికంగా కొంత భరోసా లభిస్తుందని అభిప్రాయపడ్డారు.ఈ సందర్భంగా గ్రామస్థులు ఈ నిర్ణయం పట్ల హర్షాతిరేకాలను వ్యక్తం చేశారు. జనసేన పార్టీ పంచాయతీ అధ్యక్షుడు మధుకుమార్, టీడీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు అరడ గాబ్రియేల్ మాట్లాడుతూ, "ఇటువంటి నిర్ణయాలు గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న వితంతువుల కుటుంబాలకు ఆర్థిక భద్రత కల్పించి, భవిష్యత్తుకు ఆశాభరోసా ఇస్తాయి" అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చల్లంగి శ్రీధర్, జనసేన పార్టీ ఉపాధ్యక్షులు గుండ్ల రఘువంశి,అరడ కోటేశ్వరరావు (సోషల్ మీడియా ఇంచార్జ్),వనపల ఈశ్వరరావు (యూత్ అధ్యక్షులు),ముర్ల కోటేశ్వరరావు (టీడీపీ యువత అధ్యక్షులు),ముర్ల భూపతి,శివ (యూనిట్ ఇంచార్జీ సెక్రటరీ) వైసిపి నాయకులు లొంజా గణపతి, అరడ సత్తిబాబు,గంగరాజు, వార్డు సభ్యులు, పిసా కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి సాధ్యం...!

- అభివృద్ధి,సంక్షేమంప్రభుత్వానికిరెండు కళ్ళు...



**కొయ్యూరు, పెన్ పవర్ ఆగస్టు 6:** కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి సంక్షేమం సాధ్యం అవుతుందని టిడిపి మండల ప్రధానకార్యదర్శి తోట దొరబాబు అన్నారు. బుధవారం మండలంలోని
పాడేరు నియోజకవర్గ ఇంచార్జి మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి ఆదేశాల మేరకు మండలంలొని రత్నం పేట పంచాయతీలో కూటమి ప్రభుత్వం అందిస్తున్న సూపర్ 6 పథకం ద్వారా పెన్షన్.తల్లికి వందనం. అన్నదాత సుఖీభవ ఆగస్టు 15 న మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అభివృద్ధి సంక్షేమం కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమాన్ని మండల ప్రధాన కార్యదర్శి తోట దొరబాబు ఆధ్వర్యంలోనిర్వహించడంజరిగింది.ఈకార్యక్రమంలోస్థానిక మాజీ సర్పంచ్ లింగేటి శంకర్రావు. బూత్ ఇంచార్జి కారెం శ్రీ సత్య. కో క్లస్టర్ పాడి వెంకటేష్ . నుకాలమ్మ. నక్క కొండబాబు గ్రామస్తులు మహిళలు పాల్గొన్నారు

## కాపుల అభ్యున్నతికి నిధులు కేటాయించాలి



- రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న కాపులంతా ఐక్యంగా పని చేశారన్నారు.
- ఈడబ్ల్యూఎస్ లో 5 శాతం రిజర్వేషన్ అమలు చేయాలి
- ప్రభుత్వానికి లేఖ రాసిన ఏపీ కాపు అభివృద్ధి సంక్షేమ సంఘం

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం, ఆగస్టు 6** :ఆంధ్రప్రదేశ్లో 18 శాతంగా ఉన్న కాపుల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం పదివేల కోట్లు కేటాయించి కాపుల అభివృద్ధి సంక్షేమానికి ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టి ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ కాపు అభివృద్ధి సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆరేటి ప్రకాష్ కోరారు. విశాఖ పౌర గ్రంథాలయంలో బుధవారం ఆయన విలేకరుల తో మాట్లాడారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటు లో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న కాపులంతా ఐక్యంగా పని చేశారన్నారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పిలుపుతో సామాజిక వర్గమంతా ఒక్కతాటిపైకి వచ్చి పని చేశారన్నారు. అలాంటి కాపులను అన్ని విధాలుగా ఆదుకోవాల్సిన బాధ్యత ఉందని సూచించారు. ఈడబ్ల్యూఎస్ లో 5 శాతం రిజర్వేషన్ ను పక్కాగా అమలు చేయాలని గతంలో చంద్రబాబు గారు పాస్ చేసిన యాక్ట్ 14/19 అమలు చేస్తూ జారీ చేసిన %+ూ% 45/19 తక్షణమే అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. పీ4 పథకంలో కాపుల సంక్షేమానికి పాటు పడాలన్నారు. జనగణన, కులగణనలో కాపుల వాస్తవ పరిస్థితిని పరిగణనలోకి తీసు కుని సహాయ సహకారాలు అందించా లన్నారు. జనరల్ సెక్రటరీ బి.ఎన్.మూర్తి మాట్లాడుతూ శ్రీకృష్ణ దేవరాయలు జయంతి వర్ధంతులను రాష్ట్ర ప్రభుత్వ కార్యక్రమాలుగా చేపట్టాలన్నా రు. కాపులు ఆర్థికంగా, రాజకీయంగా ఎదిగేలా సహకారం అందించాలని విన్నవించారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ రాశారు.
ఈ కార్యక్రమంలో కాపు నాయకులు కె.వి.వి. ఎస్. సత్యనారాయణ, గొల్లకోట సుబ్బారావు, బి.రామజోగి పాల్గొన్నారు.

## ఇంచార్జ్ ఏవో అనిల్ ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం




**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, ఆగస్ట్ 6:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం సపర్ల, గాలికొండ గ్రామాలలో ఇన్చార్జి ఏవో అనిల్ రాజు ఆధ్వర్యంలో రైతు సదస్సు మరియు పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్త డి.వెంకటేష్ ప్రకృతి వ్యవసాయ సంస్థ ఇంచార్జ్ జి ఆనందరావు పాల్గొని రైతులకు వ్యవసాయ సూచనలు చేశారు. పంటలకు బీమా చేయించుకోవాలని, కౌలు రైతులు హక్కు కార్డును కలిగి ఉండాలని తెలిపారు. పంటలకు వచ్చే చీడపీడల నివారణ గురించి వివరించారు .ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా ఏజెన్సీ యువగళం జీపు జాత.






- ఘనంగా నిర్వహిస్తున్న, ఆదివాసి వారోత్సవాలు.
- ఆదివాసీ గిరిజన సంఘం హుకుంపేట మండలకమిటి
- సన్యాసం పాలెం, మరియు హుకుంపేట
- ముఖ్య అతిథిగా హాజరైన ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర కార్యదర్శి కిల్లో సురేంద్ర

**హుకుంపేట పెన్ పవర్ ఆగస్టు 6.**యువ గళం ఏజెన్సీ జీప్ జాత సన్యాసం పాలెం చేరిన సందర్భంగా సన్యాసం పాలెంలో ప్రపంచ ఆదివాసుల దినోత్సవం. పురస్కరించుకుని ఆదివాసీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో సన్యాసం పాలెం గ్రామంలో గిరిజన సంఘం జండా ఆవిష్కరణ కార్యక్రమంలో ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిల్లోసురేంద్ర, యువగళం జీప్ జాత రథసారధులు ఎస్, ధర్మాన్న పడల్ ముఖ్య అతిథిగా హాజరైయారు అడ్డుమండ చర్పంచ్ గుమ్మ శ్యాం సుందర్ జండా ఆవిష్కరణ చేసి అనంతరం జరిగిన సమావేశంలో ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిల్లోసురేంద్ర యువగళం జీప్ జాత రథసారధులు ఎస్, ధర్మాన్న పడల్ మాట్లాడుతూ

ఆగస్టు 9 తేదీన ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఏజెన్సీలో వందశాతం ఉద్యోగ ఉపాద్యాయ నియామక చట్టం పై స్వస్తమైన ప్రకటన చెయ్యాలని డిమాండ్ చేశారు

ఆదివాసీ హక్కులు చట్టాలు రక్షణకు

జివో నంబర్ 3 స్థానంలో ఏజెన్సీలో వందశాతం ఉద్యోగ ఉపాద్యాయ నియామక చట్టం చెయ్యాలని ఏజెన్సీ స్పెషల్ డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చెయ్యాలి మెగా డీఎస్సీ నుండి ఏజెన్సీ పోస్టులు మినహాయింపు చెయ్యాలని డిమాండ్ చేస్తూ అలాగే వారం పాటు గ్రామ గ్రామాన వారోత్సవాలు విజయవంతం చెయ్యాలని
ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిల్లోసురేంద్ర పిలుపూ నిచ్చారు

యువ గళం ముగింపు సందర్భంగా ఆగస్టు 8 తేదీన పాడేరులో జరిగే మహాధర్నా కు వందలాది ఆదివాసీలు పాల్గొని విజయవంతం చెయ్యాలని పిలుపిచ్చారు ఈ కార్యక్రమంలో ఆదివాసీ గిరిజన సంఘం మండల కార్యదర్శి టీ. కృష్ణారావు మండల నాయకులకు కే అప్పారావు, అప్పలకొండ పడల్ తదితరులు పాల్గొన్నారు

## మరణించిన శిశువుతో బస్సులో ప్రయాణించిన తల్లికి పరామర్శ

- గిరి జన జాగృతి సమన్వయ సమితి
- చిన్న అగ్రహారం గ్రామంలో బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ముర్ల వెంకటరమణ



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్,ఆగస్టు 6:**అల్లూరి సీతారామరాజు జిల్లా జీకేవీధి మండలంలోని చిన్న అగ్రహారం గ్రామానికి చెందిన వంతల లక్ష్మి అనే గిరిజన మహిళ గత శనివారం పాపను జన్మనిచ్చింది.అయితే శిశువు ఆరోగ్య పరిస్థితి విషమించడంతో జీకేవీధి ఆసుపత్రి, ఆపై చింతపల్లి, అనంతరం నర్సీపట్నం ఆసుపత్రులకి తరలించారు. కానీ అన్ని ప్రయత్నాలు విఫలమై బిడ్డ మరణించింది.
ఆపదలో మానవతా దృష్టితో ఎవరూ అండగా లేకపోవడం, శవాన్ని బైక్ పై తరలించాల్సిన పరిస్థితి రావడం హృదయవిదారక ఘటనగా నిలిచింది. ఈ సంఘటన పత్రికల్లో వెలుగులోకి రావడంతో గిరిజనుల సమస్యలపై చురుకుగా స్పందించే గిరి జనజాగృతి సమన్వయ సమితి అధ్యక్షుడు ముర్ల వెంకటరమణ, రాష్ట్ర కాంగ్రెస్ ఎస్టీ సెల్ చైర్మన్ రీమల నవ భరత్ తదితరులు ఆ కుటుంబాన్ని పరామర్శించారు.ఈ సందర్భంగా ముర్ల వెంకటరమణ మాట్లాడుతూ "ఆ తల్లిని చూసిన క్షణమే గుండె బరువైంది. ముఖంలో రక్తహీనత, శరీరానికి శ్రమ.. అన్నీ స్పష్టంగా కనిపించాయి. అనాథల్లా బిక్కుబిక్కుమంటూ తిండి లేక, నిద్ర లేక నర్సీపట్నం ఆసుపత్రిలో గడిపిన రాత్రి.. కన్నవారికి కన్నీటి ఘడియలు. తెల్లవారగానే మృత శిశువును దాచుకొని బస్సులో భయంతో ప్రయాణించాల్సిన పరిస్థితి వారికి వచ్చిందంటే చాలా బాధాకరం.అలాగే, "ఇలాంటి దారుణ పరిస్థితుల్లో కనీసం ఆ తల్లికి పూర్తిగా వైద్యం అందించాల్సిన అవసరం ఉంది. వైద్యశాఖ, స్థానిక అధికారులు బాధ్యతగా వ్యవహరించాలి. ఆదివాసీలకు ఆసరాగా నిలిచేలా నిబంధనలను బలోపేతం చేయాలి. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలి" అని కోరారు. ప్రాంత ప్రజలతో పాటు, అధికారులు, ప్రజాప్రతినిధులు సమాజం పట్ల బాధ్యతతో స్పందించాలని, నిరక్షరాస్యులు, మారుమూల వాసులైన గిరిజనులకు కనీసం అత్యవసర పరిస్థితుల్లో సాయం అందేలా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

## జనసేన విస్తృత పర్యటన.



**అరకులోయ పెన్ పవర్ 7:**అల్లూరి సీతారామరాజు జిల్లా అరకువేల్లి మండలం లోతేరు పంచాయితీ వివిధ గ్రామాలలో జనసైనికులు బుధవారం విస్తృత పర్యటనలు చేశారు. విశాఖ ఉమ్మడి జిల్లా కార్యనిర్వాహక సభ్యుడు సమర్ధి. రఘునాథ్ మాట్లాడుతూ ప్రతి పంచాయతీలో బూత్ కమిటీలను ఏర్పాటు చేస్తున్నామని అలాగే వారిని గుర్తించి మండల కమిటీలో కూడా స్థానం కల్పిస్తామని. జనసేన పార్టీ సిద్ధాంతాన్ని ప్రతి యొక్క గిరిజన యువత గ్రామాలలో తెలియపరచాలని మనమందరము సమిష్టిగా కృషిచేసి జనసేన పార్టీ బలోపేతానికి శ్రీకారం చుట్టాలని రాజకీయానికి అతీతంగా పనిచే యాలని. జనసేన పార్టీలో కష్టబడిన వారికి పార్టీ ఎప్పుడు గుర్తింపచేస్తుందని దీన్ని మనం అందరం గ్రహించి పార్టీ కోసం ముందుకు సాగాలని యువత నీ ఉద్దేశించి మాట్లాడారు. 27 గ్రామాలు కలిగిన లోతేరు పంచాయతీకి ఏ గ్రామానికి ఎలాంటి సమస్యలు ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి విశాఖ జిల్లా జనసేన రూరల్. సంయుక్త కార్యదర్శి. బంగురు.రామదాస్. ఉమ్మడి విశాఖ జిల్లా జనసేన రూరల్ సంయుక్తకార్యదర్శి. కోనేడి లక్ష్మణరావు. పరదాని సురేష్. జనసేన ఎంపీటీసీ. నైయనా సత్తిబాబు. మండల జనసేన నాయకులు. ముత్యం ప్రసాద్. డుంబ్రిగూడ మండల జనసేన ఉపాధ్యక్షులు కోనేడి చిన్నారావు. కిల్లో అర్జున్. అరకు వేలి మండలం మాజీ ఉప సర్పంచ్. ఇల్లు సత్యానందం. లోతేరు పంచాయతీ జనసేన నాయకులు తాంగుల.రవి,తాంగుల బిస్నాద్, కిల్లో శ్రీనాద్,కో గేశ్వరరావు,ప్రసాద్ యూత్ మెంబర్లు తదితరులు పాల్గొన్నారు

# కృష్ణ దేవి పేట, మునసల రోడ్డు మరమ్మతులు చేపట్టాలి...!

- సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి పోట్టిక సత్యనారాయణ



**కొయ్యూరు, పెన్ పవర్ ఆగస్టు 6:**మండలంలో అంతాడపంచాయతీ పరిధిలో గల మారుమూల గిరిజన గ్రామాలకు ప్రధాన రహదారి అయిన కృష్ణ దేవి పేట , మునసల రోడ్డు అధ్వాన స్థితికి చేరడంతో ప్రయాణికులు గిరిజనులు తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్నారని భారత కమ్యూనిస్టు పార్టీ అల్లూరి జిల్లా కార్యదర్శి పోట్టిక సత్యనారాయణ తెలిపారు. అంతాడ పంచాయతీ పరిధిలో పరదేశిపాకల ,కొ త్తవీధి ,బంగారంపేట, రాజుపేట, బలుసు కూరపాకల, అంతాడ ,ఎద్దు మామిడి, రాతిమామిడి, సింగధార ,గంపరాయి, దేకు రాయి, గరడ ,దోమల గొంది, టెంకల పనుకు, పారికేల, పిట్టగరడా మునసల, తదితర గ్రామాల ప్రజలు నిత్యం ఈ రహదారిపై ప్రయాణాలు కొనసాగిస్తుంటారు అయితే గర్భిణీలు, అనారోగ్యం బారిన పడిన రోగులు గొలుగొండ మండలం ఏఎల్ పురంలో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లేందుకు నరకం చూస్తున్నారన్నారు. గోతులు మయం కావడంతో వాహనాలు వెళ్లేందుకు కూడా అనేక ఇబ్బందులు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పాలకులకు అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా కనీసం గుంతలు అయినా కప్పటం లేదని విమర్శించారు. గత సంక్రాంతికి గుంతలు లేని రహదారులుగా రాష్ట్రమంతా అభివృద్ధి చేస్తామని ప్రకటించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట ఎక్కడ నిలబెట్టుకున్నారని ప్రశ్నించారు. ఈ గోతులు రహదారిలో వెళ్లేటప్పుడు అనేక ప్రమాదాలు సంభవిస్తూ కాళ్లు చేతులు విరగ్గొట్టుకున్న సంఘటనలు కోకొల్లలుగా జరుగుతున్నాయని తెలిపారు. ఇప్పటికైనా అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి గిరిజన ప్రాంతానికి ప్రధాన రహదారి అయిన పాత కృష్ణ దేవి పేట మునసల రహదారిని మరమతులైన చేపట్టి గిరిజన ప్రజల ఇబ్బందులను తొలగించాలని లేకుంటే గిరిజన ప్రాంత ప్రజలతో భారీ ఎత్తున ఆందోళన చేపట్టేందుకు సిద్ధమవుతామని ఈ సందర్భంగా పొట్టిక సత్యనారాయణ తెలిపారు.

# గోపాలపట్నం రైల్వే స్టేషన్ వద్ద , ఆటో టాక్సీ స్టాండ్ ప్రారంభం





**క్రైమ్ బ్యూరో, పెన్ పవర్,విశాఖపట్నం, ఆగస్టు 6 :**విశాఖ పశ్చిమ నియోజకవర్గం పరిధి బుధవా రం మధ్యానం 1.45 గం లకు, కమిషనర్ ఆఫ్ పోలీస్ మరియు అదనపు జిల్లా మెజిస్ట్రేట్ డా. శంకబ్రత బాగ్చి డివిజనల్ రైల్వే మేనేజర్, లోహిత్ బోర్వా ఐ.ఆర్.టి .ఎస్. కలసి గోపాలప ట్నం రైల్వే స్టేషన్ వద్ద , నూతనంగా ఏర్పాటు చేయబడిన " ఆటో టాక్సీ స్టాండ్ " ను ప్రారంబిం చారు . ఈ కార్యక్రమం ప్రారంభోత్సవం అనంత రం వక్తలు మాట్లాడుచు రైల్వే ప్రయా ణీకుల భద్రత మరియు సౌకర్య వంతమైన, నిర్ణీత ధర లతో వారి గమ్యానికి చేరవేయడమే లక్ష్యంగా 24 %శ% 7 పర్యవేక్షణలో , ఆటో స్టాండ్ లో ఆటో లకు అమర్చిన జిపిఎస్ అనుసంధా నం ద్వారా ప్రయాణీకుల భద్రతను పర్యవేక్షించే విదంగా ఏర్పాట్లు చేసినట్లు చెప్పినారు. అంతే కాక ఆటో స్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన సి.సి. కెమెరాల ద్వారా ప్రయాణీకులకు పూర్తి భద్రత అందించ నున్నట్లు తెలియపరిచారు. " ఆటో టాక్సీ స్టాండ్ " ఏర్పాటుకు సహకరించిన దాత లు, కంటైనర్ ఏర్పాటుకు సహకరించిన ఆలివ్ సతీష్ గారిని, మరియు ఫర్నిచర్ సహకరిం చిన సోనోవిజన్, విశాఖపట్నం మేనేజర్ గోపాల్ గారిని, డా. శంకబ్రత బాగ్చి మరియు లోహిత్ బోర్వా ఐ ఆర్.టి ఎస్ సత్కరించి ,వారికి యొక్క సేవ తత్పరతను కొనియాడారు . ఈ కార్యక్రమంలో డి . మేరి ప్రశాంతి, ఐ . పి. ఎస్., డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్, లా అండ్ ఆర్డర్ జోన్ %-××%, కె. ప్రవీణ్ కుమార్,ఏ డి.సి.పి ( ట్రాఫిక్ ) విశాఖపట్నం, ఎ. బి. పృథ్వి తేజ, అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్, వెస్ట్ సబ్ డివిజన్, విశాఖపట్నం మరియు గోపాలప ట్నం స్టేషన్ హౌస్ ఆఫీసర్, ఎ న్ వి ప్రభాకర రావు వారి సిబ్బంది, ట్రాఫిక్ అధికారులు, సిబ్బంది మరియు రైల్వే పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# అక్వా రైతులుకు వ్యాపార నిర్వహణను మరింత సులభతరం





**జిల్లాలో రొయ్యలు, చేపల ఉత్పత్తిని పెంచుటకు చర్యలు కలెక్టర్ విజయ క్రిష్ణన్**

**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ అనకాపల్లి ఆగస్టు 6 :**జిల్లాలో చేపల పెంపకన్ని మరియు ఉత్పత్తిని ప్రోత్సహించటకు తగు చర్యలు తీసుకోవాలని అధికారులు కలెక్టర్ అదేశించారు బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో చేపల పెంపకం (అక్వా జోనేషన్ ) పై మాత్సశాఖ, వ్యవసాయ, నీటిపారుదల, కాలుష్య నియంత్రణ మండలి శాఖల తో కలెక్టర్ ఆద్యక్షతన జిల్లా స్థాయి కమిటీ సమావేశ జరిగింది. ఈ సమావేశంలో జిల్లాలో రాంబిల్లి, ఎస్ రాయవరం పాయకరా వుపేట మండలాల్లో సుమారు 172.68 ఎకరాల నాన్-అక్వా జోనేషన్ భూమిని అక్వా జోనేషన్ గా (చేపల పెంపకం ప్రాంతముగా) మార్చేం దుకు ఈ కమిటీలో అనుమతి మంజూరు చేసారు. కలెక్టర్ మాట్లాడుతూ ఈ నిర్ణయం ద్వారా జిల్లాలో అక్వా రైతులుకు మరియు స్థానిక అక్వా రైతులుకు వ్యాపార నిర్వహణను మరింత సులభతరం అవుతుందన్నారు, జిల్లా లో అక్వాకల్చర్ రంగ అభివృద్ధికి చెందుతుంద న్నారు. జిల్లాలో పర్యావరణాన్ని పరిరక్షించడం తో పాటు, చేపలు, రొయ్యలు ఉత్పత్తిని పెంచ డం మరియు రైతుల ఆదాయాన్ని మెరుగుపర చడం మరియు విద్యుత్ సబ్సిడీ, అనుమతుల కోసం దరఖాస్తు ప్రక్రియలో సులభతరం వంటి ప్రయోజనాలను అక్వా రైతులు పొందుతారని కలెక్టర్ పేర్కొన్నారు

ఈ సమావేశంలో జిల్లా మత్స్యశాఖ అధికారి జిల్లా జి. విజయ, ప్రగతిశీల మత్స్యకారుడు వి. గోపాల్ కృష్ణ, జిల్లా వ్యవసాయ అధికారి మోహన్ రావు, పర్యావరణ కాలుష్య నియంత్ర ణ మండలి కార్యనిర్వాహక ఇంజనీర్ ముకుం దారావు ,ఇతర కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# తల్లిపాలతో పిల్లలకు సంపూర్ణ ఆరోగ్యం



**నర్సీపట్నం, పెన్ పవర్ (ఆగష్టే 06) :**తల్లి ముర్రిపాలతో బిడ్డలకు సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని ఐసిడిఎస్ జిల్లా ప్రాజెక్ట్ అధికారిణి ఎన్. సూర్యలక్ష్మి అన్నారు. నర్సీపట్నంలోని ఐసిడిఎస్ ప్రాజెక్ట్ కార్యాలయంలో బుధవారం ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ జీవి.రమణ ఆధ్వర్యంలో అంతర్జాతీయ తల్లి పాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యతిథిగా జడ్పిటిసి సభ్యురాలు సుకల రమణమ్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తల్లి ముర్రుపాలలో ఉండే పోషకాలు, తల్లి పాలు ఇవ్వడం వల్ల బిడ్డకు తల్లికి కలిగే లాభాలను తెలిపారు. తల్లిపాలతో పిల్లలకు సంపూర్ణ ఆరోగ్యమని, బిడ్డ పుట్టిన వెంటనే తల్లి పాలుపట్టాలని, తల్లి పాలలో రోగనిరోధక శక్తి అధికంగా ఉండి తల్లిబిడ్డకు సంపూర్ణ ఆరోగ్యం ఇస్తుందని తెలిపారు. తల్లి తీసుకోవలసిన ఆహార నియమాలను తెలియజేశారు. అనంతరం జడ్పిటిసి సభ్యులు సుకల రమణమ్మ చేతులమీదుగా గర్భిణులకు సీమంతాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్స్ రామలక్ష్మి , సరోజిని , అప్పలనరస, రమణమ్మ , సత్యవతి, అంగన్వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# సింహాచలం రైల్వే స్టేషన్లో ఆటో, టాక్సీ స్టాండ్ ప్రారంభించిన సీపీ






**గోపాలపట్నం, పెన్ పవర్, ఆగస్టు 6 :** సింహాచలం, రైల్వే స్టేషన్లో ఆటో, టాక్సీ స్టాండ్ను గోపాలపట్నం పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎన్.వి.ప్రభాకర రావు మరియు ఎస్సై అప్పలనాయుడు ఆధ్వర్యంలో విశాఖ పోలీసు కమిషనర్ మరియు అదనపు జిల్లా మెజిస్ట్రేట్ డా.శంకబ్రత బాగ్చి, డివిజనల్ రైల్వే మేనేజర్ లోహిత్ బోర్వా కలసి గోపాలపట్నం రైల్వే స్టేషన్లో నూతనంగా ప్రారంబించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి, ఆటో, టాక్సీ చెక్ పోస్ట్ ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం సిపి, ఐ.ఆర్.టి.ఎస్ వక్తలు మాట్లాడుతూ రైల్వే ప్రయాణీకుల భద్రత మరియు సౌకర్యవంతమైన, నిర్ణీత ధరలతో వారి గమ్యానికి చేరవేయడమే లక్ష్యంగా 24 %శ% 7 పర్యవేక్షణలో ఆటో స్టాండ్లో ఆటోలకు జిపిఎస్ అమర్చిన అనుసంధానం ద్వారా ప్రయాణీకుల భద్రతను పర్యవేక్షించే విధంగా ఏర్పాట్లు చేసినట్లు మరియు ఆటో స్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల ద్వారా ప్రయాణీకులకు పూర్తి భద్రత అందించనున్నట్లు తెలియజేశారు. ఆటో టాక్సీ స్టాండ్ ఏర్పాటుకు సహకరించిన దాతలు, కంటైనర్ ఏర్పాటుకు సహకరించిన ఆలివ్ సతీష్ ని, మరియు ఫర్నిచర్ సహకరించిన సోనోవిజన్, విశాఖపట్నం మేనేజర్ గోపాల్ ని, సిపి డా.శంకబ్రత బాగ్చి మరియు డిఆర్ఎం లోహిత్ బోర్వా సత్కరించి, వారి సేవ తత్పరతను కొనియాడారు. ఈ కార్యక్రమంలో లా అండ్ ఆర్డర్ జోన్%-%2, డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ డి.మేరి ప్రశాంతి, ట్రాఫిక్ ఏడిసిపి కె. ప్రవీణ్ కుమార్, వెస్ట్ డివిజన్, అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ ఏ.బి.పృథ్వి తేజ మరియు గోపాలపట్నం స్టేషన్ హౌస్ ఆఫీసర్, ఎన్.వి. ప్రభాకర రావు, సిబ్బంది, ట్రాఫిక్ అధికారులు, సిబ్బంది మరియు రైల్వే పోలీస్ అధికారులు పలువురు పాల్గొన్నారు.





# కాఫీ తోటల రైతుల ఆవేదన.."నష్టపరిహారం తర్వాతే రోడ్డువిస్తరణకు అనుమతి"





**గూడెం కొత్తవీధి,పెన్ పవర్,ఆగస్ట్ 6:**నేషనల్ హైవే 516ఇ రోడ్డు నిర్మాణం ప్రాజెక్టు కారణంగా కాఫీ తోటలు కోల్పోతున్న రైతుల ఆవేదన పెరుగుతోంది. ఈ నేపథ్యంలో అల్లూరి సీతారామరాజు జిల్లా, గూడెం కొత్తవీధి మండల తహసీల్దారు హెచ్ అన్నారావు సమక్షంలో పెదవలస గ్రామ పంచాయతీలో రైతులతో ప్రత్యేక సమావేశం నిర్వహించబడింది.ఈ సమావేశంలో తహసీల్దారు మాట్లాడుతూ "రోడ్డు విస్తరణకు ఇరువైపులా ఉన్న ఆర్ఓఎఫ్ఆర్ పట్టా పాస్‌పుస్తకాలు కలిగిన అర్హులైన రైతులకు తప్పకుండా నష్టపరిహారం అందించబడుతుంది. కాఫీ, మిరియాలు, నిమ్మ, కమల, జాపర వంటి ప్లాంటేషన్ మొక్కలకూ తగిన పరిహారం లభిస్తుంది.మానవజాతి మొక్కలు మినహా ప్లాంటేషన్ భూమికి పరిపూర్ణంగా నష్టపరిహారం చెల్లించబడుతుంది," అని హామీ ఇచ్చారు.అయితే, సమావేశంలో పాల్గొన్న రైతులు తమ వేదనను వెల్లగక్కారు. "గతంలో రంపుల ఘాటీ రోడ్డు పూర్తి చేసినా, అక్కడి రైతులకు నష్టపరిహారం ఇప్పటికీ ఇవ్వలేదు. అదే మళ్లీ పెదవలస నుండి చాపరతిపాలెం వరకు జరగకుండా చూడాలి. నష్టపరిహారం చెల్లించిన తర్వాతే రోడ్డు పనులకు అనుమతి ఇస్తాం," అని తేల్చిచెప్పారు.రైతులు ప్రభుత్వం తాము మభ్యపడుతున్నట్టు ఆరోపిస్తూ"గతంలో అధికారులు మాటలతో మభ్యపెట్టారు. మళ్లీ అదే జరిగితే మాకు న్యాయం దక్కదు," అని పేర్కొన్నారు. తగిన న్యాయం జరిగే వరకు ఏ కార్యాచరణకూ మేము మద్దతు ఇవ్వం అంటూ స్పష్టం చేశారు.ఈ సమావేశంలో
గ్రామ సర్పంచ్ పి. వంశీకృష్ణ,ఎంపీటీసీ వైస్ ఎంపీపీ సప్పగడ్డ ఆనంద్,పెసా ఉపాధ్యక్షులు గడుతూరి జయరాం,పలువురు రైతులు, నాయకులు, గ్రామ సచివాలయ సిబ్బంది
పాల్గొన్నారు."హైవే రోడ్డు విస్తరణ పేరుతో ఆదివాసీ గిరిజన రైతులు కాఫీ తోటలను కోల్పోవడం అన్యాయం. నష్టపరిహారంతో పాటు మాకు జీవనాధార భద్రత కల్పించాలి," అని రైతులు జిల్లా కలెక్టర్ ని, మండల తహసీల్దార్ ని పత్రికా ప్రకటన ద్వారా కోరుతున్నారు.

# పెన్షనర్ల జీవితం కోసం కేంద్రం తక్షణ చర్యలు

- ఈపీఎస్-95 పెన్షనర్ల సమస్యలపై కేంద్ర మంత్రి మాన్సుఖ్ మాండవ్యా తో భేటీ ఎం.పీ.భరత్
- విశాఖలో మార్షల్ ఆర్ట్స్ ఎక్సలెన్స్ సెంటర్ కోసం ప్రతిపాదన

**స్టాఫ్ రిపోర్టర్,పెన్ పవర్, విశాఖపట్నం, ఆగస్టు 6 :**ఈపీఎస్-95 పెన్షనర్ల దీర్ఘకాలిక సమస్యలను తెలియజేయడానికి కేంద్రానికి విశాఖపట్నం ఎంపీ మతుకుమిల్లి భరత్ కేంద్ర మంత్రి మన సుఖ్ మాండవ్యాని కలిశారు.. ఈ సందర్భంగా పెన్షన్ లబ్ధిదారుల సమస్యలను ఆయనకు నివేదించారు.విశాఖపట్నంలోని ప్రభుత్వ రంగ సంస్థలు పి.ఎస్.యు.ఎస్. ప్రైవేట్ రంగాల నుంచి పదవీ విరమణ చేసిన వేల మంది ఉద్యోగులు తక్కువ పెన్షన్‌తో జీవితాన్ని కొనసాగిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. పెన్షన్ మొత్తం పెంపు, చెల్లింపుల వేగవంతం అంశాల ను మంత్రికి వివరించి, పెన్షనర్ల జీవితం కోసం కేంద్రం తక్షణ చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.ఈ విషయంపై కేంద్ర మంత్రి సాను కూలంగా స్పందించారు ఈ.పీ.ఎస్ పెన్షనర్లకు కనీస పెన్షన్ నిర్ణయంపై కేంద్రం త్వరలో కీలక ప్రకటన చేస్తుందన్న హామీ ఇచ్చారు.అదనంగా, రాబోయే ఖేలో ఇండియా మార్షల్ ఆర్ట్స్ గేమ్స్ నేపథ్యంలో, విశాఖపట్నం లో మార్షల్ ఆర్ట్స్ ఎక్సలెన్స్ సెంటర్ ఏర్పాటు కోసం అధికారికంగా ప్రతిపాదనను సమర్పించి నట్లు భరత్ తెలిపారు.

ఈ సెంటర్ ద్వారా యువ అథ్లెట్లకు అత్యాధుని క శిక్షణా సదుపాయాలు లభించనున్నాయి. ఈ మార్గంలో విశాఖను క్రీడా కేంద్రంగా అభివృద్ధి చేయడమే లక్ష్యమని ఆయన తెలిపారు.



# హెూంగార్డు కుటుంబానికి ఆర్థిక సహాయం

**అందజేసిన జిల్లా ఎస్పీ**

**అనకాపల్లి, పెన్ పవర్, ఆగస్టు 6 :** జిల్లాకు చెందిన హెూంగార్డు జనపాల అప్పలనాయుడు, నర్సీపట్నం రూరల్ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తూ అనారోగ్యంతో మృతి చెందారు. ఈ నేపథ్యంలో అతని భార్య జనపాల సత్యవతికి అనకాపల్లి మరియు అల్లూరి సీతారామరాజు జిల్లాలలో విధులు నిర్వహిస్తున్న హెూంగార్డులు స్వచ్ఛందంగా అందించిన ఒక రోజు డ్యూటీ అలవెన్స్ రూ.3 లక్షల 78వేల, 430ల నగదు చెక్కును అందజేశారు. ఈ చెక్కును అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా తన కార్యాలయంలో జనపాల సత్యవతికు అధికారికంగా అందించారు. హెూంగార్డులు విధి నిర్వహణలో మృతి చెందిన లేదా పదవీ విరమణ పొందిన వారి కుటుంబాలను ఆర్థికంగా ఆదుకునేందుకు హెూంగార్డులంతా తమ ఒక రోజు డ్యూటీ అలవెన్స్‌ను విరాళంగా అందించే మంచి ఆచారం పాటిస్తున్నారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ టి.రమేష్ ఇతర అధికారులు పాల్గొన్నారు.



## గంజాయిని పట్టుకున్న గోపాలపట్నం ఎస్సై అప్పలనాయుడు



**గోపాలపట్నం, పెన్ పవర్, ఆగస్టు 6 :** స్థానిక గోపాలపట్నం పోలీస్ స్టేషన్ సబ్ ఇన్‌స్పెక్టర్ అప్పలనాయుడుకి, గంజాయి అక్రమ రవాణా జరుగుతున్నదని వచ్చిన విశ్వసనీయ సమాచారంతో నేపథ్యంలో ఆగస్ట్ 6 బుధవారం తన సిబ్బందితో కలిసి, గోపాలపట్నం, విద్యానగర్ ఆదిత్య కాలేజీ వెనకాల రోడ్, స్మశాన వాటిక సమీపంలో తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో తమిళనాడు రాష్ట్రానికి చెందిన ఇద్దరు వ్యక్తులైన అశోక మరియు ప్రభాకర్ వద్ద వున్న రెండు బ్యాగులను తనిఖీ చేయగా అందులో మొత్తం 10 కిలోల గంజాయి ఉన్నట్లు గుర్తించారు. వెంటనే వారిని అదుపులోకి తీసుకుని, వారి వద్ద ఉన్న గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. తర్వాత ఈ ఘటనను గోపాలపట్నం పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ ఎన్.వి.ప్రభాకర్ కి అప్పగించారు. ఆయన ఆదేశాలతో కేసు నమోదు చేసి, నిందితులిద్దరని అరెస్ట్ చేసి, రిమాండ్ కోసం గౌరవ న్యాయస్థానంలో హాజరు పరిచినట్లు తెలియజేశారు.

## అంగరంగ వైభముగా స్వామివారి నిత్య కల్యాణం





**సింహాచలం, పెన్ పవర్, ఆగస్టు 6 :** ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం ప్రముఖ పుణ్యక్షేత్రముగా విరాజిల్లుతున్న సింహాచలం శ్రీ వరాహలక్ష్మీ నరసింహ స్వామివారి నిత్య కల్యాణం అత్యంత వైభవంగా జరిగింది. ఆర్జిత సేవల్లో భాగంగా అర్చక స్వాములు ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని ఉభయ దేవేరులతో మండపంలో అధిష్టింపజేశారు. నిత్య కళ్యాణములో పాల్గొన్న భక్తుల, గోత్రనామాలతో సంకల్పం చెప్పి పాంచరాత్రాగమశాస్త్రం విధానంలో విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనాలతో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కంకణధారణ, నూతన యజ్ఞోపవీత సమర్పణ, జీలకర్ర, బెల్లం, మాంగళ్య ధారణ, తలంబ్రాల ప్రక్రియలను కమనీయంగా జరిపించారు. మంత్రపుష్పం, మంగళాశాసనాల తర్వాత భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, స్వామివారి ప్రసాదాలను అందజేశారు. అనంతరముస్వామివారి అంతరాలయ దర్శనం కల్పించారు.

## శ్రీ స్వామివారి అన్నదానానికి లక్ష, 25 వేలు విరాళం



**సింహాచలం, పెన్ పవర్, ఆగస్టు 6 :** శ్రీ వరాహలక్ష్మీ నృసింహస్వామివారి దేవస్థానం, సింహాచలంలో హైదరాబాద్ బంజరాహిల్స్‌కు చెందిన కె.సుబ్బారెడ్డి శ్రీ స్వామివారి నిత్య అన్నప్రసాద నిధికి తన భక్తిపూర్వక సమర్పణగా రూ.లక్ష, 25 వేలు విరాళంగా చెక్కు రూపంలో అందించారు. ఈ విరాళాన్ని ఆలయ ప్రోటోకాల్ పర్యవేక్షణ అధికారి కె.వెంకటేశ్వరరావుకి దాత స్వయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సహాయకులు సూర్యనారాయణ కూడా పాల్గొన్నారు. విరాళం అందించిన దాతకు స్వామివారి దర్శనం, అనంతరం ఆలయ వేద పండితులచే వేదాశీర్వచనం ఇవ్వబడింది. అనంతరం ఆలయ పర్యవేక్షణాధికారి త్రిమూర్తులు దాతను శేషవస్త్రంతో సత్కరించి, స్వామివారి ప్రసాదాలను అందజేశారు. భక్తుల ఉదారమైన దాతృత్వం ఆలయ, నిత్య అన్న ప్రసాద వితరణకు ఎంతగానో తోడ్పడుతోందని దేవస్థానం అధికారులు ఈ సందర్భంగా తెలిపారు.

## ఒడిశా కు దాసుడు బృందం



**అప్పన్న సన్నిధిలో ప్రత్యేక పూజలు, భక్తులకు ప్రసాద వితరణ**

**సింహాచలం, పెన్ పవర్, ఆగస్టు 6 :** ఒడిస్సాకు చెందిన వనమాలిక్ దాస్ (దాసుడు బాబు బృందం) బుధవారం తిరిగి ప్రయాణమైంది. ప్రతి ఏటా మూడు నెలల పాటు సింహగిరిపై ఉండి ఆ సిరిలోలికించే సింహాద్రినాథుడిని సేవించుకోవడం ఆనవాయితీగా వస్తుంది. ప్రతి రోజు వివిధ రకాల ఫల, పుష్ప శీతలాదులు స్వామికి సమర్పించి పూజలు చేస్తారు. అలాగే పలు ఆర్జిత సేవల్లో కూడా తన బృందంతో కలిసి భాగస్వాములు అయ్యారు. ఈ ఏడాది తన కార్యక్రమాలు పూర్తిచేసుకుని బుధవారం తిరిగి ఒడిస్సాకు బయలుదేరి వెళ్తున్నారు. ఈ సందర్భంగా సింహాద్రినాథుడు సన్నిధిలో అమ్మవారి సన్నిధిలో దాసుడుబాబు తన బృందంతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. సింహాచలం దేవస్థానం ధర్మకర్తల మండలి మాజీ సభ్యులు, ప్రత్యేక ఆహ్వానితులు, జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు సింహాద్రినాథుడును దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే దాసుడుబాబు తోనూ పలు అంశాలపై చర్చించి, ఆయన ఆశీస్సులు స్వీకరించారు. ఈ సందర్భంగా దాసుడు సేవలను గంట్ల శ్రీను బాబు అభినందించారు.

## షెడ్యూల్డ్ ప్రాంత ఉద్యోగ నియామకాలచట్టం చేయాలి:ఆదివాసీ జెఏసి



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, ఆగస్టు 6:** షెడ్యూల్డ్ ప్రాంత ఉద్యోగ నియామకాలచట్టం చేయాలని ప్రపంచంలో అందరికన్నా ముందు ప్రపంచ ఆదివాసీ దినోత్సవం మారేడుమిల్లిలో ఆంధ్ర ప్రదేశ్ ఆదివాసీ జెఏసి ఆధ్వర్యంలో జరుగుతుందని ఆంధ్ర ప్రదేశ్ ఆదివాసీ జెఏసి రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ఆరక నీరకంఠం,కొండగొర్రి ధర్మరావు,ఉపాధ్యక్షులు మొడియం శ్రీనివాస్,మొట్టడం రాజబాబు,బంగారు వెంకటేశ్వరరావు,తెల్లం శేఖర్, ప్రధాన కార్యదర్శి ముఖి శేషాద్రి,కేంద్ర కమిటీ సభ్యుడు మడవి నెహ్రూ, రాష్ట్ర కోర్ కమిటీ సభ్యుడు కంగాల శ్రీనివాస్,అల్లూరి సీతా రామరాజు జిల్లా చైర్మన్ రామరావుదొర,రంపచోడవరం డివిజన్ చైర్మన్ పి.కామరాజు తెలిపారు.షెడ్యూల్డ్ ప్రాంతంలో శత శాతం ఉద్యోగాలు కల్పించే జిఓ నెం 3 ని సుప్రీంకోర్టు రద్దు చేసిన విషయం తెలిసిందే.శత శాతం ఉద్యోగాలు కల్పించక పోతే ఆదివాసీలు తీవ్రంగా నష్టపోతారని గత ప్రభుత్వం హయాం నుండి ఆదివాసీలు నిరసన తెలుపుతుంటే ఎన్నికల ముందు అరకు, కరుపాం ఎన్నికల సభలో తెదేపా జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు హామీ ఇవ్వడం జరిగిందని,ఎన్నికల తర్వాత కూటమి ప్రభుత్వం నిర్వహించిన రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ రివ్యూలో మరొక్కసారి చంద్రబాబునాయుడు ఏజెన్సీ ఉద్యోగాలు స్థానిక ఆదివాసీలకేనని ప్రకటించడం శుభసూచకంగా ఆదివాసీలు భావించారు,కానీ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావించిన మెగా డిఎస్సీ నోటిఫికేషన్ లో ఆదివాసీలకు శతశాతం కేటాయించడం మాని ఆరు శాతం మాత్రమే కేటాయించడంతో ఆదివాసీలు తీవ్రంగా నష్టపోవడం జరిగింది.ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ జెఏసి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వంతో పలు దపాలు చర్చలు జరిపి జిఓ కాబట్టి రద్దు చేయడం జరిగిందని,జిఓ వద్దని ,ఆ స్థానంలో షెడ్యూల్డ్ ప్రాంత ఉద్యోగ నియామకాల చట్టం చేయాలని షెడ్యూల్డ్ ప్రాంత నియామకాల చట్టం డ్రాఫ్ట్ చేసి రాష్ట్ర ప్రభుత్వానికి అందించడం జరిగిందని,దానికి అనుగుణంగా చట్టం గిరిజన సలహా మండలి ద్వారా చేయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుని కోరడం జరిగిందని,ఈ నెల 9 వ తారీఖున ప్రపంచ ఆదివాసీ దినోత్సవంలో పాల్గొనే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు షెడ్యూల్డ్ ప్రాంత నియామకాల చట్టం చేస్తామని హామీ ఇస్తారనే ఆశాభావంతో ఒక రోజు ముందుగానే ఆంధ్ర ప్రదేశ్ ఆదివాసీ జెఏసి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆదివాసీలతో ప్రపంచ ఆదివాసీ దినోత్సవం మారేడుమిల్లిలో జరుపుతున్నామని,ఆ కార్యక్రమం విజయవంతం చేయాలని ఆదివాసీ కర్షక, కార్మిక,ఉద్యోగ,ఉపాధ్యాయ,విద్యార్థి,యువత,మహిళలు,యావత్ ఆదివాసీలు పాలుతాగే పసిపాప నుండి పండు ముసలి వరకు హాజరు కావాలని కోరారు.

## భూమిని అమ్మితే తప్ప బకాయిలు తీర్చలేనని భూమిని అటాచ్ మెంట్ నుంచి తప్పించాలి

**జూట్ మిల్లు సమస్యకు త్వరితగతిన పరిష్కారం**

**యాజమాన్య, కార్మిక సంఘాల ప్రతినిధులతో గంటా**

**భీమిలి, పెన్ పవర్, ఆగస్టు 6 :** చిట్టివలస జూట్ మిల్లు కార్మికుల పీఎఫ్ బకాయిలు విషయంలో ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు తెలిపారు. ఎం.వి.పి. కాలనీలోని నివాసంలో యాజమాన్య, కార్మిక సంఘ ప్రతిని ధులు, అధికారులతో బుధవారం ఆయన సమావేశమయ్యారు. సీనియారిటీని అను సరించి పెన్షన్ వస్తుందన్నారు. ఫిక్స్ డ్ డిపాజిట్లు, ఇతర బకాయిలు చెల్లించడానికి యాజమాన్యం సిద్ధంగా ఉందని జూట్ మిల్లు యాజమాన్యం తరపున బజోరియా ఎమ్మెల్యేకు తెలియజేశారు. మిల్లు భూముల విలువతో పోల్చుకుంటే కార్మికులకు చెల్లించాల్సింది తక్కు వని ఆయన చెప్పారు. బకాయిల మొత్తాన్ని లెక్క గట్టి దానికి రెండు రెట్లు విలువైన భూమిని హామీగా ఉంచుకుని.మిగతా భూమిని అటాచ్ మెంట్ నుంచి తప్పించాలని కోరారు. భూమిని అమ్మితే తప్ప బకాయిలు తీర్చలేనని, తన ఆర్థిక పరిస్థితిని అర్థం చేసుకోవాలన్నారు. ఈ ప్రతిపాదనపై కార్మికులతో చర్చించి శనివారానికి తమ అభిప్రాయాలను చెబుతామని ఎమ్మెల్యే కు కార్మిక సంఘాల ప్రతినిధులు తెలియజేశా రు. పీఎఫ్ అంశంపై రీజనల్ పీఎఫ్ కమిషనర్ అవినాష్ కుమార్ మాట్లాడుతూ బకాయిలకు మించిన డబ్బు ఖాతాలో ఉందని స్పష్టతనిచ్చా రు.

ఈ సమావేశంలో జాయింట్ లేబర్ కమిషనర్ రామారావు, యాజమాన్యం తరపున బజో రియా, లలిత్, రామ్ కుమార్, కార్మిక సంఘాల తరపున ఏఐటీయూసీ నుంచి పడాల రమణ, రామ పైడి, టీఎన్ టీయూసీ నుంచి నరవ రామారావు, గోడి అచ్చారావు, మద్దాల వెంకట గురుమూర్తి, కార్మిక కాంగ్రెస్ సంఘం తరపున మునకల ఆదినారాయణ, దల్లి అప్పలరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## క్షేత్రస్థాయిలో పి ఫోర్ సర్వేను పరిశీలించిన ఎంపీడీవో



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, ఆగస్టు 6:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం ఎంపీడీవో ఉమామహేశ్వరరావు బుధవారం క్షేత్రస్థాయిలో పి ఫోర్ సర్వే నిర్వహణను రింతాడా పంచాయతీ సచివాలయం టు పరిధిలోని ఏబులం కట్టు వీధి గ్రామంలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రెండు రోజులలో సర్వేను పూర్తి చేయాలని సూచించారని కావున క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్నామని అన్నారు. మండలంలో 11925 హౌస్ హెూల్డ్స్ ఉన్నాయని బుధవారం మరియు గురువారం ఈ రెండు రోజులు సర్వేను పూర్తి చేయాలని తెలిపారు. కావున సచివాలయం సిబ్బంది సర్వేను వేగవంతం చేయాలని సూచించారు.ం

## 11వ వార్డు పార్వతినగర్ లో "సుపరిపాలన తొలి అడుగు"



**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం ఆగస్టు 5 :** 11 వ వార్డ్ ఇంచార్జ్ అచ్యుత్ రావు, వార్డ్ అధ్యక్షులు ముగడ రాజారావు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విశాఖ తూర్పు నియోజకవర్గం శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు,టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఒమ్మి సన్యాసి రావు,వెలగపూడి ప్రతాప్ రుద్ర,పాల్గొన్నారు. కార్యక్రమంలో ప్రతి ఇంటికి వెళ్లి కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పాలనపై ప్రజల నుండి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు,అలాగే ప్రజల సమస్యలు యాప్ ద్వారా నమోదు చేసి ఇంటింటికి కరపత్రాలను పంచారు,కార్యక్రమం లో వార్డ్ కార్యదర్శి నాయుడు,గాడి సత్యం.నాయకులుఅప్పారావు,శ్రీను సత్యనారాయణ, ఆదినారాయణ రాజు,సాయి. అప్పలనాయుడు.ఏడువాకు సన్యాసిరావు,చిన్నారావు,కొల్లి ఎర్రాజీ రావు,సింహాద్రి శేఖర్, ప్రకాష్ నాయుడు,హిమైతుల్లా, అప్పారావు, రమేష్,బాబా, కిషోర్ ,బోధ లక్ష్మణరావు, రమణ, పిట్ట దేముడు, జగన్నాథం,గుర్నాథ్,మహిళా నాయకురాలు జ్యోతి,లక్ష్మి, లలిత,జ్యోతిర్మయి,సీత,పార్టీ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు,

## ల్యాండ్ పుల్లింగ్ పై రైతులకు అవగాహన సదస్సు

- పద్మనాభం మండల తాసిల్దారి కె.ఆనందరావు



**పద్మనాభం, పెన్ పవర్, ఆగస్టు 6 :** పద్మనాభ మండలంలోని కొవ్వాడ గ్రామం సచివాలయం లో బుధవారం గ్రామసభ కొవ్వా డ గ్రామం మరియు కాటికాపల్లి గ్రామం పద్మనా భం మండల తాసిల్దారి కె ఆనందరావు నిర్వ హించారు, ఆనందరావు మాట్లాడుతూ ల్యాండ్ పుల్లింగ్ పై ప్రజలకు అవగాహన కల్పిస్తూ, ల్యాండ్ పుల్లింగ్ 350 ఎకరాలు వి.ఎం. ఆర్.డి. ఏ రైతుల దగ్గర సేకరించి, రైతులు ఇచ్చిన భూమికి బదులుగా డెవలప్మెంట్ చేసి ఎకరానికి 900 గజాలు చొప్పున రైతులుకు ఇస్తారు అని కె ఆనంద రావు రైతులకు తెలియజేశారు.

ఈ కార్యక్రమానికి మహిళలు, యువత,గ్రామ పెద్దలు,పరిసర గ్రామ ప్రాంతాల రైతులు పాల్గొన్నారు.

# రహదారి భద్రతపట్ల అవగాహన కల్పించేందుకు 'పల్లె నిద్ర'








- "పల్లె నిద్ర"తో ప్రజలకు మరింత భరోసా కల్పిస్తున్నాం
- మహిళల భద్రతకు ప్రత్యేకంగా రూపొందించిన 'శక్తి యాప్'
- విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్

**క్రైమ్ బ్యూరో, పెన్ పవర్,విజయనగరం, ఆగస్టు 6 :**జిల్లాలోని ప్రతీ పోలీసు స్టేషను పరిధిలోగల గ్రామం లేదా వార్డులో ఎస్ఐ లేదా సిఐ స్థాయి అధికారులు మరియు దత్తత గ్రామాల కానిస్టే బుళ్ళు 'పల్లె నిద్ర' చేపట్టే విధంగా అధికారులను ఇప్పటికే ఆదేశించామని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఆగస్టు 5న తెలిపారు.జిల్లా ఎస్పీ వకుల్ జిందల్,మాట్లాడుతూ – 'పల్లె నిద్ర' కార్యక్రమంతో ప్రజలకు పోలీసు వ్యవస్థపై నమ్మకాన్ని చుతున్నామన్నారు. నేరాల నియంత్రణ, ప్రజల సహకారంతో పోలీసింగ్ను మరింత బలోపేతం చేయడమే 'పల్లె నిద్ర' ప్రధాన లక్ష్యంమని అన్నారు. అలాగే, గ్రామాల్లో చిన్న చిన్న గొడవలు పెద్ద నేరాలుగాను, శాంతి భద్రతల సమస్యగా మారే అవకాశముందని, ఇలాంటి అంశాలను క్షేత్ర స్థాయిలో గుర్తించి, చర్యలు చేపడుతున్నామన్నారు. పోలీసు స్టేషన్లుకు వెళ్ళకుండానే వారి సమస్యలను నేరుగా పోలీసు అధికారులకు తెలిపేందుకు 'పల్లె నిద్ర' ఒక వేదికగా నిలుస్తుందన్నారు. క్షేత్ర స్థాయిలో ప్రజలతో మమేకమై, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే విషయాలను, గ్రామంలో వివిధ రాజకీయ పార్టీల మధ్యగల విభేదాలను, భూతగాదాలను క్షేత్ర స్థాయిలో గుర్తించి, శాంతి భద్రతల సమస్యలు ఉత్పన్నం కాకుండా చూసేం దుకు, ప్రజలకు రక్షణగా నిలిచే చట్టాలు, సైబరు మోసాలు, మహిళలు, రహదారి భద్రతపట్ల అవగాహన కల్పించేందుకు 'పల్లె నిద్ర' కార్యక్ర మం ఎంతగానో ఉపయోగపడుతుందని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు.గ్రామ స్థాయిలో ప్రజలతోను, యువతతో పోలీసు అధికారులు 'పల్లె నిద్ర' కార్యక్రమంలో భాగంగా మమేకమై మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని, అసాంఘిక కార్యకలాపాల జోలికి వెళ్ళొద్దని, చెడు వ్యసనాలకు అలవాటు పడవద్దని కోరుతున్నామన్నారు. ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని, వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని హెచ్చరిస్తున్నా మన్నారు. అపరిచిత వ్యక్తులకు ఒ.టి.పి.లను చెప్పవద్దని, అపరిచిత వ్యక్తులు పంపే లింకులు, ఎ.పి.కే. ఫైల్స్ ను క్లిక్ చేయవ ద్దని, సైబరు మోసాలకు గురైతే 1930కు ఫిర్యాదు చేయాలని, మహిళల భద్రతకు ప్రత్యేకంగా రూపొందించిన 'శక్తి యాప్'ను వినియోగించి, ఆపద సమయంలో రక్షణ పొందవచ్చునో వివరిస్తున్నామని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు.జిల్లాలో 'పల్లె నిద్ర' కార్యక్రమాన్ని ప్రారంభించినప్పటి నుండి ఇప్పటి వరకు 300 గ్రామాల్లో పోలీసు అధికా రులు 'పల్లె నిద్ర' చేపట్టారన్నారు. ప్రజలతో మమేకమై, వారి సమస్యలను నేరుగా క్షేత్ర స్థాయిలో తెలుసుకొని, పరిష్కరించేందుకు, శాంతిభద్ర తల సమస్యలు ఉత్పన్నం కాకుండా ఉండేం దుకు 'పల్లె నిద్ర' కార్యక్రమం ఎంతగానో ఉపయో గ పడుతుందని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు.

## రాజేంద్రపాలెం పిహెచ్సి ని "డిఎం ఓ" తనిఖీ...!

- సీజనల్ జ్వరాలపై అప్రమత్తంగా ఉండండి
- పారిశుధ్యం పై హెల్త్ సిబ్బందికి పలు సూచనలు



**కొయ్యూరు, పెన్ పవర్ ఆగస్టు 6 :** వైద్య సిబ్బంది రోగులకు అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించాలని జిల్లా మలేరియా అధికారి తులసి అన్నారు. బుధవారం మండలంలోని రావణ పల్లి గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాలను సందర్శించి విద్యార్థుల ఆరోగ్యం పై ఆరా తీశారు. అనంతరం రాజేంద్రపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి రికార్డులను తనిఖీ చేసి, ప్రస్తుతం వస్తున్న సీజనల్ జ్వరాలపై పలు సూచనలు సలహాలు అందించారు. వైద్య సిబ్బంది ఎప్పటికప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించాలని వైద్య సిబ్బందికి ఆమె సూచించారు. అలాగే పారిశుధ్యం పై హెల్త్ సిబ్బందికి ఆశా కార్యకర్తలకు పలు సూచనలు అందించారు. అలాగే కినపర్తిలో ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించి జ్వర బాధితులకు రక్త నమూనాలు సేకరించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రపాలెం వైద్యాధికారి హేమంత్ చౌదరి, సిహెచ్ఓ ప్రశాంత్ కుమార్, ఏ ఎం ఓ సత్యనారాయణ, హెచ్ వి లక్ష్మి, ఏఎన్ఎం, హెల్త్ అసిస్టెంట్ లు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆర్ వో బి పనులను వేగవంతం చేయాలని పలా కోరిన కే జి ఆర్



**గాజువాక: పెన్ పవర్, ఆగస్టు 06:**తుంగలాం వద్ద అర్ వో బి పనులు త్వరగా పూర్తి చేయాలని గాజువాక శాసనసభ్యుడు పల్లా శ్రీనివాస్ రావు ని కోరారు. తుంగలాం వద్ద అర్ వో బి పనులు త్వరగా పూర్తి చేయాలని గాజువాక శాసనసభ్యుడు .పల్లా శ్రీనివాస్ రావు ని కోరారు. తుంగలాం గ్రామం వద్ద నిర్మించుతున్నా అర్ వో బి నకు సంబంధించి గత 25 సంవత్సరాలుగా నివాసం ఉంటున్న 3 కుటుంబాలకు వారికి వెరోక చోట స్థలాలు కేటాయించాలని కోరుతూన్నాను. భూములు కోల్పోయిన రైతులకు న్యాయం చేయాలని అలాగే అర్ వో బి పనులు జరిగేలా చూడాలని కోరుతున్నాను. ప్రజలు పారిశ్రామిక వేత్తలు ఉద్యోగస్తులు నిత్యం ట్రాఫిక్ కష్టాలు ఎదుర్కొంటున్నారు. కావున త్వరగా అర్వోబి పనులు పూర్తి చేయాలని కోరుతున్నాను.అలాగే కాపు తుంగలాం ప్రజలకు ప్రదాన రహదారి ఏర్పాటు కల్పించాలని కోరాము. ఈ అర్వోబి వలన కాపు తుంగలాం, చుక్క వానిపాలెం కాలనీలకు ప్రదాన రహదారికి ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడాలని అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని గాజువాక శాసనసభ్యుడు పల్లా శ్రీనివాస్ ని కోరారు.

## లంబసింగి ఘాట్ రోడ్డు లో బొలెరో వాహనంబోల్తా



**చింతపల్లి పెన్ పవర్ ఆగస్టు 6:-** చిత్రకొండ నుండి నర్సీపట్నం వైపు వెళుతున్న బొలెరో వాహనం లంబసింగి ఘాట్ రోడ్ లో ఎదురుగా వస్తున్న ఆటోను తప్పించే క్రమంలో అదుపుతప్పి లోయలో బోల్తా పడింది. ప్రాథ మికంగా అందిన వివరాల ప్రకారం మల్కన్ గిరి జిల్లా చిత్ర కొండ నుంచి తౌడు బస్తా లతో ఓ. డీ. 30 జి 3024 నెంబర్ గల బొలెరో వాహనం నర్సీ పట్నం వెళుతుండగా ఎదురు గా వస్తున్న ఆటోను తప్పించే క్రమంలో ఇరుకైన రహదారి కారణంగా లంబసింగి ఘాటి లోబొలెరో వాహనం బోల్తా కొట్టింది. వ్యానులో ప్రయా ణిస్తున్న డ్రైవర్ దూరి గౌరీ శంకర్( 23), దూరి చంద్ర కిరణ్ (18),పనసల ధర్మ (20) లు ఆ ప్రమాదం నుంచి సురక్షితంగా బయటపడ్డారు. వీరు ముగ్గురు మల్కన్ గిరి జిల్లా చిత్ర కొండ దగ్గర బంధవీధి గ్రామానికి చెందినవారిగా తెలిసింది. పూర్తి వివరాలు తెలి యాల్సి ఉంది..

## ఆరోగ్య ఉప కేంద్రానికి భూములిచ్చి 11ఏళ్ళుగా ఉపాధి కోసం నిరీక్షణ



- ఉపాధి కల్పించలేదని ఆరోగ్య ఉప కేంద్రానికి తాళం
- 5సెంట్లు భూమీ ఇచ్చిన ఉపాధి కల్పించాలని ప్రభుత్వం.
- చిట్టపులి రామ్ కుమార్.

**ముంచంగిపుట్టు, పెన్ పవర్, ఆగస్టు 06.**మండలంలో గల పెదగూడ పంచాయతీ కేంద్రంలో గల ఆరోగ్యఉప కేంద్ర అంగన్వాడి కేంద్రాలకు నిర్మణానికి 2015 వ సంవత్సరంలో ఐదు సెంట్ల సొంత భూమిని ఇచ్చిన భూదాత చిట్టపులి రామ్ కుమార్ కు 11ఏళ్లుగా ప్రభుత్వం ఉపాధి కల్పించకపోవడంతో సంబంధించిన అధికారుల చుట్టూ తిరిగి తిరిగి విసుగుచెంది బుధవారం ఆరోగ్య ఉప కేంద్రనికి తాళాలు వేసి పట్టుకొని ఇంటికి వెళ్లిపోయారు. దీంతో విధులు నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది అంగన్వాడి కార్యకర్తలు ఏమి చేయలేక వెనుదిరిగారు. వివరాల ప్రకారం.. పెద్దగూడ గ్రామానికి చెందిన చిట్టపులి రామ్ కుమార్ ఆరోగ్య ఉపకేంద్రానికి అంగన్వాడి కేంద్రం నిర్మాణానికి 2015 సంవత్సరంలో పెదగూడ పంచాయితీ కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రం నిర్మించేందుకు అప్పటి ప్రభుత్వం చర్యలు చేపట్టింది అయితే భవన నిర్మాణానికి స్థలం ఇచ్చేందుకు గ్రామంలో ఎవరూ ముందుకు రాకపోవడంతో ఆ గ్రామానికి చెందిన రామ్ కుమార్ తన సొంత స్థలం ఇచ్చేందుకు ముందుకు వచ్చి ఐదు సెంట్ల భూమిని ఆరోగ్య ఉప కేంద్రం నిర్మాణానికి స్థలం ఇచ్చారు. 11 ఏలు గడుస్తున్నప్పటికీ రామ్ కుమార్ కు భూమికి బదులుగా ఉప కేంద్రంలో ఏదో ఒక ఉపాధి కల్పిస్తామని అప్పటి ప్రభుత్వం హామీ ఇవ్వడంతో రామ్ కుమార్ ఐదు సెంట్ల భూమిని ఉచితంగా ఇచ్చారు. అయితే సుమారు 11 ఏళ్లు గడిచిపోతున్న అతనికి ప్రభుత్వంగానే ఉన్నతాధికారులు గాని ఆయనకు ఎటువంటి లబ్ధి చేకూర్చకపోవడంతో విసిగిపోయిన రామ్ కుమార్ బుధవారం పెదగూడ గ్రామంలో గల ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రానికి తాళాలు వేసి నిరసన తెలిపారు. ప్రభుత్వం గానీ ఉన్నతాధికారులు తనకు ఇచ్చిన మాట ప్రకారంగా ఉపాధి కల్పించే అంతవరకు భవనానికి తాళాలు తీసేది లేదని పట్టుబట్టి కూర్చున్నారు. ఆరోగ్య ఉప కేంద్రానికి తాళాలు వేయడంతో విధులకు వచ్చిన ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు, ఎమ్ ఎల్ హెచ్ పి. అంగన్వాడీ కార్యకర్త సిబ్బంది ఆరుబయటే ఉండిపోయారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తనకు న్యాయం చేయాలని భూదాత రామ్ కుమార్ కోరుతున్నారు. ఆరు ఉపకేంద్రం తాళలు వేసిన విషయం రామ్ కుమార్ తన దృష్టికి తీసుకొని వచ్చారని సర్పంచ్ బాబురావు తెలిపారు. ప్రభుత్వం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు స్పందించి రాజ్ కుమార్ కు తక్షణమే ఉపాధి అవకాశం ఉప కేంద్రంలో కల్పించాలన్నారు. ఉపాధి అవకాశాలు కల్పించకపోతే ఆరోగ్య ఉప కేంద్రానికి వేసిన తాళలు ఇచ్చేది లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## జనవాణి లో సమస్యలు పరిష్కారం.

వేగుళ్ళ లీలా కృష్ణ.



**మండపేట. పెన్ పవర్. ఆగస్టు 06:**జనవాణి లో సమస్యలు పరిష్కారం అవుతాయని రాష్ట్ర నీటిపారుదల అభివృద్ధి సంస్థ ఛైర్మన్ వేగుళ్ళ లీలాకృష్ణ పేర్కొన్నారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆదేశాలు మేరకు మంగళగిరి జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో బుధవారం నిర్వహించిన జనవాణిలో పలువురు తమ సమస్యలను తెలియచేశారు. వీరి నుంచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నీటిపారుదల అభివృద్ధి సంస్థ ఛైర్మన్ వేగుళ్ళ లీలాకృష్ణ అర్జీలు స్వీకరించారు. రాష్ట్ర నలుమూలల నుంచి వచ్చిన ప్రజలు చెప్పిన సమస్యలను ఆయన నమోదు చేసుకున్నారు. తక్షణ పరిష్కారం కొరకు సమస్యలను వెంటనే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్ళారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధులు అక్కల గాంధీ, పి.శివ పార్వతి, లీగల్ సెల్ ప్రతినిధి బి. అశోక్ కుమార్ పాల్గొన్నారు.

## చింతపల్లిడిగ్రీ కళాశాల టూవీలర్ మెకానిజం కోర్స్ ప్రారంభం





- విద్యార్థులకు ఉపాధి అవకాశాలు.
- కళాశాలలో 45 రోజుల 2 వీలర్ కోర్స్ ప్రారంభం.
- వాహనదారులకు విధిగా లైసెన్స్, వాహన పత్రాలు కలిగి ఉండాలి.
- ఎస్సై వెంకటేశ్వరరావు, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ విజయభారతి.

**చింతపల్లి పెన్ పవర్ ఆగస్టు 6:-** చింతపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మెకానిక్ సర్టిఫికెట్ కోర్స్ నేర్చుకోవడం వలన స్వ యం ఉపాధి పొందే అవకాశం ఉంటుందని స్థానిక ఎస్ ఐ వి వెంకటేశ్వరరావు అన్నారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. విజయ భారతి ఆధ్వర్యంలో కళాశాల లో విద్యార్థు లకు నిర్వహించిన వాహన (ద్విచక్ర, త్రిచక్ర, నాలుగు చక్రాల) మెకానిక్ సర్టిఫికెట్ కోర్స్ శిక్షణ కార్యక్రమాన్ని ప్రత్యేక అతిథిగా విచ్చేసిన ఎస్ ఐ వెంకటేశ్వర రావు బుధవారం లాంఛనంగా ప్రారంభించారు..ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ 45 రోజుకు పాటు ఇస్తున్న ఈ శిక్షణా కార్యక్రమం ను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని,.మెకానిక్ సర్టిఫికెట్ కోర్స్ లో నైపుణ్యం పొందాలని సూచించారు. స్థానికంగా ఉన్న మెకానిక్ ద్వారా డిగ్రీ కళాశాల లో ఏర్పాటు చేసిన సెల్ఫ్ ఎంప్లాయి మెంట్ ను విద్యార్థులు సద్వినియో గం చేసుకుని వారు అందించే సర్టిఫికెట్ ను అందుకోవాలన్నారు. వాహనాలు నడిపే టప్పుడు విద్యార్థులకు తప్పనిసరిగా లైసెన్స్ తో పాటు వాహనానికి సంబంధిం చిన పత్రాలు కలిగి ఉండాలని, అదే క్రమంలో




మెకానిక్ సర్టిఫి కెట్ కోర్సు పూర్తి చేయడం ద్వారా ఉపాధి అవకాశాలు పొందే అవకాశం ఉంటుందని ఈ సందర్భంగా ఆయన సూచించారు. కళాశాల ప్రధానా చార్యురాలు డాక్టర్ విజయ భారతి మాట్లాడుతూ మెకానిక్ సర్టిఫికెట్ కోర్స్ నేర్చుకోవడానికి ఎక్కువమంది విద్యార్థులు ఈ కోర్సులో జాయిన్ కావాల ని పిలుపు నిచ్చారు. ఈ కార్య క్రమంలో కళాశాల అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ వి. రమణ, కళాశాల అధ్యాపకులు, అధ్యా పకేతర సిబ్బంది, అధిక సంఖ్య లో విద్యార్థులు పాల్గొన్నారు.

## చిన్న అగ్రహారం బాలింత వంతల లక్ష్మి ఆస్పత్రికి తరలింపు

బాలింతకు మెరుగైన వైద్యం కోసం చర్యలు



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, ఆగస్టు 6:**గూడెం కొత్తవీధి మండలం చిన్న అగ్రహారం గ్రామానికి చెందిన వంతల లక్ష్మి ఓ బిడ్డకు జన్మనిచ్చింది. అయితే, శనివారం జన్మించిన ఆ శిశువు ఇటీవల నర్సీపట్నం ప్రభుత్వ ఆసుపత్రిలో మరణించడం జరిగింది.తీవ్ర విషాదంలో మునిగిపోయిన లక్ష్మి కుటుంబానికి, శిశువు మృతదేహాన్ని స్వగ్రామానికి తరలించేందుకు ఆసుపత్రి నుండి అంబులెన్స్ అందించకపోవడం పట్ల తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది. అంబులెన్స్ అందకపోవడంతో శిశువు మృతదేహాన్ని ఓడిలో పెట్టుకొని, వంతల లక్ష్మి కుటుంబ సభ్యులు నర్సీపట్నం నుండి చింతపల్లి వరకు బస్సులో ప్రయాణించారు. అనంతరం అక్కడి నుండి ఆటోలో గూడెం కొత్తవీధి వరకు చేరుకుని, అక్కడినుంచి మరో 20 కిలోమీటర్ల దూరంలో ఉన్న చిన్న అగ్రహారానికి బైక్ మీద వెళ్లారు. ఈ విషాదకర ఘటన పత్రికలలో కూడా ప్రతిధ్వనించగా, సామాజిక మాధ్యమాలలో విస్తృతంగా చర్చకు వచ్చింది.ఇక ఇదిలా ఉంటే, వంతల లక్ష్మికి అధిక రక్తస్రావం కారణంగా ఆరోగ్య పరిస్థితి విషమించడంతో, గూడెం కొత్తవీధి వైద్య సిబ్బంది స్పందించి, చింతపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి అంబులెన్స్ ద్వారా తరలించారు. ఈ చర్యలో స్థానిక ఉపాధ్యాయులు, నాయకులు, ఉద్యోగ ఉపాధ్యాయ సంఘం సభ్యులైన దొండ కాళేశ్వరరావు, వంతల మల్లేశ్వరరావు, కూటమి నాయకులు రీమాల పాల్, కోర్ర బలరాం, బత్తుల సిద్ధార్థ మార్పు,లకే రామచంద్ర, ఆసుపత్రి సిబ్బంది సహకారంతో చురుకుగా పాల్గొన్నారు.వంతల లక్ష్మిని కలవాలనుకునేవారు లేదా ఆమెకు సహాయం అందించాలనుకునేవారు చింతపల్లి ప్రభుత్వ ఆసుపత్రిని సంప్రదించగలరు అని రిమెల పాల్ తెలిపారు.

# కృష్ణ దేవి పేట, మునసల రోడ్డు మరమ్మతులు చేపట్టాలి...!

- సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి పోట్టిక సత్యనారాయణ




**కొయ్యూరు, పెన్ పవర్ ఆగస్టు 6:**మండలంలో అంతాడపంచాయతీ పరిధిలో గల మారుమూల గిరిజన గ్రామాలకు ప్రధాన రహదారి అయిన కృష్ణ దేవి పేట , మునసల రోడ్డు అధ్వాన స్థితికి చేరడంతో ప్రయాణికులు గిరిజనులు తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్నారని భారత కమ్యూనిస్టు పార్టీ అల్లూరి జిల్లా కార్యదర్శి పోట్టిక సత్యనారాయణ తెలిపారు. అంతాడ పంచాయతీ పరిధిలో పరదేశిపాకల ,కొ త్తవీధి ,బంగారంపేట, రాజుపేట, బలుసు కూరపాకల, అంతాడ ,ఎద్దు మామిడి, రాతిమామిడి, సింగధార ,గంపరాయి, దేకు రాయి, గరడ ,దోమల గొంది, టెంకల పనుకు, పారికేల, పిట్టగరడా మునసల, తదితర గ్రామాల ప్రజలు నిత్యం ఈ రహదారిపై ప్రయాణాలు కొనసాగిస్తుంటారు అయితే గర్భిణీలు, అనారోగ్యం బారిన పడిన రోగులు గొలుగొండ మండలం ఏఎల్ పురంలో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లేందుకు నరకం చూస్తున్నారన్నారు. గోతులు మయం కావడంతో వాహనాలు వెళ్లేందుకు కూడా అనేక ఇబ్బందులు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పాలకులకు అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా కనీసం గుంతలు అయినా కప్పటం లేదని విమర్శించారు. గత సంక్రాంతికి గుంతలు లేని రహదారులుగా రాష్ట్రమంతా అభివృద్ధి చేస్తామని ప్రకటించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట ఎక్కడ నిలబెట్టుకున్నారని ప్రశ్నించారు. ఈ గోతులు రహదారిలో వెళ్లేటప్పుడు అనేక ప్రమాదాలు సంభవిస్తూ కాళ్లు చేతులు విరగ్గొట్టుకున్న సంఘటనలు కోకొల్లలుగా జరుగుతున్నాయని తెలిపారు. ఇప్పటికైనా అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి గిరిజన ప్రాంతానికి ప్రధాన రహదారి అయిన పాత కృష్ణ దేవి పేట మునసల రహదారిని మరమతులైన చేపట్టి గిరిజన ప్రజల ఇబ్బందులను తొలగించాలని లేకుంటే గిరిజన ప్రాంత ప్రజలతో భారీ ఎత్తున ఆందోళన చేపట్టేందుకు సిద్ధమవుతామని ఈ సందర్భంగా పొట్టిక సత్యనారాయణ తెలిపారు.

# గోపాలపట్నం రైల్వే స్టేషన్ వద్ద , ఆటో టాక్సీ స్టాండ్ ప్రారంభం

**క్రైమ్ బ్యూరో, పెన్ పవర్,విశాఖపట్నం, ఆగస్టు 6 :**విశాఖ పశ్చిమ నియోజకవర్గం పరిధి బుధవా రం మధ్యానం 1.45 గం లకు, కమిషనర్ ఆఫ్ పోలీస్ మరియు అదనపు జిల్లా మెజిస్ట్రేట్ డా. శంకబ్రత బాగ్చి డివిజనల్ రైల్వే మేనేజర్, లోహిత్ బోర్వ్హా ఐ.ఆర్.టి .ఎస్. కలసి గోపాలప ట్నం రైల్వే స్టేషన్ వద్ద , నూతనంగా ఏర్పాటు చేయబడిన " ఆటో టాక్సీ స్టాండ్ " ను ప్రారంబిం చారు . ఈ కార్యక్రమం ప్రారంభోత్సవం అనంత రం వక్తలు మాట్లాడుచు రైల్వే ప్రయా ణీకుల భద్రత మరియు సౌకర్య వంతమైన, నిర్ణీత ధర లతో వారి గమ్యానికి చేరవేయడమే లక్ష్యంగా 24 %శ% 7 పర్యవేక్షణలో , ఆటో స్టాండ్ లో ఆటో లకు అమర్చిన జిపిఎస్ అనుసంధా నం ద్వారా ప్రయాణీకుల భద్రతను పర్యవేక్షించే విదంగా ఏర్పాట్లు చేసినట్లు చెప్పినారు. అంతే కాక ఆటో స్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన సి.సి. కెమెరాల ద్వారా ప్రయాణీకులకు పూర్తి భద్రత అందించ నున్నట్లు తెలియపరిచారు. " ఆటో టాక్సీ స్టాండ్ " ఏర్పాటుకు సహకరించిన దాత లు, కంటైనర్ ఏర్పాటుకు సహకరించిన ఆలివ్ సతీష్ గారిని, మరియు ఫర్నిచర్ సహకరిం చిన సోనోవిజన్, విశాఖపట్నం మేనేజర్ గోపాల్ గారిని, డా. శంకబ్రత బాగ్చి మరియు లోహిత్ బోర్వ్హా ఐ ఆర్.టి ఎస్ సత్కరించి ,వారికి యొక్క సేవ తత్పరతను కొనియాడారు .

ఈ కార్యక్రమంలో డి . మేరి ప్రశాంతి, ఐ . పి. ఎస్., డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్, లా అండ్ ఆర్డర్ జోన్ %-××%, కె. ప్రవీణ్ కుమార్,ఏ డి.సి.పి ( ట్రాఫిక్ ) విశాఖపట్నం, ఎ. బి. పృథ్వి తేజ, అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్, వెస్ట్ సబ్ డివిజన్, విశాఖపట్నం మరియు గోపాలప ట్నం స్టేషన్ హౌస్ ఆఫీసర్, ఎ న్ వి ప్రభాకర రావు వారి సిబ్బంది, ట్రాఫిక్ అధికారులు, సిబ్బంది మరియు రైల్వే పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా నగరం మార్కెట్ కమిటీ ప్రమాణస్వీకారం





**అమలాపురం. పెన్ పవర్ ఆగస్టు 6:**నగరం వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం నగరం ఏఎంసి కమిటీ ఆవరణలో పి గన్నవరం శాసనసభ్యులు గిడ్డి సత్యనారాయణ అధ్యక్షన జరిగినది.నగరం వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ చైర్మన్ గా పెనమాల లక్ష్మి వైస్ చైర్మన్ గుడాల వెంకటరమణ డైరెక్టర్లు ప్రమాణస్వీకారం అంగరంగ వైభవంగా జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్యఅధితులుగా డీసీసీబీ తుమ్మల బాబు డీసీఎంస్ పెచ్చేట్టి చంద్రమౌళి రాష్ట్ర అటవీ ఐటీ సలహాదారు పెనమరెడ్డి నాగబాబు పి గన్నవరం నియోజకవర్గం టీడీపీ కన్వీనర్ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా జడ్పీ మాజీ చైర్మన్ నామన రాంబాబు అమ్ముడా చైర్మన్ అల్లాడి స్వామి నాయుడు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు,మాజీ ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, మహిళలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కూటమి పాలనలో దళితులపై దాడులు

- మద్యం స్కాం, ఈవీఎం ట్యాంపరింగ్ పై విమర్శలు
- కేంద్ర మాజీ మంత్రి చింతా మోహన్



**కాకినాడ, ఆగస్టు 6 పెన్ పవర్:**కేంద్ర మాజీ మంత్రి, సిడబ్ల్యూసి మాజీ సభ్యుడు డాక్టర్ చింతా మోహన్ బుధవారం కాకినాడలో విలేకరులతో మాట్లాడుతూ, రాష్ట్రంలో కూటమి పాలనలో దళితులపై దాడులు పెరిగాయని చింతా ధ్వజమెత్తారు.టీటీడీ వంటి దేవస్థానాల్లో దళిత ఉద్యోగులను తొలగించడం, దుకాణాల కేటాయింపులో వివక్ష చూపడం తగదని హితవు పలికారు.మద్యం స్కాంలో కోట్లాది రూపాయలు అవినీతి జరిగిందని ఆరోపించారు.అప్పటి పాలకులందరూ జైలుకెళ్లడం ఖాయమన్నారు.జగన్ ప్రభుత్వం నగదు ద్వారా మద్యం విక్రయించడం అన్యాయమని విమర్శించారు. మనం కొన్ని ప్రతి వస్తువుకి జీఎస్టీ బిల్లిస్తున్నారు. అయితే బ్రాందీ షాపుల్లో విక్రయిస్తున్న మద్యానికి జీఎస్టీ వసూలు చేస్తున్నారు.కానీ బిల్లులు ఇస్తున్నారా అని మాజీ ఎంపీ చింత తీవ్రంగా విమర్శించారు.బీజేపీ అధికారంలోకి రావడానికి ఈవీఎం ట్యాంపరింగ్ చేయడం వల్లే విజయాలు సాధించిందని ఆరోపించారు. 2014లో 114 సీట్లలో ట్యాంపరింగ్ జరిగిందని గతంలోనే తాను హెచ్చరించిన విషయాన్ని గుర్తు చేశారు.బీజేపీ హయాంలో రూ.14.50 లక్షల కోట్ల రుణమాఫీకి బదులుగా లక్ష కోట్ల అవినీతి జరిగిందని, పేదల ఖాతాలపై పన్నులు వేసినట్టు మోహన్ తెలిపారు.అమరా వతికి వెయ్యి ఎకరాలు చాలు అని అభిప్రాయపడి, రాజధాని నిర్ణయంలో చంద్రబాబు పునరాలోచన చేయాలన్నారు. 2029లో కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయం అని ఆయన జోస్యం చెప్పారు. ఇప్పటికే పలువురు నేతలు కాంగ్రెస్‌లో చేరేందుకు సిద్ధమవుతున్నారని పేర్కొన్నారు.ఈ సమావేశంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు మాదేపల్లి సత్యానందరావు పాల్గొన్నారు.

# ఐసిడిఎస్ ఆధ్వర్యంలో జొన్నాడ లో ఘనంగా తల్లిపాల వారోత్సవాలు



**ఆలమూరు,పెన్ పవర్,ఆగస్టు 06:**అమ్మపాలు శిశువుకు అమృతంతో సమానమని, అప్పుడే పుట్టిన శిశువుకు తొలి అరగంటలోనే తల్లిపాలు పట్టించడం ద్వారా తొలి టీకాలా పనిచేస్తుందని, రోగనిరోధకశక్తి పెరుగుతుందని ఐసీడీఎస్ ఉమ్మడి తూర్పుగోదావరిజిల్లా రీజనల్ జాయింట్ డైరెక్టర్ సుజాతారాణి వ్యాఖ్యానించారు. బుధవారం జొన్నాడలో తల్లిపాలవారోత్సవాల్లో భాగంగా ఐసీడీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ప్రతీయేటా ఆగస్టు 1నుంచి 7వ తేదీ తల్లిపాలవారోత్సవాలు నిర్వహించడం ఆనవాయితీ అని, అందరూ తల్లిపాల గొప్పదనంపై అవగాహన పెంచుకోవాలని ఆమె సూచించారు. అవగాహనా కార్యక్రమం, ర్యాలీ నిర్వహించారు. అనంతరం 6 గురు గర్భిణులకు సామూహిక సీమంతం నిర్వహించారు. సర్పంచి కట్టా శ్రీనివాస్ వారికి సీమంతపు సామాగ్రి అందజేశారు. కార్యక్రమంలో కోనసీమ జిల్లా ఐసీడీఎస్ పి.డి బి శాంతకుమారి, కొత్తపేట సీడీపీవో గజలక్ష్మి, కూటమి నాయకులు తాడి శ్రీనివాసరెడ్డి, గొడవర్తి బాబి, సూపర్వైజర్లు టీఎస్వీ నాగలక్ష్మి, వై అరుంధతి, బి వరలక్ష్మీదేవి, ఎస్ ఫాతిమా, అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మౌలిక సదుపాయాల కల్పనకు కూటమి ప్రభుత్వం కృషి





రూ.1 కోటి అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**రామచంద్రపురం, ఆగస్టు 6 పెన్ పవర్:**రామచంద్రపురం పట్టణంలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని పలు వార్డుల్లో రూ. కోటి విలువైన అభివృద్ధి పనులకు మున్సిపల్ చైర్‌పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి, కమిషనర్ రాజు, వైస్ చైర్మన్ శివాజీ, ఇతర అధికారులతో కలిసి ఆయన భూమి పూజ నిర్వహించారు.6, 7, 10, 11, 12, 15, 16, 17, 18, 27వ వార్డుల్లో వీటి కోసం మున్సిపల్ అభివృద్ధి నిధులు, 15వ ఆర్థిక సంఘం నిధులతో పనులు చేపట్టారు. ముఖ్యంగా 17వ వార్డులో రూ.77 లక్షలతో సీసీ రోడ్లు, డ్రైన్లు, రూ.4.63 లక్షలతో నిర్మించిన రోడ్డును ప్రారంభించారు. ఇతర వార్డుల్లోనూ లక్షల రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు.ఈ సందర్భంగా వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం ఇక్కడి ప్రజల అవసరాలను గుర్తించి శ్రద్ధతో అభివృద్ధి పనులకు ప్రాధాన్యత ఇస్తోందన్నారు. మంత్రి వాసంశెట్టి సుభాష్ చొరవతో రామచంద్రపురం నియోజకవర్గ అభివృద్ధికి ఏడాదిలోనే రూ.125 కోట్లు ఖర్చు చేసినట్టు గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ డీఈ శ్రీకాంత్, ఏఈలు సునీల్, ప్రభాకర్ రావు, ఆయా వార్డు కౌన్సిలర్లు, కూటమి పార్టీ నాయకులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి స్వప్న కుమారి పర్యటన





- కార్యకర్తలు ఒక్కతాటిపై ఉండాలని పిలుపు
- హర్ ఘర్ తీరంగా లో భాగంగా ప్రతి ఇంటిపై జెండా ఎగరేయండి

**చింతూరు, పెన్ పవర్, ఆగస్టు 06:**చింతూరు డివిజన్‌లో భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి స్వప్న కుమారి పర్యటించారు. చింతూరు లారీ ఆఫీసు ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్న ఆమె, పార్టీ సిద్ధాంతాలు ఎప్పుడూ ఉన్నతమైనవని, బీజేపీ కార్యకర్తలు అందరూ ఒక తాటి మీదకు రావాలని పిలుపునిచ్చారు. హర్ ఘర్ తీరంగా కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటిపై జాతీయ పతాకాన్ని ఎగరవేయాలని సూచించారు. పార్టీ మండల కమిటీ పటిష్టంగా ఉండాలని, ఎటువంటి తారతమ్యాలు లేకుండా కలిసిమెలిసి కార్యకలాపాలను నిర్వహించాలని అన్నారు. అలాగే సోషల్ మీడియాలో పార్టీ అభివృద్ధికి తోడ్పడే విధంగా యాక్టివ్‌గా ఉండాలని కార్యకర్తలను ఆహ్వానించారు. ఈ సమావేశంలో చింతూరు బీజేపీ మండల అధ్యక్షుడు బట్ట లక్ష్మయ్య రాజు, మాజీ కార్యవర్గ సభ్యులు నామాల శ్రీనివాసరావు, బట్ట సుప్రజ, ఆంజనేయులు, తమ్మినేడి రామారావు, రామర్ పాండియన్ బాలాజీ, జంపన్న రాజు, బక్క గణేష్, కాశీ, మోతుగూడెం ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# భూమి స్వాధీనంలో ఉన్న రైతులు ఆనందించేలా యాజమాన్య హక్కు పట్టాలు అందిస్తున్నామని భీమిలి ఎమ్మెల్యే గంటా





**భిమిలి పెన్ పవర్ ఆగస్టు 6 :** రాష్టానికే ఆదర్శంగా నిలిచేలా రామవరం, జీఎస్ అగ్రహారం గ్రామాల ల్యాండ్ పూలింగ్ చేశామని, భూమి స్వాధీనంలో ఉన్న రైతులు ఆనందించేలా యాజమాన్య హక్కు పట్టాలు అందిస్తున్నామని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. ఆనందపురం మండలం రామవరం, జీఎస్ అగ్రహారంలలో లబ్ధిదారులకు ఎల్.పి.ఓ.సి.లను అందజేసే కార్యక్ర మానికి బుధవారం ఆయన శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ ప్రభుత్వ ఇళ్ల పట్టాల అవసరాలకు మండలంలో 2 వేల నుంచి 3 వేల ఎకరాలు సేకరించాల్సి ఉందన్నారు. భూమి అనేది భావోద్వేగంతో ముడిపడిన అంశమని, ఎంఐజీ హౌసింగ్ కోసం రామవరం, జీఎస్ అగ్రహారం రైతులందరూ ఏకతాటిపైకి వచ్చి ల్యాండ్ పూలింగ్ కోసం మొత్తం 230 ఎకరాల భూము లివ్వడమనేది ప్రశంసనీయమన్నారు. వి.ఎం. ఆర్.డి.ఎ. లే అవుట్ వల్ల చుట్టు పక్కల భూముల ధరలు బాగా పెరుగుతాయని తెలిపారు. వైసీపీ హయంలో తంగుడిబిల్లిలో 700 ఎకరాల్లో తాగునీరు.. రోడ్లు.. కరెంట్.. హాస్పటల్.. డ్రైనేజ్.. వంటి కనీస మౌలిక వసతులు కల్పించకుండా, సెంటు భూముల్లో పిచ్చుక గూళ్ల లాంటి ఇళ్లు నిర్మించారని విమర్శించారు. విశాఖలో టీసీఎస్, కాగ్నిజెంట్, సత్వ వంటి అనేక ఐటీ పరిశ్రమలు రానున్నా యని, తర్లువాడలో 200 ఎకరాల్లో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు కానుందని వివరించారు. ఒక వైపు బీచ్, మరో వైపు నేషనల్ హైవే ఉన్నం దున భీమిలి పరిసరాలు శరవేగంతో అభివృద్ధి చెందుతున్నాయని చెప్పారు. ఎంవీపీ కాలనీ, సాగర్ నగర్ వంటి రెసిడెన్షియల్ శాటిలైట్ టౌన్ షిప్ లు మరిన్ని ఏర్పాటు చేయాల్సిన ఆవశ్య కత ఉందన్నారు. నియోజకవర్గం పరిధిలోని 7 ఇనాం గ్రామాల్లో రైతులు ఎదుర్కొంటున్న సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించాల్సిన అవసరముందని పేర్కొన్నారు.జిల్లా కలెక్టర్ హరేందిర ప్రసాద్ మాట్లాడుతూ ఆక్రమణలో ఉన్న వారికి కూడా పరిహారం ఇచ్చేలా ప్రభు త్వానికి లేఖ రాశామన్నారు. కార్యక్రమంలో వి.ఎం.ఆర్.డి.ఎ. కమిషనర్ విశ్వనాథన్, జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, ఆర్డీఓ కె. సంగీత్ మాధుర్, కాలుష్య నియంత్రణ మండలి సభ్యుడు పంచకర్ల నాగ సందీప్, రామవరం సర్పంచ్ ఎర్ర రాజు, కూటమి నాయకులు సుభాష్ చంద్రబోస్, కె. రామస్వామి నాయుడు, తాత్రాజు అప్పారావు, బి.ఆర్.బి. నాయుడు, శ్రీకాంత్ రాజు, గంద్రెడ్డి సోమినాయుడు, పాం డ్రంగి అప్పలరాజు, శాఖారి శ్రీనివాస్, బలిరెడ్డి మల్లికార్జునరావు, కసిరెడ్డి దామోద రరావు, కాళ్ల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

**టీడీపీలో చేరిన పాలవలస ఎంపీటీసీ శ్యామల**

భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు సమక్షంలో పలువురు వైసీపీ నాయకులు టీడీపీలో చేరారు. పాలవలస ఎంపీటీసీ రౌతు శ్యామల, ఉప సర్పంచ్ చందక ఎల్లారావు, వార్డు సభ్యురాలు నిమ్మల లక్ష్మీ, రౌతు వెంకట్రావు, కంచుబోయిన తమ్మినాయుడు, రౌతు పెద వెంకట్రావు, పేడా శంకర్రావు, మామిడి ఉదయ్ శంకర్, రౌతు రమణ, మదపాడ శ్రీను, ఈగల అప్పలనాయుడు, ముద్దాడ సన్యాసిరా వు, కరకాన సత్తిబాబు, అలమండ రమణ తదితరులు టీడీపీ జెండా కప్పుకున్నారు.

## కేఎన్ఆర్ సంస్థ ద్వారా యువతకు ఉపాధి కల్పించాలి - మాజీ ఎంపి జీవీఎల్ సూచన



**గాజువాక పెన్ పవర్, ఆగస్టు 06:** పాత గాజువాక కేఎన్ఆర్ ఎంటర్ ప్రైజెస్ సంస్థ కార్యాలయాన్ని బిజేపి మాజీ ఎంపి జీవీఎల్ నరసింహారావు సందర్శించారు. సంస్థ ప్రొప్రైటర్ కరణంరెడ్డి నరసింగరావుకి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కేఎన్ఆర్ ఎంటర్ ప్రైజెస్ ఏర్పాటు చేయడం శుభపరిణామం అని అన్నారు. నరసింగరావు మాట్లాడుతూ జీవీఎల్ వంటి గొప్ప జాతీయ స్థాయి నాయకులు తమ విలువైన సమయాన్ని కేటాయించి ఆశీర్వదించినందుకు ధన్యవాదాలు తెలిపారు. సుయి ధాగా లైఫ్ స్టైల్ రడీ మేడ్ గార్మెంట్స్ డైరెక్ట్ సెల్లింగ్ ద్వారా కొన్ని వేల మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని అన్నారు. ఆంధ్ర రాష్ట్రానికి డీలర్షిప్ తీసుకున్నామని తెలిపారు.కార్యక్రమంలో నాయకులు గూటూరు శంకరరావు,బొత్స దిలీప్,రంగనాయకులు,ఫణిశర్మ,నాగబాబు,కృష్ణారెడ్డి,మనోహర్ ,శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కార్యకర్తల ఆక్రందన ఇప్పటికైనను చెవినబెట్టండి

- కురుపాం కాంగ్రెస్ పార్టీ కో.ఆర్డినేటర్
- అడ్డాకుల చిన్నారావు డిమాండ్



**గుమ్మలక్ష్మీపురం ఆగస్టు 06. పెన్ పవర్.** రాష్ట్రం లో గల అంగన్వాడి కార్యకర్తలు తమకు ప్రభుత్వం అందజేసిన మొబైల్ లను మొబైల్ యాప్లను నిరసిస్తూ చేపట్టిన ఉద్యమానికి కాంగ్రెస్ పార్టీ అండగా నిలుస్తోందని కురుపాం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కో ఆర్డినేటర్ అడ్డాకుల చిన్నారావు ప్రకటించారు.ఈ మేరకు బుధవారం గుమ్మలక్ష్మీపురం మండల కేంద్రం లో విలేకరులతో ఆయన మాట్లాడుతూ.కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు అలవిగాని హామీలను మాపై గుప్పించి,తీరా అధికారం చేపట్టాక మమ్మల్ని శ్రమ దోపిడీకి గురి చేస్తోందని అంగన్వాడీ కార్యకర్తలు ఆవేదన వ్యక్తపరుస్తున్నారని వివరించారు.కాగా,సమయపాలన లేని బాధ్యతల నిర్వహణ,మొబైల్ యాప్లతో తప్పని తిప్పలు,వెరసి మితిమీరిన ఒత్తిడితో శారీరక,మానసిక ఆందోళన చెందక తప్పడం లేదంటూ వాపోతున్నట్లు ఆయన పేర్కొన్నారు.ప్రస్తుతం బహిరంగ మార్కెట్లో నిత్యవసర సరుకుల ధరలు ఆకాశానికి అంటుతున్నందున రూ.11వేల నెలసరి వేతనంతో పిల్లాపాపలతో మా కుటుంబాలను నెట్టుకు రావడం భారంగా ఉందని.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అందజేసే సంక్షేమ పథకాలు తమకునూ వర్తింప జేయక వేలకొద్ది మూలవేతనం(జీతం)అందుకుంటున్న(రెగ్యులర్)ఉద్యోగులుగా పరిగణిస్తూ,సంక్షేమానికి సైతం నోచుకోని బ్రతుకులను వీరు వెళ్ళదీస్తున్నట్లు విపులీకరించారు.అంగన్వాడీ కార్యకర్తల ఆక్రంధన ఇప్పటికైనను గుర్తెరిగి,కూటమి ప్రభుత్వం ఇచ్చిన ఎన్నికల హామీ మేరకు కార్యరూపం దాల్చేలా సత్వర చర్యలకు ఉపక్రమిస్తూ.ఆదుకోవాలని చిన్నారావు డిమాండ్ చేశారు.

## ఆర్థిక మోసాలపై అవగాహన...!

- మర్రిపాలెం ప్రభుత్వ మహిళ కళాశాలలో ప్రిన్సిపాల్ ఆధ్వర్యంలో...



**కొయ్యూరు, పెన్ పవర్ ఆగస్టు 6:** మండలంలోని మర్రిపాలెంప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల , నాలెడ్జ్ గ్రోత్ ఫౌండేషన్, గురుగ్రమ్, హర్యానా సంయుక్త అధ్వర్యంలో ఈ నెల 8 న ఫైనాన్షియల్ లిటరసీ అనే అంశం పై జాతీయ స్థాయి వెబినర్ నిర్వహించబడుతుంది. అని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.సుధ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ వెబినార్ లో నాలెడ్జ్ గ్రోత్ ఫౌండేషన్ ఆర్గనైజర్ కనిక గుప్త, ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు బి. శేఖర్ (కామర్స్ అధ్యాపకులు), డి.శ్రీనివాసరావు (ఎకనామిక్స్ అధ్యాపకులు), ఎన్. సంతోష్ భమి రెడ్డి, రీసెర్చ్ స్కాలర్ ఆంధ్రయూనివర్సిటీ, సెబీ వారు నిర్వహించే భవిష్యత్తు ఆర్థికాభివృద్ధి,ఆర్థిక మోసాలపై అవగాహన,ఆర్థిక ప్రణాళికపై ఆచరణాత్మక జ్ఞానం,పెట్టుబడిదారులకు అలాగే పారిశ్రామికవేత్తలకు చేయాల్సినవి చేయకూడనివి,పన్ను సంబంధిత పెట్టుబడి వ్యూహాలు,పదవీ విరమణకు సురక్షిత ప్రణాళిక, విషయాలపై అవగాహన కల్పించడం కోసం నాలెడ్జ్ గ్రోత్ ఫౌండేషన్ వారు పాల్గొంటున్నారు అని కళాశాల ప్రిన్సిపాల్ ఈ సందర్భంగా తెలియజేశారు.

## మహిళా విద్యకు అత్యున్నత సంస్థగా విశాఖ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల





- అటానమస్ తన స్వర్ణోత్సవాలను ఘనంగా
- ఉత్సవాలకు నాంది పలుకుతూ,స్వర్ణోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ

**విశాఖ దక్షిణం పెన్ పవర్, ఆగస్టు 6 :** విశాఖపట్నం నడిబొడ్డున మహిళా విద్యకు అత్యున్నత సంస్థగా పేరొందిన విశాఖ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల (అటానమస్) తన స్వర్ణోత్సవాలను ఘనంగా జరుపుకుంటోంది. ఈ ఉత్సవాలకు నాంది పలుకుతూ, స్వర్ణోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం, మరియు కొత్త పరిశ్రమ–సంబంధిత విద్యా కార్యక్రమాల ప్రారంభోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి విశాఖపట్నం దక్షిణ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ వంశీ కృష్ణ శ్రీనివాస్ గారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.1975లో కేవలం మూడు కోర్సులతో, కొద్దిపాటి విద్యార్థినులతో ప్రారంభమైన ఈ కళాశాల, గత 50 ఏళ్లుగా ఎంతోమంది మహిళలకు ఉన్నత విద్యను అందిస్తూ వస్తోంది. నేడు, ఇది 25 విభిన్న కోర్సులను అందిస్తూ, 2,000 మందికి పైగా విద్యార్థినుల విద్యా అవసరాలను తీరుస్తోంది. విద్యారంగంలో కళాశాల యొక్క అద్భుతమైన కృషికి గుర్తింపుగా, ఇటీవల %చీూూజ% నుండి %ూ%ం గ్రేడ్ లభించడమే కాకుండా, అటానమస్ హోదా కూడా పొందింది. ఇది నిరంతర నాణ్యమైన విద్యకు నిదర్శనం.

'గతాన్ని గౌరవించుకుంటూ, వర్తమానాన్ని వేడుక చేసుకుంటూ, భవిష్యత్తు మహిళా విద్యకు వెలుగులు నింపేందుకు' నిర్వహించిన ఈ పోస్టర్ ఆవిష్కరణ వేడుకకు విద్యార్థులు, అధ్యాపకులు, ఇతర సిబ్బంది పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్. మంజుల గారు తన స్వాగత ఉపన్యాసంలో, గత ఐదు దశాబ్దాలుగా కళాశాల సాధించిన ప్రగతిని, ఎందరో మహిళలను శక్తిమంతులుగా తీర్చిదిద్దడంలో దాని పాత్రను వివరించారు.

ముఖ్య అతిథి శ్రీ వంశీ కృష్ణ శ్రీనివాస్ గారు తమ స్ఫూర్తిదాయక ప్రసంగంలో, బలమైన సమాజాన్ని, అభివృద్ధి చెందిన దేశాన్ని నిర్మించడంలో మహిళా విద్య కీలక పాత్ర పోషిస్తుందని నొక్కి చెప్పారు. విద్యకు తమ ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యతను పునరుద్ఘాటిస్తూ, కళాశాల అభివృద్ధికి తన పూర్తి సహాయ సహకారాలను అందిస్తానని హామీ ఇచ్చారు.అనంతరం వంశీ కృష్ణ శ్రీనివాస్ స్వర్ణోత్సవాల పోస్టర్ను ఆవిష్కరించి, ఉత్సవాలకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా, కళాశాల రెండు కొత్త అప్రెంటీస్షిప్–ఎనేబుల్డ్ డిగ్రీ ప్రోగ్రామ్లను ప్రారంభించింది: బి. కమ్ – బ్యాంకింగ్ %ఇ% ఫైనాన్స్ సర్వీసెస్ మరియు ఇన్సూరెన్స్) మరియు బిబిఏ లాజిస్టిక్స్. ఈ కోర్సులు విద్యార్థినులకు పరిశ్రమకు అవసర మైన నైపుణ్యాలను అందించి, వారు ఉద్యోగాని కి సిద్ధంగా ఉండేలా రూపొందించబడ్డాయి. అలాగే, 2025–26 విద్యా సంవత్సరానికి సంబంధించిన అడ్మిషన్ బ్రోచర్ను కూడా విడుదల చేసి, యువ మహిళలను ఈ విద్యా ప్రయాణంలో భాగం కావాల్సిందిగా ఆహ్వా నించారు.పెరుగుతున్న విద్యార్థినుల సంఖ్యకు అనుగుణంగా కొత్త తరగతి గదుల నిర్మాణానికి కళాశాల సిబ్బంది చేసిన విజ్ఞప్తికి వంశీ కృష్ణ శ్రీనివాస్ వెంటనే స్పందించి, కళాశాల ప్రాంగ ణంలోని నిర్మాణ స్థలాన్ని సందర్శించారు. అనంతరం, కళాశాల మౌలిక సదుపాయాల కల్పనకు తమ నిబద్ధతను చాటుతూ, ప్రాజె క్టుకు సంబంధించిన వివరణాత్మక అంచనాను సిద్ధం చేయాలని ఒక సివిల్ ఇంజనీర్ను సూచ నలు ఇచ్చారు

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి వంశీ కృష్ణ శ్రీనివాస్, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్. మంజుల , విశాఖ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి కె. విజయ, రూపా, కార్పొరేట ర్ శ సాదిక్, శివ ప్రసాద్ రెడ్డి, అధ్యాపకులు డా. టి.ఎం. నివేదిత, బి. సంతోషి అనుష, డా. ఆర్. కిరణ్మయి, డి. అరుణ పద్మ, డా. పి.ఎల్. శరణ్య, ఇతర అధ్యాపకులు, సిబ్బంది, మరి యు విద్యార్థినులు హాజరయ్యా రు.చివరగా, ముఖ్య అతిథి వంశీ కృష్ణ శ్రీనివాస్కి ప్రిన్సిపాల్ మరియు సిబ్బంది జ్ఞాపికను అందించి, వారి ప్రోత్సాహానికి కృతజ్ఞతలు తెలిపారు.

## ఎన్ హెచ్ 516ఈ ఆర్వోఎఫ్ఆర్ భూ నిర్వాసితులకు న్యాయం చేస్తాం.



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, ఆగస్టు 6:** జాతీయ రహదారి 516ఇ రోడ్డు నిర్మాణంలో పెదవలస నుండి చాపరాతిపాలెం వరకు రహదారి భూ సేకరణలో ఆర్వోఎఫ్ఆర్ భూములు కోల్పోతున్న రైతులకు న్యాయం చేస్తామని మండల తహశీల్దార్ హెచ్.అన్నాజీ రావు తెలియజేశారు.పాడేరు సబ్ కలెక్టర్ ఆదేశాల మేరకు మంగళవారం పెదవలసలో భూములు కోల్పోయే రైతులతో ఆయన సమావేశమయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ రహదారి నిర్మాణంలో భూ సేకరణలో ఆర్వోఎఫ్ఆర్ భూములు కోల్పోయే రైతులు ఆందోళన చెందే అవసరం లేదని చెప్పారు. బాధితుల అభిప్రాయాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. రైతులు కోరే విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ లకే బాలమజ్జి, మండల సర్వేయర్ శ్రీను, వీఆర్ఓ సత్యమణి పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాలలో ఐదు, తొమ్మిది మిగిలిన సీట్ల భర్తీ కి ఆహ్వానం

- కొయ్యూరు గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ నర్సింగరావు వెల్లడి



**కొయ్యూరు, పెన్ పవర్ ఆగస్టు 6 :** మండలంలోనికొయ్యూరు గిరిజన సంక్షేమ బాలుర గురుకుల పాఠశాలలో మిగిలిన సీట్లకు దరఖాస్తు చేసుకోవచ్చని ప్రిన్సిపాల్ నరసింగరావు వైస్ ప్రిన్సిపాల్ మోహన్ కోరారు. బుధవారం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఐదవ తరగతిలో 27 సీట్లు, తొమ్మిదవ తరగతిలో ఆరు సీట్లు ఖాళీగా ఉన్నాయని వారు తెలిపారు. ఆసక్తి కలిగిన వారు పది రోజుల్లో దరఖాస్తు చేసుకోవచ్చని వారు తెలిపారు మరిన్ని వివరాలకు పాఠశాలను సంప్రదించాలని ఈ సందర్భంగా వారు తెలియజేశారు.

## కరాటే పోటీల్లో “గోల్డ్” ,”సిల్వర్” మెడల్స్ సాధించిన గిరిజన విద్యార్థి

- అభినందించిన హెచ్ఎం ఎస్. సంధ్య తోటి ఉపాధ్యాయులు






**కొయ్యూరు, పెన్ పవర్ ఆగస్టు 6:** మండలంలో పి.మాకవరం గిరిజన సంక్షేమ శాఖ బాలికల ఆశ్రమ పాఠశాలకు చెందిన కొర్ర గాయత్రి కరాటే పోటీల్లో గోల్డ్ , సిల్వర్ మెడల్స్ సాధించడం అభినందనీయమని పాఠశాల హెచ్ఎం ఎస్ సంధ్య, పేర్కొన్నారు. బుధవారం పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కరాటే పోటీల్లో గెలుపొందిన 5వ తరగతి విద్యార్థి కొర్ర గాయత్రి కి సర్టిఫికెట్లు అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా హెచ్ఎం సంధ్య మాట్లాడుతూ... కొయ్యూరు మండలం గరిమండ గ్రామానికి చెందిన కొర్ర గాయత్రి ఇటీవల విశాఖపట్నం యారాడ బీచ్ లో జరిగిన కరాటి పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి కాటా ఈవెంట్ (ఏ )లో గోల్డ్ మెడల్, కాటఈవెంట్ కమిటీ( బీ)లో సిల్వర్ మెడల్ సాధించినట్లు తెలిపారు. అతి చిన్న వయసులోనే కరాటి పోటీల్లో గోల్డ్ మేడల్ సిల్వర్ మెడల్ సాధించి. గిరిజన ప్రాంతానికి కొయ్యూరు మండలానికి ముఖ్యంగా ఈ మాకవరం బాలికల ఆశ్రమ పాఠశాలకు మంచి గుర్తింపు తీసుకొచ్చారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల పిఈటి పద్మ, హిందీ ఉపాధ్యాయురాలు పి శ్రీదేవి, లక్ష్మీదేవి, సుజాత, శ్యామల వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు పాఠశాల సిబ్బంది గాయత్రిని అభినందనలతో ముంచెత్తారు

# దేశీయ విత్తనాలతో రాఖీలు తయారు చేద్దాం






- ఒక్కసారి వాడి వదిలేసే ప్లాస్టిక్ వద్దే వద్దు
- పర్యావరణహితంగా జీవించుదాం
- వృక్షాబంధన్ కార్యక్రమం చేద్దాం.
- జెవి రత్నం, వ్యవస్థాపక కార్యదర్శి, గ్రీన్ క్లైమేట్ టీమ్ ఎన్జీవో

**బిమిలి,పెన్ పవర్, ఆగస్టు 6** :దేశీయ విత్తనాలతో రాఖీలు తయారు చేయడం చాలా తేలిక పని, పర్యావరణానికి మేలు చే స్తుందని గ్రీన్ క్లైమేట్ టీమ్ ఎన్జీవో వ్యవస్థాపక కార్యదర్శి జెవి రత్నం పేర్కొన్నారు. బుధవారం ఉదయం విశాఖ ఆటోమేటివ్ దగ్గర ఉన్న అక్షరా పబ్లిక్ స్కూల్లో, మిధిలాపూర్ లోని గ్లోబల్ స్కూ ల్లో, మారికవలస వద్ద ఉన్న ఇంటిల్లి విద్యాసం స్థలలో ఆంధ్రప్రదేశ్ కాలుష్యంత్రణ మండలి నేతృత్వంలో, గ్రీన్ క్లైమేట్ టీమ్ ఎన్జీవో ఆధ్వ ర్యంలో దేశీయ విత్తనాలతో రాఖీలు తయారు చేయించారు. ఆయా కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మనం ఇంట్లో వినియోగించే మెంతులు, ధనియాలు, జీలకర్ర, ఆవాలు, పప్పులు, పెసలు, మినుములు, మినప గుళ్ళు, మనకు అందుబాటులో లభించే పక్షులు గూళ్ళు పెట్టుకునే చెట్ల విత్తనాలు, ఔషధ గుణాలు కలిగిన మొక్కల విత్తనాలు, పండ్ల జాతి చెట్ల విత్తనాలు వినియోగించి రాఖీలు తయారు చేయవచ్చు అని వివరించారు. మనకు కావలసిన, పక్షులు, వన్యప్రాణులు, చెట్లు, దేవుళ్ళ ఆకృతల ఇమేజెస్ మనకు అనువైన సైజులో తీసుకుని జిగురుతో విత్తనా లను దలసరి పేపర్ మీద అంటించడం ద్వారా రాఖీ తయారు చేయవచ్చని అన్నారు. పెద్ద పెద్ద రాఖీలను తయారు చేసి వందల ఏళ్ల నాటి మహావృక్షాలకు కట్టడం ద్వారా వృక్షాబంధన్ కార్యక్రమం నిర్వహించి మహా వృక్షాలను అడవులను సమస్త జీవరాసిని కాపాడుకోవా లని ప్రజానికానికి అవగాహన కల్పించడం అవసరం అన్నారు. ఒకసారి వాడి వదిలేసే ప్లాస్టిక్ తో తయారుచేసిన రాఖీలు వినియోగిం చవద్దని కోరారు. అక్షర విద్యా సంస్థలో నిర్వహిం చిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సునీత, గ్రూప్ విచార సంస్థలు నిర్వహించిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ లలిత, మారికవలస లోని ఇంటెల్లి విద్యాసంస్థలు నిర్వహించిన కార్యక్రమంలో అనిత పలువురు ఉపాధ్యాయులు, పాల్గొని రాఖీలు తయారు చేశారు. యాక్షన్ ఎయిడ్ కర్ణాటక సంస్థ ఫెసిలిటేటర్ ఐ కృష్ణ కుమారి, గ్రీన్ క్లైమేట్ టీం ఎన్జీవో కోఆర్డినేటర్ జె రాజేశ్వరి ఇతరులు పాల్గొన్నారు.

## బియ్యం తూకాల్లో తేడాలోస్తే సహించేది లేదు.

- జీకే వీధి మండల తహాశీల్దార్ అన్నాజీరావు.





**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, ఆగస్టు 6:**ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పేదలకు అందిస్తున్న బియ్యం పంపిణీ సక్రమంగా చేయాలని మండల తహాశీల్దార్ హెచ్.అన్నాజీరావు అన్నారు. మంగళవారం దారకొండ,సీలేరు డి.ఆర్ డిపోలను ఆయన తనిఖీ చేశారు.నెలారంబం నుండి లబ్ధిదారులకు పంపిణీ చేసే రేషన్ బియ్యం తూకల్లో తేడాలు రాకుండా చూసుకోవాలన్నారు.60 సంవత్సరాలు దాటిన వయోవృద్ధులకు ఇంటి వద్దకే బియ్యం పంపిణీ చేయాలని ఆదేశించారు.రేషన్ కార్డుదారులకు ఈ కేవైసీ త్వరత గతిన పూర్తి చేయాలని ఆదేశించారు.అనంతరం దుప్పులవాడ గ్రామ సచివాలయాన్ని సందర్శించి పలు రికార్డులను పరిశీలించారు.పీ ఫోర్ సర్వే, పెండింగ్ మ్యుటేషన్లు పూర్తి చేయాలని ఆదేశించారు. సచివాలయ సిబ్బంది సమయపాలన పాటించి నిబద్ధదతో పౌర సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ లకే బాలమజ్జి, మండల సర్వేయర్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## వంచుల గ్రామంలో వితంతువులకు పింఛన్ పంపిణీ





**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, ఆగస్ట్ 6:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం వంచుల గ్రామ పంచాయతీలో బుధవారం వితంతువుల పింఛన్ల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. స్థానిక సర్పంచ్ వనపల కాసులమ్మ ఆధ్వర్యంలో టీడీపీ మండల అధ్యక్షులు పొత్తూరు కొండలరావు ఇతర కూటమినేతల సమక్షంలో నిర్వహించబడిన ఈ కార్యక్రమంలో, వితంతువులకు ఒక్కొక్కరికి రూ.4000 చొప్పున పింఛనులు అందజేయడమైంది.ఈ సందర్భంగా మాట్లాడిన కొండలరావు, "గత ప్రభుత్వాలలో కనిపించని విధంగా, భర్త మరణించిన వెంటనే భార్యకు పింఛను మంజూరు చేయడం కూటమి ప్రభుత్వం తీసుకున్న శుభపరినామకర నిర్ణయం" అని పేర్కొన్నారు. ఈ విధానం వల్ల వితంతువులకు ఆర్థికంగా కొంత భరోసా లభిస్తుందని అభిప్రాయపడ్డారు.ఈ సందర్భంగా గ్రామస్థులు ఈ నిర్ణయం పట్ల హర్షాతిరేకాలను వ్యక్తం చేశారు. జనసేన పార్టీ పంచాయతీ అధ్యక్షుడు మధుకుమార్, టీడీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు అరడ గాబ్రియేల్ మాట్లాడుతూ, "ఇటువంటి నిర్ణయాలు గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న వితంతువుల కుటుంబాలకు ఆర్థిక భద్రత కల్పించి, భవిష్యత్తుకు ఆశాభరోసా ఇస్తాయి" అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చల్లంగి శ్రీధర్, జనసేన పార్టీ ఉపాధ్యక్షులు గుండ్ల రఘువంశి,అరడ కోటేశ్వరరావు (సోషల్ మీడియా ఇంచార్జ్),వనపల ఈశ్వరరావు (యూత్ అధ్యక్షులు),ముర్ల కోటేశ్వరరావు (టీడీపీ యువత అధ్యక్షులు),ముర్ల భూపతి,శివ (యూనిట్ ఇంచార్జీ సెక్రటరీ) వైసిపి నాయకులు లొంజా గణపతి, అరడ సత్తిబాబు,గంగరాజు, వార్డు సభ్యులు, పిసా కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి సాధ్యం...!

- అభివృద్ధి,సంక్షేమంప్రభుత్వానికిరెండు కళ్ళు...



**కొయ్యూరు, పెన్ పవర్ ఆగస్టు 6:** కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి సంక్షేమం సాధ్యం అవుతుందని టిడిపి మండల ప్రధానకార్యదర్శి తోట దొరబాబు అన్నారు. బుధవారం మండలంలోని
పాడేరు నియోజకవర్గ ఇంచార్జి మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి ఆదేశాల మేరకు మండలంలోని రత్నం పేట పంచాయతీలో కూటమి ప్రభుత్వం అందిస్తున్న సూపర్ 6 పథకం ద్వారా పెన్షన్.తల్లికి వందనం. అన్నదాత సుఖీభవ ఆగస్టు 15 న మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అభివృద్ధి సంక్షేమం కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమాన్ని మండల ప్రధాన కార్యదర్శి తోట దొరబాబు ఆధ్వర్యంలోనిర్వహించడంజరిగింది.ఈకార్యక్రమంలోస్థానిక మాజీ సర్పంచ్ లింగేటి శంకర్రావు. బూత్ ఇంచార్జి కారెం శ్రీ సత్య. కో క్లస్టర్ పాడి వెంకటేష్ . నుకాలమ్మ. నక్క కొండబాబు
గ్రామస్తులు మహిళలు పాల్గొన్నారు

## కాపుల అభ్యున్నతికి నిధులు కేటాయించాలి



- రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న కాపులంతా ఐక్యంగా పని చేశారన్నారు.
- ఈడబ్ల్యూఎస్ లో 5 శాతం రిజర్వేషన్ అమలు చేయాలి
- ప్రభుత్వానికి లేఖ రాసిన ఏపీ కాపు అభివృద్ధి సంక్షేమ సంఘం

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం, ఆగస్టు 6** :ఆంధ్రప్రదేశ్లో 18 శాతంగా ఉన్న కాపుల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం పదివేల కోట్లు కేటాయించి కాపుల అభివృద్ధి సంక్షేమానికి ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టి ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ కాపు అభివృద్ధి సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆరేటి ప్రకాష్ కోరారు. విశాఖ పౌర గ్రంథాలయంలో బుధవారం ఆయన విలేకరుల తో మాట్లాడారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటు లో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న కాపులంతా ఐక్యంగా పని చేశారన్నారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పిలుపుతో సామాజిక వర్గమంతా ఒక్కతాటిపైకి వచ్చి పని చేశారన్నారు. అలాంటి కాపులను అన్ని విధాలుగా ఆదుకోవాల్సిన బాధ్యత ఉందని సూచించారు. ఈడబ్ల్యూఎస్ లో 5 శాతం రిజర్వేషన్ ను పక్కాగా అమలు చేయాలని గతంలో చంద్రబాబు గారు పాస్ చేసిన యాక్ట్ 14/19 అమలు చేస్తూ జారీ చేసిన %+ూ% 45/19 తక్షణమే అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. పీ4 పథకంలో కాపుల సంక్షేమానికి పాటు పడాలన్నారు. జనగణన, కులగణనలో కాపుల వాస్తవ పరిస్థితిని పరిగణనలోకి తీసు కుని సహాయ సహకారాలు అందించా లన్నారు. జనరల్ సెక్రటరీ బి.ఎన్.మూర్తి మాట్లాడుతూ శ్రీకృష్ణ దేవరాయలు జయంతి వర్ధంతులను రాష్ట్ర ప్రభుత్వ కార్యక్రమాలుగా చేపట్టాలన్నా రు. కాపులు ఆర్థికంగా, రాజకీయంగా ఎదిగేలా సహకారం అందించాలని విన్నవించారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ రాశారు.
ఈ కార్యక్రమంలో కాపు నాయకులు కె.వి.వి. ఎస్. సత్యనారాయణ, గొల్లకోట సుబ్బారావు, బి.రామజోగి పాల్గొన్నారు.

## ఇంచార్జ్ ఏవో అనిల్ ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం




**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, ఆగస్ట్ 6:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం సపర్ల, గాలికొండ గ్రామాలలో ఇన్చార్జి ఏవో అనిల్ రాజు ఆధ్వర్యంలో రైతు సదస్సు మరియు పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్త డి.వెంకటేష్ ప్రకృతి వ్యవసాయ సంస్థ ఇంచార్జ్ జి ఆనందరావు పాల్గొని రైతులకు వ్యవసాయ సూచనలు చేశారు. పంటలకు బీమా చేయించుకోవాలని, కౌలు రైతులు హక్కు కార్డును కలిగి ఉండాలని తెలిపారు. పంటలకు వచ్చే చీడపీడల నివారణ గురించి వివరించారు .ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా ఏజెన్సీ యువగళం జీపు జాత.





- ఘనంగా నిర్వహిస్తున్న. ఆదివాసి వారోత్సవాలు.
- ఆదివాసీ గిరిజన సంఘం హుకుంపేట మండలకమిటి
- సన్యాసం పాలెం, మరియు హుకుంపేట
- ముఖ్య అతిథిగా హాజరైన ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర కార్యదర్శి కిల్లో సురేంద్ర

**హుకుంపేట పెన్ పవర్ ఆగస్టు 6.**యువ గళం ఏజెన్సీ జీప్ జాత సన్యాసం పాలెం చేరిన సందర్భంగా సన్యాసం పాలెంలో ప్రపంచ ఆదివాసుల దినోత్సవం. పురస్కరించుకుని ఆదివాసీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో సన్యాసం పాలెం గ్రామంలో గిరిజన సంఘం జండా ఆవిష్కరణ కార్యక్రమంలో ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిల్లోసురేంద్ర, యువగళం జీప్ జాత రథసారధులు ఎస్, ధర్మాన్న పడల్ ముఖ్య అతిథిగా హాజరైయారు అడ్డుమండ చర్పంచ్ గుమ్మ శ్యాం సుందర్ జండా ఆవిష్కరణ చేసి అనంతరం జరిగిన సమావేశంలో ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిల్లోసురేంద్ర యువగళం జీప్ జాత రథసారధులు ఎస్, ధర్మాన్న పడల్ మాట్లాడుతూ
ఆగస్టు 9 తేదీన ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఏజెన్సీలో వందశాతం ఉద్యోగ ఉపాద్యాయ నియామక చట్టం పై స్పష్టమైన ప్రకటన చెయ్యాలని డిమాండ్ చేశారు
ఆదివాసీ హక్కులు చట్టాలు రక్షణకు
జివో నంబర్ 3 స్థానంలో ఏజెన్సీలో వందశాతం ఉద్యోగ ఉపాద్యాయ నియామక చట్టం చెయ్యాలని ఏజెన్సీ స్పెషల్ డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చెయ్యాలి మెగా డీఎస్సీ నుండి ఏజెన్సీ పోస్టులు మినహాయింపు చెయ్యాలని డిమాండ్ చేస్తూ అలాగే వారం పాటు గ్రామ గ్రామాన వారోత్సవాలు విజయవంతం చెయ్యాలని
ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిల్లోసురేంద్ర పిలుపూ నిచ్చారు
యువ గళం ముగింపు సందర్భంగా ఆగస్టు 8 తేదీన పాడేరులో జరిగే మహాధర్నా కు వందలాది ఆదివాసీలు పాల్గొని విజయవంతం చెయ్యాలని పిలుపిచ్చారు ఈ కార్యక్రమంలో ఆదివాసీ గిరిజన సంఘం మండల కార్యదర్శి టీ. కృష్ణారావు మండల నాయకులకు కే అప్పారావు, అప్పలకొండ పడల్ తదితరులు పాల్గొన్నారు

## మరణించిన శిశువుతో బస్సులో ప్రయాణించిన తల్లికి పరామర్శ

- గిరి జన జాగృతి సమన్వయ సమితి
- చిన్న అగ్రహారం గ్రామంలో బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ముర్ల వెంకటరమణ



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్,ఆగస్టు 6:**అల్లూరి సీతారామరాజు జిల్లా జీకేవీధి మండలంలోని చిన్న అగ్రహారం గ్రామానికి చెందిన వంతల లక్ష్మి అనే గిరిజన మహిళ గత శనివారం పాపను జన్మనిచ్చింది.అయితే శిశువు ఆరోగ్య పరిస్థితి విషమించడంతో జీకేవీధి ఆసుపత్రి, ఆపై చింతపల్లి, అనంతరం నర్సీపట్నం ఆసుపత్రులకి తరలించారు. కానీ అన్ని ప్రయత్నాలు విఫలమై బిడ్డ మరణించింది.
ఆపదలో మానవతా దృష్టితో ఎవరూ అండగా లేకపోవడం, శవాన్ని బైక్ పై తరలించాల్సిన పరిస్థితి రావడం హృదయవిదారక ఘటనగా నిలిచింది. ఈ సంఘటన పత్రికల్లో వెలుగులోకి రావడంతో గిరిజనుల సమస్యలపై చురుకుగా స్పందించే గిరి జనజాగృతి సమన్వయ సమితి అధ్యక్షుడు ముర్ల వెంకటరమణ, రాష్ట్ర కాంగ్రెస్ ఎస్టీ సెల్ చైర్మన్ రీమల నవ భరత్ తదితరులు ఆ కుటుంబాన్ని పరామర్శించారు.ఈ సందర్భంగా ముర్ల వెంకటరమణ మాట్లాడుతూ "ఆ తల్లిని చూసిన క్షణమే గుండె బరువైంది. ముఖంలో రక్తహీనత, శరీరానికి శ్రమ.. అన్నీ స్పష్టంగా కనిపించాయి. అనాథల్లా బిక్కుబిక్కుమంటూ తిండి లేక, నిద్ర లేక నర్సీపట్నం ఆసుపత్రిలో గడిపిన రాత్రి.. కన్నవారికి కన్నీటి ఘడియలు. తెల్లవారగానే మృత శిశువును దాచుకొని బస్సులో భయంతో ప్రయాణించాల్సిన పరిస్థితి వారికి వచ్చిందంటే చాలా బాధాకరం.అలాగే, "ఇలాంటి దారుణ పరిస్థితుల్లో కనీసం ఆ తల్లికి పూర్తిగా వైద్యం అందించాల్సిన అవసరం ఉంది. వైద్యశాఖ, స్థానిక అధికారులు బాధ్యతగా వ్యవహరించాలి. ఆదివాసీలకు ఆసరాగా నిలిచేలా నిబంధనలను బలోపేతం చేయాలి. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలి" అని కోరారు. ప్రాంత ప్రజలతో పాటు, అధికారులు, ప్రజాప్రతినిధులు సమాజం పట్ల బాధ్యతతో స్పందించాలని, నిరక్షరాస్యులు, మారుమూల వాసులైన గిరిజనులకు కనీసం అత్యవసర పరిస్థితుల్లో సాయం అందేలా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

## జనసేన విస్తృత పర్యటన.



**అరకులోయ పెన్ పవర్ 7:**అల్లూరి సీతారామరాజు జిల్లా అరకువేల్లి మండలం లోతేరు పంచాయితీ వివిధ గ్రామాలలో జనసైనికులు బుధవారం విస్తృత పర్యటనలు చేశారు. విశాఖ ఉమ్మడి జిల్లా కార్యనిర్వాహక సభ్యుడు సమర్థి. రఘునాథ్ మాట్లాడుతూ ప్రతి పంచాయతీలో బూత్ కమిటీలను ఏర్పాటు చేస్తున్నామని అలాగే వారిని గుర్తించి మండల కమిటీలో కూడా స్థానం కల్పిస్తామని. జనసేన పార్టీ సిద్ధాంతాన్ని ప్రతి యొక్క గిరిజన యువత గ్రామాలలో తెలియపరచాలని మనమందరము సమిష్టిగా కృషిచేసి జనసేన పార్టీ బలోపేతానికి శ్రీకారం చుట్టాలని రాజకీయానికి అతీతంగా పనిచే యాలని. జనసేన పార్టీలో కష్టబడిన వారికి పార్టీ ఎప్పుడు గుర్తింపచేస్తుందని దీన్ని మనం అందరం గ్రహించి పార్టీ కోసం ముందుకు సాగాలని యువత నీ ఉద్దేశించి మాట్లాడారు. 27 గ్రామాలు కలిగిన లోతేరు పంచాయతీకి ఏ గ్రామానికి ఎలాంటి సమస్యలు ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి విశాఖ జిల్లా జనసేన రూరల్. సంయుక్త కార్యదర్శి. బంగురు.రామదాస్. ఉమ్మడి విశాఖ జిల్లా జనసేన రూరల్ సంయుక్తకార్యదర్శి. కోనేడి లక్ష్మణరావు. పరదాని సురేష్. జనసేన ఎంపీటీసీ. నైయనా సత్తిబాబు. మండల జనసేన నాయకులు. ముత్యం ప్రసాద్. దుంబ్రిగూడ మండల జనసేన ఉపాధ్యక్షులు కోనేడి చిన్నారావు. కిల్లో అర్జున్. అరకు వేలి మండలం మాజీ ఉప సర్పంచ్. ఇల్లు సత్యానందం. లోతేరు పంచాయతీ జనసేన నాయకులు తాంగుల.రవి,తాంగుల బిస్వాద్, కిల్లో త్రీనాద్,కో గేశ్వరరావు,ప్రసాద్ యూత్ మెంబర్లు తదితరులు పాల్గొన్నారు

# కాళేశ్వరం కుస్తీ.... ఎవరికి లాభం?



**హైదరాబాద్ పెన్ పవర్:** తెలంగాణ రాజకీయాలను కుదిపేస్తున్న కాళేశ్వరం ప్రాజెక్టు వ్యవహారం.. ఎవరికి మేలు చేస్తుంది? ఎవరికి మైనస్ అవుతుంది?. ఇదీ.. ఇప్పుడు రాష్ట్రంలో జరుగుతున్న చర్చ. అవినీతిని ఎవరూ సహించరు. పైగా నిజంగానే ప్రజాధనం వృథా అయితే.. ఎవరు మాత్రం చర్యలు తీసుకోకుండా ఉండమని చెబుతారు? సో.. ఈ కోణంలో ఆలోచన చేస్తే.. ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం చెబుతున్న ప్రకారం..చర్యలు తీసుకోవాల్సిందే. కానీ, ఇక్కడే తటపటాయింపు చోటు చేసుకుంది. ఏ కార్యక్రమం చేపట్టినా.. కొంత నిధులు వృథా అవుతాయి. వాటికి కారణాలు కూడా ఉంటాయి. అంతే తప్ప.. ప్రధాన ప్రాజెక్టే అవినీతి అంటే.. మాత్రం ప్రభుత్వానికి ఇబ్బంది. వాస్తవానికి ఇదే ఇప్పుడు ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్‌కు కలిసి వస్తున్న అంశం. తమను ఉద్దేశ పూర్వకంగానే వేధిస్తున్నారని.. కేసీఆర్‌పై కక్షసాధింపు కోసమే ఇలా చేస్తున్నారన్న వాదన బలంగా ప్రజల్లోకి వెళ్లే ప్రయత్నం చేస్తున్నా రు. నిజానికి తెలంగాణ సాధన తర్వాత.. కట్టిన అతిపెద్ద ఏకైక ప్రాజెక్టు కాళేశ్వరం. దీని నుంచి 2 లక్షల ఎకరాలకు పైగానే సాగు భూమికి నీరు అందుతుంది. అలానే 132 గ్రామాలకు తాగునీరు కూడా అందుతుంది. దీనిని ఎవరూ వ్యతిరేకించడం లేదు. ప్రభుత్వం కూడా.. దీనిపై ఆచితూచి వ్యవహరిస్తోంది. అసలు ప్రాజెక్టే తప్పని ప్రభుత్వం కూడా చెప్పడం లేదు. కానీ, అవినీతి జరిగిందని అంటున్నారు. ఈ అవినీతిని నిరూపించి.. కేసీఆర్ పై చర్యలు తీసుకునే విషయంలో అధికార పార్టీలోనే విబేదాలు పొడచూపుతుండడం ఇప్పుడు చర్చకు దారితీస్తోంది. కాటగారికల్‌గా.. కేసీఆర్ తప్పులు ఎత్తి చూపించినా.. ఆయనపై చర్యలు తీసుకునే విషయంలో కేసీఆర్ ఉన్న ఇమేజ్.. ప్రజల్లో నెలకొన్న సెంటిమెంటు వంటివి అడ్డువస్తున్నాయన్నది కీలక నాయకులు చెబుతున్న మాట.

ఒకవేళ.. ప్రభుత్వమే.. కనుక కాళేశ్వరం ప్రాజెక్టు కమిషన్ రిపోర్టును అడ్డు పెట్టుకుని కేసీఆర్‌ను అరెస్టు చేయదలిస్తే... దీనిని ఆయన మాత్రం ఎందుకు తేలికగా తీసుకుంటారు?. సీరియస్‌గానే వ్యవహరిస్తారు. ఈ క్రమంలోనే బిగ్ ప్లాన్ దిశగా కేసీఆర్ అడుగులు వేస్తున్నారు. ప్రజల మధ్య ఉండేందుకు ఆయన ప్రణాళికలు చేస్తున్నారు. తద్వారా తన అరెస్టే అనివార్యమైతే.. అది ఇంట్లో కాదు.. ప్రజల మధ్యే జరగాలన్నది ఆయన వ్యూహం. తద్వారా.. తెలంగాణ సాధకుడినే అరెస్టు చేశారన్న సెంటిమెంటును ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లాలని ప్రయత్నిస్తున్నారు. సో.. ఈ నేపథ్యంలో కాళేశ్వరం కుస్తీ వ్యవహారం.. కాంగ్రెస్ కంటే కూడా.. బీఆర్ఎస్‌కు లాభించేలా చేసుకునే ప్రతిపాదన అయితే.. తెరమీదికి వస్తోంది. మరి ఏం జరుగుతుందో చూడాలి.

# కూల్చుతామన్న 'ఫాంహౌజ్' నుంచే బీఆర్ఎస్ ను చీల్చుతున్న బీజేపీ



**హైదరాబాద్ పెన్ పవర్:** మానసిక ప్రశాంతత, రాజకీయ రణగొణ ధ్వనులకు దూరంగా అధినేత కేసీఆర్ అత్యధిక సమయం గడిపే ఫాంహౌజ్ కారణంగా బీఆర్ఎస్ ను ప్రత్యర్థి పార్టీలు తరచూ విమర్శిస్తుంటాయి. ఫాంహౌజ్ పార్టీ అని కూడా ఎద్దేవా చేస్తుంటాయి. సరిగ్గా మూడేళ్ల కిందట మరో ఫాంహౌజ్ తెలంగాణ రాజకీయాల్లో కలకలం రేపింది. అదే హైదరాబాద్ శివారులోని మొయినాబాద్ ఫాంహౌజ్. బీఆర్ఎస్ కు చెందిన నలుగురు ఎమ్మెల్యేలకు రూ.వందకోట్లు, కాంట్రాక్టులు ఎరవేసి వారిని బీజేపీలోకి చేర్చుకునేందుకు ప్రయత్నం జరిగిందని బీఆర్ఎస్ ఆరోపించింది. దీనిపై అధినేత కేసీఆర్ కు ముందే ఉప్పందడంతో మొయినాబాద్ ఫాంహౌస్ కుట్రను భగ్నం చేశామని చెప్పుకొచ్చింది. ఇది జరిగింది 2022 నవంబరులో వచ్చిన మునుగోడు ఉప ఎన్నికకు ముందు.

**ఆ ఎమ్మెల్యేలను వెంటేసుకుని..**

ఎమ్మెల్యేల కొనుగోలు వ్యవహారాన్ని బీఆర్ఎస్ మునుగోడు ఉప ఎన్నికల్లో బలంగా ఉపయోగించుకుంది. బీజేపీ వల విసిరిన ఎమ్మెల్యేలు (గువ్వల బాలరాజు-అచ్చంపేట, పైలట్ రోహిత్ రెడ్డి-తాండూరు, బీరం హర్షవర్ధన్ రెడ్డి-కొల్లాపూర్, రేగా కాంతారావు-పినపాక) ను కేసీఆర్ తన వెంట ప్రచారంలో తిప్పారు. మీడియా సమావేశంలోనూ వారిని చూపించారు. రూ.వంద కోట్లకూ తలగ్గొని తమ ఎమ్మెల్యేలు అంటూ గొప్పగా చెప్పారు. ఇదంతా ఫలించి మునుగోడు ఉప ఎన్నికలో బీఆర్ఎస్ పది వేల ఓట్లతో గెలుపొందింది.

**నాడు బీజేపీకి దెబ్బ**

మునుగోడు ఎమ్మెల్యేగా ఉన్న కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కాంగ్రెస్ కు రాజీనామా చేసి 2022లో బీజేపీ అభ్యర్థిగా బరిలో దిగారు. బలమైన నాయకుడు అయిన ఆయనను ఓడించడం కష్టమే అనే అభిప్రాయం ఏర్పడింది. మునుగోడులో బీజేపీ జెండా ఎగరడం ఖాయం అని అందరూ భావించారు. కానీ, చివర్లో ఎమ్మెల్యేల కొనుగోలుకు బీజేపీ ప్రయత్నం చేసిందంటూ కేసీఆర్ బ్రహ్మాస్త్రాన్ని బయటకు తీసి విజయం సొంతం చేసుకున్నారు.

**ఇప్పుడు అక్కడి నుంచే మొదలు..**

తెలంగాణలో అధికారం అనే కలను సాకారం చేసుకునే దిశలో... మునుగోడు ఉప ఎన్నికలో గెలుపు అత్యంత అవసరం అని బీజేపీ భావించింది. కానీ, ఆ ఓటమితో అంతా మారిపోయింది. సరిగ్గా ఏడాది తర్వాత జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో వెనుకబడిపోయింది. మునుగోడులో ఓటమి, అసెంబ్లీ ఎన్నికల్లో వెనుకబాటుకు పరోక్ష కారణం.. మొయినాబాద్ ఫాంహౌజ్ అంశమేనని కమలనాథుల భావన. అందుకనే అక్కడినుంచే నరుక్కొచ్చే పని చేస్తోంది. ఇందులో భాగంగానే తాజాగా అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజును ఆపరేషన్ ఆకర్ష్ లో తమవైపు తిప్పుకొంది. మొయినాబాద్ ఫాంహౌజ్ ఘటనలో ఉన్న మరో ఎమ్మెల్యే కూడా తర్వలో బీజేపీలో చేరతారని చెబుతున్నారు. అంటే.. ఎక్కడైతే పోగొట్టుకున్నామో అక్కడే మళ్లీ వెదుక్కోవడం అన్నమాట. నాడు కేసీఆర్ ఈ అంశాన్ని జాతీయ స్థాయికి తీసుకెళ్లి.. నరేంద్ర మోదీ ప్రభుత్వాన్ని పడగొడతామని ప్రకటనలు చేశారు.

**నాడు నేడు బీఎల్ సంతోష్...**

బీఎల్ సంతోష్.. కర్ణాటకకు చెందిన బీజేపీ అగ్రనేత. జాతీయ ప్రధాన కార్యదర్శి (సంస్థాగత). బీజేపీలో మోస్ట్ పవర్ ఫుల్. అలాంటి బీఎల్ సంతోష్‌ను ఎమ్మెల్యేల కొనుగోలు కేసులో బీఆర్ఎస్ ప్రధాన పాత్రధారిగా పేర్కొంది. ఆయన అరెస్టుకు సైతం ప్రయత్నాలు సాగించింది. ఇప్పుడు అదే బీఎల్ సంతోష్.. నాటి మొయినాబాద్ ఫాంహౌజ్ ఎమ్మెల్యేలు బీజేపీలో చేరడంలో కీలక పాత్ర పోషిస్తున్నారు. గువ్వలతో పాటు మరో మాజీ ఎమ్మెల్యే ఆయనను కలుసుకోవడమే దీనికి నిదర్శనం.

# అమరావతికి రాజముద్ర.... శుభవార్త అపుడేనా ?



**హైదరాబాద్ పెన్ పవర్:** అమరావతి రాజధాని. ఇది అందరికీ తెలుసు. ఏపీ వారికి ఇంకా బాగా తెలుసు. ఎందుకంటే రోజూ అదే విషయం మీద అంతా మాట్లాడుకుంటారు కాబట్టి. అయితే అమరావతిని రాజధాని అని అనుకుంటే సరిపోదు కదా. దానికి చట్టబద్ధత అవసరం కదా అన్న చర్చ అయితే ఉంది. అమరావతిని రాజధానిగా చేసుకుంటూ ఇప్పటికి పదకొండేళ్ల క్రితం అక్కడ శంకుస్థాపనలు చేశారు. అక్టోబర్ 22న జరిగిన ఆ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోడీ హాజరై శ్రీకారం చుట్టారు. ఇక మరోసారి తాజాగా అమరావతి పునర్ నిర్మాణ పనులకు కూడా నరేంద్ర మోడీ వచ్చారు. అయితే ఈ పదకొండేళ్ళ మధ్యలో అమరావతి రాజధానికి చట్టబద్ధత అయితే రాలేదు. ఎందుకు రాలేదు అంటే...

**గెజిట్ నోటిఫికేషన్ లో :**

ఒక రాష్ట్రానికి ఫలానా నగరం లేదా ప్రాంతం అతి ముఖ్య పట్టణం అని కేంద్రం గుర్తించాలి. ఆ ముఖ్యపట్టణం రాజధానిగా అవుతుంది. పాలనాపరంగా అక్కడ నుంచే అంతా జరుగుతుంది. అలా దేశంలో ప్రతీ రాష్ట్రానికీ రాజధానిని కేంద్రం గెజిట్ నోటిఫికేషన్ ద్వారా గుర్తించింది. కానీ ఏపీలో అమరావతికి మాత్రం ఆ గుర్తింపు అయితే ఇప్పటిదాకా లేదు. దశాబ్దం పైగా జరిగిపోతున్నా అమరావతి ఒక రాజధానిగా అధికారిక గుర్తింపుని పొందలేకపోయింది.

**డబుల్ ఇంజన్ సర్కార్ అయినా :**

కేంద్రంలో ఎన్డీయే ఉంది. రాష్ట్రంలో కూడా ఎన్డీయే ప్రభుత్వం ఉంది. ఇలా రెండు ప్రభుత్వాలూ ఒక్కటే ట్యూన్ తో సాగుతున్నాయి. అక్కడ టీడీపీ మంత్రులు ఉంటే ఇక్కడ ప్రభుత్వంలో బీజేపీ మంత్రి ఉన్నారు. అయినా ఏపీకి రాజధాని హోదా అన్నది అధికారికంగా దఖలు పడలేదు. ఇలా ఎందుకు జరుగుతోంది అన్నదే చర్చగా ఉంది. ఈ రోజున చూస్తే కేంద్రంలో నరేంద్ర మోడీ నాయకత్వంలోని ఎన్డీయే ప్రభుత్వానికి ఏపీలోని టీడీపీ ఎంపీలే ఆక్సిజన్ గా ఉన్నారు. మరి అమరావతి ఏపీకి రాజధాని అన్న గెజిట్ నోటిఫికేషన్ రావడానికి ఎక్కడ ఏ స్థాయిలో ఆలస్యం అవుతోంది అన్నదే చర్చగా ఉంది.

**మూడు ముక్కలాట అందువల్లనే :**

ఏపీకి అధికారిక ముద్రతో రాజధాని అన్నది లేకపోవడం వల్లనే వైసీపీ ప్రభుత్వ హయాంలో మూడు ముక్కలాట సాగింది అని అంతా అంటున్నారు. ప్రత్యేకించి రాజధాని అంటే ఫలానాది అని చెప్పుకునే వీలు లేకుండా పోయింది అని అంటున్నారు. ఇపుడు చూస్తే అమరావతి రాజధాని అన్నది ఏపీలోని అయిదు కోట్ల మంది ప్రజానీకం ముక్తకంఠంతో ఆమోదిస్తున్నారు. 94 శాతం స్ట్రైక్ రేట్ తో కూటమికి సీట్లను ఓట్లను జనాలు కట్టబెట్టారు. ఏపీకి రాజధాని ఒక సెంటిమెంట్ గా మారింది. ఇక అమరావతి రాజధాని నిర్మాణానికి కూటమి ప్రభుత్వం గత ఏడాదిగా చురుకుగా పనిచేస్తోంది. ఈ నేపథ్యంలో రాజ ముద్ర మీద ఇంకా ప్రకటన రాకపోవడం మీదనే అంతా ఆలోచిస్తున్నారు.

**రైతుల మదిలో మాట :**

తాజాగా అమరావతి రైతులను కలసి మాట్లాడినపుడు కూడా వారు అమరావతికి రాజధానిగా అధికార ముద్ర ఉండాలని కోరారు. గెజిట్ నోటిఫికేషన్ తొందరగా రావాలని వారు బలంగా కోరుకుంటున్నారు. రెండవ విడత భూసేకరణకు తమకు ఎలాంటి అభ్యంతరాలు లేవని అమరావతిని ఏపీకి శాశ్వత రాజధానిగా అధికారికంగా గుర్తించాలని అంటున్నారు. ఇది ఎంత తొందరగా ప్రక్రియ సాగితే అంత మంచింది అని కూడా చెబుతున్నారు.

**బీజేపీ నుంచి భరోసా :**

ఏపీ బీజేపీ ప్రెసిడెంట్ గా నియమితులైన పీవీఎన్ మాధవ్ జిల్లా పర్యటనలు చేస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన గుంటూరు పర్యటన నేపథ్యంలో అమరావతి రైతులు కలిశారు. వారు తన మనసులో మాటను ఆయనకు చెప్పారు. ఈ క్రమంలో పీవీఎన్ మాధవ్ వారికి హామీ ఇచ్చారు. అమరావతికి రాజముద్ర దక్కేలా చూస్తామని అన్నారు. గెజిట్ నోటిఫికేషన్ ద్వారా అమరావతికి అధికార ముద్ర పడేలా చూస్తామని ఆయన భరోసా ఇచ్చారు. మొత్తం మీద తొందరలోనే అమరావతికి రాజముద్ర పడుతుందని అంతా ఆశిస్తున్నారు. అది కనుక జరిగితే అమరావతి ఏపీకి శాశ్వత రాజధానిగా పక్కా అధికార ముద్రతో ఉంటుంది అని అంటున్నారు.

# గేమింగ్ యాప్ ప్రమోషన్ వివాదంపై హీరో విజయ్ దేవరకొండ స్పందన



**హైదరాబాద్ పెన్ పవర్:** టాలీవుడ్ యువ కథానాయకుడు విజయ్ దేవరకొండ ఇటీవల బెట్టింగ్ యాప్ ప్రమోషన్ ఆరోపణలపై తన మీద వచ్చిన విమర్శలకు గట్టిగా స్పందించారు. %ూ%23 అనే గేమింగ్ యాప్‌కు మాత్రమే తాను ప్రచారం చేశానని, అది పూర్తిగా చట్టబద్ధమైన యాప్ అని ఆయన స్పష్టం చేశారు. గేమింగ్ యాప్‌లు, బెట్టింగ్ యాప్‌లు ఒకటే కాదని, రెండూ వేర్వేరు అని ప్రజలు అర్థం చేసుకోవాలని ఆయన కోరారు.

**ఈడీ విచారణకు పూర్తి సహకారం**

ఇటీవల ఈడీ (ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్) విచారణకు హాజరైన సందర్భంగా ఆయన తన బ్యాంక్ లావాదేవీలు, తీసుకున్న మొత్తం, కాంట్రాక్టు వివరాలు వంటి అన్ని పత్రాలను సమర్పించారు. "నేను ఎప్పుడూ చట్టానికి లోబడి ఉండే సంస్థలకే ప్రమోషన్ చేశాను. తెలంగాణలో %ూ%23 యాప్ అందుబాటులో కూడా లేదు. నేను తీసుకున్న డబ్బులు కాంట్రాక్టు ఆధారంగానే తీసుకున్నాను. ఈ వివరాలన్నీ ఈడీకి ఇచ్చాను" అని విజయ్ వివరించారు.

**మీడియాపై ఆగ్రహం**

కొన్ని మీడియా ఛానెళ్లు తనను బెట్టింగ్ యాప్‌లను ప్రమోట్ చేస్తున్నట్టుగా తప్పుడు ప్రచారం చేస్తున్నాయని విజయ్ దేవరకొండ ఆవేదన వ్యక్తం చేశారు. "నేను ప్రమోట్ చేసింది గేమింగ్ యాప్ మాత్రమే.

దాన్ని బెట్టింగ్ యాప్‌గా చూపించడం అన్యాయం. ఆ మీడియా సంస్థలు వెంటనే తమ వార్తలను తొలగించాలి" అని ఆయన డిమాండ్ చేశారు.

ఈ వివాదంపై విజయ్ దేవరకొండ మాట్లాడుతూ తాను చట్టాన్ని గౌరవించే వ్యక్తిని అని, తనపై వస్తున్న తప్పుడు ప్రచారాలు ఆపాలని కోరారు. నిజాలు ప్రజల ముందుకు రావాలని, న్యాయబద్ధంగా, పారదర్శకంగా పనిచేసేవారు ఎల్లప్పుడూ నిలబడతారని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# వీసా ఆలస్యం.. విద్యార్థులకు ఆశగా మారిన అమెరికా చదువు!




**హైదరాబాద్ పెన్ పవర్:** సాధారణంగా చాలామంది విద్యార్థులు అమెరికాలో చదవాలని ఎన్నో కలలు కంటూ ఉంటారు. అందుకు దిశగా అడుగులు వేస్తారు కూడా.. అయితే ప్రస్తుతం ఎదురవుతున్న పరిస్థితులను చూస్తుంటే.. ఎందుకు అమెరికాలో విద్యను ఎంచుకున్నాము అని విద్యార్థులు కూడా తలలు పట్టుకుంటున్నారు. ఉన్నత విద్య కోసం అమెరికాలోని ప్రముఖ విశ్వవిద్యాలయాల్లో అడ్మిషన్ తీసుకున్న అంతర్జాతీయ విద్యార్థులు.. ఇప్పుడు తీవ్ర అవస్థలు పడుతున్నారు. అసలు విషయంలోకి వెళ్తే.. తాజాగా ఏర్పడిన సరికొత్త నిబంధనల వల్ల వారికి వీసాల జారీలో తీవ్ర జాప్యం చోటుచేసుకుంది. ఇప్పటికే విద్యా సంవత్సరం ప్రారంభమైనా .. తాము తరగతులకు వెళ్లకపోతుండడంతో పలువురు విద్యార్థులు కూడా ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వాస్తవానికి వీసా అపాయింట్మెంట్ నిలిపివేతను జూన్ మధ్యలోనే తొలగించినా.. నెల రోజులు దాటుతున్నా.. ఈ ప్రక్రియ ఇంకా వేగవంతం కాలేదు. దీంతో వేల మంది విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ ప్రభావం ఇటు విద్యార్థులపైనే కాదు అమెరికా విద్యా వ్యవస్థపై కూడా ప్రతికూల ప్రభావాన్ని చూపిస్తోంది. అక్కడి విశ్వవిద్యాలయాల బడ్జెట్లు, ఉన్నత విద్యా కేంద్రం.. అమెరికా ఇమేజ్ ని కూడా దెబ్బతీస్తోందని చెప్పవచ్చు.

ఇప్పటికే దక్షిణ కాలిఫోర్నియాలోని ఫుర్మాన్ యూనివర్సిటీలో ఈ ఏడాది కేవలం 562 మంది మాత్రమే కొత్త విద్యార్థులు తమ పేరును నమోదు చేసుకున్నారు. గత ఏడాది 613 మంది నమోదు కాగా.. వీసా కారణంగానే ఇప్పుడు విద్యార్థుల సంఖ్య కూడా తగ్గిపోయిందని చెప్పవచ్చు.అటు అమెరికాలోని హరిజోనా స్టేట్ యూనివర్సిటీలో కూడా దాదాపు 1,000 మంది అంతర్జాతీయ విద్యార్థులకు వీసాలు రాలేదు. ఈ విషయాన్ని ఈ యూనివర్సిటీ ప్రెసిడెంట్ మైఖేల్ క్రో వెల్లడించారు.ముఖ్యంగా భారత్ - చైనా విద్యార్థులకు వీసా మంజూరులో ఏడు రెట్ల వ్యత్యాసం ఉన్నట్లు ఒక టాప్ యూనివర్సిటీ అధికారి కూడా వెల్లడించారు. కేవలం 100 మంది వరకు అంతర్జాతీయ విద్యార్థులు నమోదు చేసుకునే చిన్న కాలేజీలపై కూడా ఇప్పుడు ఈ ప్రభావం భారీగా పడుతోంది.ఇకపోతే వీసా రాక ఇబ్బందులు పడుతూ.. సకాలంలో తరగతులకు హాజరుకాలేని వారికోసం కొన్ని విద్యాసంస్థలు కూడా ప్రత్యామ్నాయాలను వెతుకుతున్నాయి. అటు అరిజోనా యూనివర్సిటీ ఇలా వీసా రాక ఇబ్బంది పడుతున్న విద్యార్థుల కోసం లండన్ లో క్యాంపస్ నిర్వహిస్తోంది. యూఎస్ నార్త్ ఈస్టర్ విశ్వవిద్యాలయం రిమోట్ లర్నింగ్ ఆప్షన్ ను అందుబాటులోకి తీసుకొచ్చింది. హార్వర్డ్ కెన్నడీ స్కూల్ కూడా తాత్కాలికంగా తమ విద్యార్థులకు సరైన విద్యను అందించడానికి యూనివర్సిటీ ఆఫ్ టొరంటో లోని ముంక్స్ స్కూల్లో అవకాశం కల్పించేలా పరిశీలనలు చేస్తోంది. ఇలా వీసాల ఆలస్యంతో అంతర్జాతీయ విద్యార్థులు సరైన సమయంలో విద్యను అందుకోవడంలో వెనుకడుగు పడుతోందని చెప్పవచ్చు. అటు విద్యార్థులకు సమయం వృథా.. ఇటు యూనివర్సిటీలపై ఆర్థిక భారం కూడా పెరగనుంది. ఇకపోతే ట్రంప్ కార్యవర్గం చర్యలతో ఉన్నత విద్యకు బలమైన కేంద్రంగా ఉన్న అమెరికా ఇప్పుడు ఆ స్థానం కోల్పోయేలా కనిపిస్తోందని.. వీసా కారణంగా అమెరికా వెళ్లలేని ఎంతోమంది విద్యార్థులు కెనడా, ఆస్ట్రేలియా, యూకే యూనివర్సిటీలో చేరుతున్నట్లు సమాచారం. మొత్తానికైతే అక్కడ నిర్ణయాలు అక్కడ ఆర్థిక వ్యవస్థ పైనే ప్రభావం చూపుతున్నాయని మరి కొంతమంది హెచ్చరిస్తున్నారు . మరి దీనిపై అటు ప్రభుత్వాలు ఎలాంటి నిర్ణయం తీసుకుంటాయో చూడాలి.

# రోహిత్, కోహ్లీలకు బీసీసీఐ బిగ్ షాక్.. 2027 వరల్డ్ కప్‌కు యంగ్ టీమిండియా



**హైదరాబాద్ పెన్ పవర్:** టీమిండియా స్టార్ క్రికెటర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ ప్రస్తుతం వన్డే క్రికెట్ లో మాత్రమే కొనసాగుతున్నారు. టీ20, టెస్ట్ కెరీర్ కు రిటైర్మెంట్ ప్రకటించిన రోకో జోడీ వన్డే క్రికెట్ లో మాత్రమే కొనసాగడానికి కారణం లేకపోలేదు. సౌతాఫ్రికా వేదికగా 2027లో జరగనున్న వన్డే వరల్డ్ కప్ ఆడాలని రోహిత్, కోహ్లీ నిర్ణయించుకున్నారు. వన్డే వరల్డ్ కప్ ఆడడంపై వీరు అనేక సందర్భాల్లో తమ ఆసక్తిని తెలిపారు. అయితే వీరికి బీసీసీఐ ఊహించని షాక్ ఇవ్వనుంది. 2027 వన్డే వరల్డ్ కప్ కోసం ఇప్పటి నుంచే కుర్రాళ్లను సిద్ధం చేయనున్నట్టు సమాచారం. వరల్డ్ కప్ కు మరో రెండున్నరేళ్ల సమయం ఉంది. ప్రస్తుతం రోహిత్, కోహ్లీ వన్డే ఫార్మాట్ మాత్రమే ఆడడంతో వారి ఫామ్ ఆందోళన కలిగిస్తుంది. వీరిద్దరూ ఆ సమయానికి ఫిట్ నెస్ తో పాటు ఫామ్ లో ఉంటారంటే ఖచ్చితంగా చెప్పాలని పరిస్థితి. టెస్ట్ క్రికెట్ లో పేలవ ఫామ్ కారణంగానే ఈ ఇద్దరూ సుదీర్ఘ ఫార్మాట్ కు రిటైర్మెంట్ ప్రకటించారు. ఒక్క ఫార్మాట్ ఆడడంతో వీరి ఫామ్ ప్రస్నార్థకంగా మారింది. బీసీసీఐ కూడా రోహిత్, కోహ్లీ జోడీ ఖచ్చితంగా జట్టులో ఉంటారనే గ్యారంటీ ఇవ్వలేకపోతుంది. ఈ ఇద్దరు దిగ్గజ క్రికెటర్లు లేకపోయినా ఇటీవలే ఇంగ్లాండ్ తో జరిగిన టెస్ట్ సిరీస్ ను టీమిండియా అద్భుతంగా ఆడి 2-2 తో సమం చేసుకుంది. రోహిత్ శర్మను తప్పించి గిల్ కు వన్డే కెప్టెన్సీ బాధ్యతలు అప్పగించాలని బీసీసీఐ భావిస్తోంది. దానికి తగ్గట్టుగా ప్రణాళికలు రచిస్తోంది. ప్రస్తుతం రోహిత్ వయసు 38 కాగా కోహ్లీ వయసు 36. ఈ ఇద్దరూ తిరిగి జట్టులోకి రావడం ఖాయం. ఈ ఏడాది అక్టోబర్‌లో ఆస్ట్రేలియాలో మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్ ఆడతారు. ఆ తర్వాత నవంబర్-డిసెంబర్‌లో దక్షిణాఫ్రికాతో స్వదేశంలో సిరీస్ ఆడతారు. అయితే 2027 వన్డే వరల్డ్ కప్ కు మాత్రం వీరు ఆడడం అనిశ్చితిగానే ఉంది. 2023 వన్డే వరల్డ్ కప్ ఫైనల్లో ఆస్ట్రేలియా చేతిలో టీమిండియా ఓడిపోయింది. ఈ ఓటమి భారత జట్టుకు బిగ్ హార్ట్ బ్రేక్ అనే చెప్పాలి.

# బుమ్రా గురించి నెగటివ్‌గా మాట్లాడొద్దు.. నెటిజన్స్‌కు సచిన్ రిక్వెస్ట్

**హైదరాబాద్ పెన్ పవర్:** బుమ్రా భారత టెస్ట్ జట్టులో ఉంటే మన జట్టు గెలవడం కంటే ఎక్కువగా ఓడిపోతుంది. ఇటీవలే ముగిసిన ఇంగ్లాండ్ సిరీస్ లోనే కాదు బుమ్రా కెరీర్ ప్రారంభం నుంచి ఈ బ్యాడ్ సెంటి మెంట్ కొనసాగుతూనే వస్తుంది. 2018లో బుమ్రా అరంగేట్రం చేసినప్పటి నుండి బుమ్రా ఆడని 28 టెస్ట్ మ్యాచ్‌ల్లో ఇండియా ఐదు మాత్రమే ఓడిపోయింది. 20 మ్యాచ్‌ల్లో విజయం సాధించగా.. మరో మూడు డ్రాగా ముగిశాయి. దీంతో ఇప్పుడు బుమ్రాపై సరదాగా సోషల్ మీడియాలో ట్రోలింగ్ సాగుతోంది. ఈ సమయంలో క్రికెట్ గాడ్ సచిన్ టెండూల్కర్.. బుమ్రా గురించి తన ఆలోచనలను షేర్ చేసుకున్నాడు. బుమ్రా గురించి సచిన్ మాట్లాడుతూ.. "జనాలు ఏం మాట్లాడుకుంటున్నారో నాకు తెలుసు. బుమ్రా లేకుండా భారత జట్టు రెండు టెస్టులు గెలిచింది. జనాలు దీన్ని నెగటివ్ కోణంలో చూడకండి. నిజం చెప్పాలంటే ఇది కేవలం యాధృచ్ఛికం మాత్రమే". అని సచిన్ రెడ్డిట్ వీడియోలో అన్నారు. ఈ సందర్భంగా బుమ్రా ప్రదర్శన గురించి సచిన్ స్పందించాడు. "బుమ్రా చాలా బాగా ఆడాడు. మొదటి టెస్ట్‌లో ఐదు వికెట్లు పడగొట్టాడు. అతను రెండవ మ్యాచ్ ఆడలేదు. కానీ లార్డ్స్‌లో జరిగిన మరోసారి అతను 5 వికెట్లు పడగొట్టాడు. అతను ఆడిన 3 టెస్ట్‌లలో రెండుసార్లు ఐదు వికెట్లు పడగొట్టాడు. చాలా క్వాలిటీ బౌలర్. నేను అతన్ని అగ్రస్థానంలో ఉంచుతాను". అని టెండూల్కర్ చెప్పుకొచ్చాడు.



ఇంగ్లాండ్ తో జరిగిన 5 మ్యాచ్ ల టెస్ట్ సిరీస్ లో బుమ్రా ఆడని మ్యాచ్ ల్లో భారత జట్టు టెస్టుల్లో అద్భుత విజయాలను సాధిస్తూ వచ్చింది. తాజాగా ఇంగ్లాండ్ తో ముగిసిన 5 మ్యాచ్ ల టెస్ట్ సిరీస్ ను ఇండియా 2-2 తో సిరీస్ సమం చేసింది. ఇండియా గెలిచిన రెండు టెస్టుల్లో బుమ్రా లేకపోవడం విశేషం. బుమ్రా ఆడిన మూడు టెస్టుల్లో రెండు మ్యాచ్ ల్లో ఓడిపోగా.. ఒక మ్యాచ్ డ్రా అయింది. అంతకముందు బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో బుమ్రా 5 టెస్ట్ మ్యాచ్ లాడితే టీమిండియా కేవలం ఒక మ్యాచ్ లోనే గెలిచింది.

# ఐసీసీ టెస్ట్ ర్యాంకింగ్స్.. సిరాజ్, ప్రసిద్ కృష్ణలకు కెరీర్ అత్యుత్తమ ర్యాంకులు



**హైదరాబాద్ పెన్ పవర్:** ఓవల్ వేదికగా ఇంగ్లాండ్ తో జరిగిన ఐదో టెస్టులో టీమిండియా ఫాస్ట్ బౌలర్లు మహమ్మద్ సిరాజ్, ప్రసిద్ కృష్ణలు అదరగొట్టిన సంగతి తెలిసిందే. ఐదో టెస్టులో ఇద్దరూ కలిసి 17 వికెట్లు పడగొట్టి టీమిండియా విజయంలో కీలక పాత్ర పోషించారు. తొలి ఇన్నింగ్స్ లో సిరాజ్, ప్రసిద్ చెరో నాలుగు వికెట్లు పడగొట్టారు. రెండో ఇన్నింగ్స్ లో సిరాజ్ ఐదు వికెట్లు పడగొట్టగా.. ప్రసిద్ నాలుగు వికెట్లు తమ ఖాతాలో వేసుకున్నాడు. ఈ టెస్ట్ విజయంతో ఐదు మ్యాచ్ ల టెస్ట్ సిరీస్ ను టీమిండియా 2-2 తో సిరీస్ సమం చేసింది. ఈ సిరీస్ తర్వాత సిరాజ్, ప్రసిద్ ర్యాంక్ లు మెరుగయ్యాయి. బుధవారం (ఆగస్ట్ 6) ఐసీసీ టెస్ట్ ర్యాంక్ లను రిలీజ్ చేసింది. సిరాజ్ 674 అత్యుత్తమ రేటింగ్‌లతో ఏకంగా 12 స్థానాలు ఎగబాకి 15వ స్థానంలో నిలిచాడు. ఈ మ్యాచ్ కు ముందు 27 వ స్థానంలో ఉన్న సిరాజ్ ఒక్కసారిగా టాప్ -15లోకి చేరుకోవడం విశేషం. 386 రేటింగ్ పాయింట్లతో 84 వ స్థానంలో ఉన్న ప్రసిద్ ఏకంగా 25 స్థానాలు ఎగబాకి 59 వ స్థానానికి చేరుకున్నాడు. ఈ సిరీస్ కు ముందు 94 వ స్థానంలో ఉన్న ప్రసిద్ సిరీస్ ముగిశాక టాప్ 60 లోకి రావడం విశేషం. జస్ప్రీత్ బుమ్రా టాప్ ర్యాంక్ లో కొనసాగుతున్నాడు. రబడా రెండో ర్యాంక్ లో ఉన్నాడు.

**జైస్వాల్ మళ్ళీ టాప్ 5 లోకి జైశ్వాల్:**

బ్యాటింగ్ విషయానికొస్తే, ఓవల్‌లో సెంచరీతో సత్తా చాటిన యశస్వి జైస్వాల్ ఐసీసీ టెస్ట్ బ్యాటింగ్ ర్యాంకింగ్‌లో మూడు స్థానాలు ఎగబాకి టాప్-5లో తిరిగి స్థానం సంపాదించాడు. మరోవైపు చివరి టెస్టులో విఫలమైన టీమిండియా కెప్టెన్ శుభమాన్ గిల్ నాలుగు స్థానాలు దిగజారి 13 వ ర్యాంక్ కు పడిపోయాడు. ఇంగ్లాండ్ స్టార్ బ్యాటర్ జో రూట్ 908 రేటింగ్ పాయింట్స్ తో అగ్ర స్థానంలో కొనసాగుతున్నాడు. ఓవల్ టెస్టుకు ముందు మూడో ర్యాంక్ లో ఉన్న హ్యారీ బ్రూక్ సెంచరీతో ఒక స్థానం ఎగబాకి రెండో ర్యాంక్ కు చేరుకున్నాడు. రిషబ్ పంత్ 8 వ ర్యాంక్ లో కొనసాగుతున్నాడు.

# ఫ్లాపులతో కొట్టుమిట్టాడుతున్న మృణాల్.. బుట్ట సర్దాల్సిందేనా?

హిందీ టీవీ సీరియల్ నటిగా కెరియర్ ఆరంభించి, ఆ తర్వాత నటిగా గుర్తింపు సొంతం చేసుకుంది మృణాల్ ఠాకూర్. తెలుగులో హను రాఘవపూడి దర్శకత్వంలో.. మలయాళ స్టార్ హీరో దుల్కర్ సల్మాన్ ప్రధాన పాత్రలో నేరుగా తెలుగులో నటించిన తొలి చిత్రం సీతారామం. ఈ సినిమాలో సీత పాత్రలో చాలా అద్భుతంగా ఒదిగిపోయి నటించింది మృణాల్ ఠాకూర్. తెలుగులో మొదటి సినిమానే అయినా.. ఆ సినిమాలోని పాత్రతో తెలుగువారి హృదయాలను దోచుకుంది. పైగా తెలుగు ఆడియన్స్ ఈమెను ఓన్ చేసుకున్నారు. తర్వాత నాచురల్ స్టార్ నాని హీరోగా నటించిన హాయ్ నాన్న సినిమాలో కూడా నటించి మరో విజయాన్ని తన ఖాతాలో వేసుకుంది. ఆ తర్వాత విజయ్ దేవరకొండ హీరోగా వచ్చిన ది ఫ్యామిలీ స్టార్ సినిమాలో కూడా కథానాయికగా నటించింది కానీ ఈ సినిమా పెద్దగా వర్కౌట్ కాలేదు. ఇక ఈ సినిమా తర్వాత ఈమెకు తెలుగులో అవకాశాలు రాలేదు. పైగా దాదాపు ఐదు సంవత్సరాల సినీ కెరియర్లో రెండు చిత్రాలు తప్ప మరో సినిమా ఈమెకు విజయాన్ని అందించలేదు. అటు కథానాయికగా ఎదిగిన బాలీవుడ్ లో కూడా వరుసగా ఎదురు దెబ్బలు తగులుతూనే వచ్చాయి. 2019లో హృతిక్ రోషన్ హీరోగా నటించిన సూపర్ 30 సినిమాతో మంచి బ్రేక్ అందుకున్న ఈమె.. ఆ తర్వాత ఒక్క సినిమాతో కూడా సక్సెస్ అందుకోలేకపోయింది. సూపర్ 30 తరువాత బాలీవుడ్ లో తూఫాన్, బాట్లా హౌస్, జెర్సీ, సెల్ఫీ, గుమ్రా, ఆంఖ్ మిచోలి, పిప్పా ఇలా పలు చిత్రాలు చేసింది. కానీ వరుస పరాజయాలే పలకరించాయి. ఇక ఇప్పుడు సన్నాఫ్ సర్దార్ 2లో కూడా నటించింది. అజయ్ దేవగన్ హీరోగా నటించిన ఈ సినిమా కూడా గత శుక్రవారం ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఈ సినిమాకు ప్రీ రిలీజ్ బజ్ పెద్దగా లేకపోవడం వల్ల ఓపెనింగ్స్ రాలేదు. టికెట్ పై 50% ఆఫర్ పెట్టినా కూడా తొలిరోజు థియేటర్లలో జనం కనిపించకపోవడం, పైగా డివైడ్ టాక్ రావడంతో కలెక్షన్లు కూడా సాధించలేకపోయింది. దాంతో వారంలోపే డిజాస్టర్ మూవీగా తేలిపోయింది ఈ సినిమా. ప్రస్తుతం ఈమె ఆశలన్నీ అడివి శేష్ హీరోగా నటిస్తున్న డెకాయిట్ సినిమాపైనే ఉన్నాయి. సాధారణంగా అడివి శేష్ సినిమాలు అంటే మంచి కంటెంట్ తో వస్తాయని అందరికీ తెలిసిందే. ఇప్పటికే ఆయన నుంచి వచ్చిన గూఢచారి , హిట్ 2 వంటి చిత్రాలు భారీ విజయాన్ని సొంతం చేసుకున్నాయి. ఇప్పుడు డెకాయిట్ సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. మొదట ఈ సినిమాలో శృతిహాసన్ కథానాయికగా ఎంపిక అయ్యి.. కొంత భాగం షూటింగ్ కూడా పూర్తి చేశారు. కాకపోతే శృతిహాసన్ వరుస సినిమాల బిజీ షెడ్యూల్స్ కారణంగా ఈ సినిమాకి డేట్ కేటాయించలేకపోయింది. ఫలితంగా సినిమా నుండీ తప్పుకుందని అడివి శేషు ఒక ఇంటర్వ్యూలో తెలియజేశారు. ఇప్పుడు ఆ ఛాన్స్ మృణాల్ ఠాకూర్ కి వచ్చింది. మరి ఈ సినిమాతో నైనా కం బ్యాక్ ఇస్తుందా? ఒకవేళ ఈ సినిమా బెడిసి కొడితే ఇక బుట్ట సర్దాల్సిందేనా ? అనే అనుమానాలు కూడా ఫిలిం ఇండస్ట్రీలో వినిపిస్తున్నాయి. మరి ఈ ఒక్క సినిమాపై ఆశలు పెట్టుకున్న మృణాల్ కి ఎలాంటి ఫలితం లభిస్తుందో చూడాలి.





డియోర్ షూస్ మరియు హౌస్ ఆఫ్ CB డ్రెస్‌లో అదితి బుధతోకి అభిమానులను ఆశ్చర్యపరిచింది



షామా దక్షిణ ఫ్రాన్స్‌లో ఆకర్షణీయమైన జీవితాన్ని గడుపుతోంది

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com